# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 261, | పేజీలు -12 | సోమవారం - 28 - జూలై - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## మరోసారి ఒకే వేదికపైకి థాకరే బ్రదర్స్!



ఢిల్లీ: రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఎవరూ ఉండరని చెబుతుంటారు. అది నిజమేనని మరోసారి రుజువైంది. 2005లో విడిపోయాక ఇటీవలి వరకు ఒకరిపై ఒకరు నిప్పులు చెరుగుకున్న థాకరే బ్రదర్స్ మళ్లీ ఒక్కటయ్యారు! దాదాపు 20 ఏళ్ల తర్వాత ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే ఇటీవల ఒకే వేదికను పంచుకున్నారు. మహారాష్ట్ర సర్కారు త్రిభాషా విధానానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి

2లో

## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు



ఢిల్లీ: తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే, విస్తృత తనిఖీల అనంతరం ఇది తప్పుడు బెదిరింపు అని తేలింది. ముఖ్యమంత్రి నివాసంపై దాడికి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు.

2లో

## జన్ సురాజ్ ఓట్లు చీల్చే పార్టీ.. కానీ ట్విస్ట్ ఉంటుంది



పాట్నా: ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో పార్టీల ప్రచార వేడి క్రమంగా పెరుగుతోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరుతెచ్చుకుని కొద్దికాలం క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ప్రశాంత్ కిషోర్ తన రాజకీయ పార్టీ 'జన్ సురాజ్' పై గట్టి అంచనాలే పెట్టుకున్నారు. తాజాగా ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ 'జన్ సురాజ్'ను 'ఓట్లను చీల్చే' పార్టీగా అభివర్ణించారు. కానీ ఇందులో ఒక ట్విస్ట్ కూడా ఉంటుందన్నారు. 'జన్ సురాజ్ ఓట్లను చీల్చే పార్టీ. కానీ మేము చాలా ఓట్లు చీల్చుకుంటాం..

2లో



2లో

### కేటీఆర్ గురించి సీఎం రమేశ్ చెప్పింది నిజమే: బండి సంజయ్

కేటీఆర్, సీఎం రమేశ్ మధ్య మాటల యుద్ధం

తన వల్లే కేటీఆర్ సిరిసిల్లలో గెలిచాడన్న సీఎం రమేశ్

సీఎం రమేశ్ తో కేటీఆర్ చర్చకు సిద్ధంగా ఉండాలన్న బండి సంజయ్

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలుపై మంత్రుల సమీక్ష



2

పాల్వంచ: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. అధికారులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. జిల్లాలో వర్షాల పరిస్థితి, ముంపు ప్రాంతాల్లో తలెత్తుతున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, రైతులకు ఎరువుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలపైనా చర్చించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..

# కర్రు కాల్చి వాత పెట్టాలి..

## రేవంత్ ప్రభుత్వానికి కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

- ఈసారి జరిగే ఎన్నికల్లో సామాజిక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని బంపర్ మెజార్టీతో గెలిపిస్తేనే రేవంత్ ప్రభుత్వం సెట్ రైట్ అవుతుంది
- ఆరు గ్యారంటీలు ఎక్కడ అని కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి ప్రశ్నించాలి
- బీసీలకు న్యాయం చేసేది కేసీఆర్ ఒక్కరే
- 'తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డలకు రేవంత్ ప్రభుత్వం రూ. 50 వేలు బాకీ ఉంది



వివరాలు 2లో..

హనుమకొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కోరారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సామాజిక న్యాయం పాటించిందని.. ఈసారి జరిగే ఎన్నికల్లో సామాజిక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో తమదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని బంపర్ మెజార్టీతో గెలిపిస్తేనే రేవంత్ ప్రభుత్వం సెట్ రైట్ అవుతుందని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు మంచిగా పనిచేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క- సారక్క, రాణి రుద్రమ వారసులు అయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రు కాల్చి వాత పెట్టాలని హెచ్చరించారు. మొన్న పార్లమెంటు ఎన్నికలప్పుడు రైతుబంధువేసి ఇప్పుడు పంచాయతీ ఎలక్షన్స్ ఉన్నాయని మళ్లీ రైతుబంధు వేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకుని మీ ఇంటికి వచ్చే బీఆర్ఎస్ కేడర్‌ను కేసీఆరే వచ్చారని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించాలని కోరారు మాజీ మంత్రి కేటీఆర్.

ఆరు గ్యారెంటీలు ఎక్కడ..

రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని

## ఆగస్టు 23 నాటికి సలహాలు, సూచనలు పంపండి: ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే సందర్భంగా ప్రజలు సలహాలు, సూచనలు పంపాలని పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను వాడుకోవాలన్నారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని మోదీ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ 124వ మన్‌కీ బాత్ కార్యక్రమం నేడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ.. ఇటీవల కాలంలో భారత్‌లో



2



2

### రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి: హరీశ్ రావు

నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజనింగ్

అస్వస్థతకు గురైన బాలికలు

బాలికలను పరామర్శించిన హరీశ్ రావు



2లో

### సిట్ దూకుడుతో మారుతున్న లెక్కలు..!

## జగన్ అనూహ్య నిర్ణయం..!

అమరావతి: ఏపీలో మద్యం స్కాం దర్యాప్తులో సీఐడీ సిట్ విభాగం దూకుడు ప్రదర్శిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిందని చెబుతున్న ఈ స్కాంలో కీలక నిందితుల్ని అరెస్టు చేసి జైలుకు పంపింది. అక్కడితో ఆగకుండా ఈ మొత్తం స్కాంకు కీలకమని చెబుతున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ అరెస్టుకు సంకేతాలు ఇస్తోంది. దీనిపై ఇప్పటికే రాష్ట్రంలో తీవ్ర చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో జగన్ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మద్యం స్కాంలో తనకు అత్యంత సన్నిహితుడైన

### ఏనుగుల దాడిలో రైతు మృతి పట్ల పవన్ కల్యాణ్ విచారం



2

- చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో రైతు మృతి... పవన్ కల్యాణ్ స్పందన
- పరిహారం చెల్లించాలని అధికారులకు సూచన
- తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం

# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలం: చంద్రబాబు

- డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీలో విస్తృత అవకాశాలు
- సింగపూర్‌లో భారత హై కమిషనర్‌తో భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సింగపూర్‌లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న హైకమిషనర్ శిల్పక్ ఆంబులే
- ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడి



వివరాలు 2లో..

అమరావతి: పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ లో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో అక్కడి భారత హై కమిషనర్ శిల్పక్ ఆంబులేతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

సీబీఎన్ బ్రాండ్ కు ప్రత్యేక గుర్తింపు..

సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామిక వేత్తల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హై కమిషనర్ ఆంబులే ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు. వివిధ రంగాల్లో సింగపూర్ సాధించిన ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలుచేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను తెలియజేశారు. భారత్ తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని వివరించారు.

## ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో అంతకు వడ్డీతో కలిపి తీసుకువస్తాం



2లో

- సింగపూర్ లో తెలుగు డయాస్పోరాతో మంత్రి నారా లోకేశ్ సమావేశం
- రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కష్టపడుతోందని వెల్లడి
- సింగపూర్ ను ఆదర్శంగా తీసుకుని కొత్త విధానాలు అమలు చేస్తున్నామని స్పష్టీకరణ

అమరావతి: ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ ఎంతలా నాశనమైందో మీకు తెలుసు... రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో మీరంతా చూస్తున్నారు.... చంద్రబాబు గారి పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి... మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ అతిథిగా విచ్చేశారు.

### రాష్ట్రంలో భాజపా బలోపేతానికి కృషి



చిన్నచౌక్ (కడప): ప్రతి కార్యకర్తను పలకరించి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నారు. ఆయన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత జిల్లా పర్యటనలను కడప జిల్లా నుంచి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ఇవాళ ఉదయం కడపలోని వాయుపుత్ర టీ స్టాల్ వద్ద చాయి పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు, పార్టీ నాయకులతో మాట్లాడి జిల్లాలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు ఆయనను సన్మానించారు. పార్టీ బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తానని తిరుమల తిరుపతి తొలి గడప కడప నుంచి తన పర్యటనకు శ్రీకారం చుడుతున్నానని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు చాలామంది రైతుల ఖాతాలో పడలేదని గత ప్రభుత్వం వైఫల్యం వల్ల కాస్త ఆలస్యమైందని తెలిపారు. త్వరలోనే సుఖీభవ డబ్బులను కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు.

# మరోసారి ఒకే వేదికపైకి థాకరే బ్రదర్స్!

మొదటి పేజి తరువాయి

మహారాష్ట్ర సర్కారు త్రిభాషా విధానానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఈ అన్నదమ్ములిద్దరూ హాజరయ్యారు. ఇవాళ ఉద్ధవ్ థాకరే పుట్టినరోజు సందర్భంగా మాతోశ్రీ నివాసంలో వీరిద్దరూ మరోసారి భేటీ అయ్యారు. దివంగత బాల్ థాకరే కుర్చీకి నమస్కరించి, నివాళులు అర్పించారు. అనంతరం బాల్ థాకరే చిత్రం పటం ముందు నిల్చుని ఫొటోలకు పోజులిచ్చారు. తన సోదరుడు ఉద్ధవ్ థాకరేకు రాజ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపేశారు. వీరి కలయికతో అభిమానుల ఆనందం అంతా ఇంతా కాదు. శివసేన యూబీటీ వర్గానికి ఉద్ధవ్ థాకరే నాయకత్వం వహిస్తుండగా... మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన పార్టీకి రాజ్ థాకరే అధ్యక్షుడిగా ఉన్నారు.

## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

మొదటి పేజి తరువాయి

కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే చెన్నై నగర పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్‌లతో ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు. నివాసం లోపల, బయట అణువణువు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాల్లోని భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. బాంబు డిటెక్షన్, డిస్పోజల్ బృందాలు సుమారు గంటన్నర పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. సుదీర్ఘ తనిఖీల అనంతరం, ఎలాంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదు. ఇది కేవలం నకిలీ బెదిరింపు కాల్ అని అధికారులు నిర్ధారించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ తప్పుడు బెదిరింపు కాల్ వెనుక ఎవరున్నారనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాల్ చేసిన ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసానికి మాత్రమే కాకుండా, ఇటీవల తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ నివాసానికి కూడా ఇలాంటి బాంబు బెదిరింపు కాల్ వచ్చిందని పోలీసులు వెల్లడించారు. అది కూడా తప్పుడు కాల్ అని తేలింది. ఈ రెండు ఘటనల మధ్య ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జన్ సురాజ్ ఓట్లు చీల్చే పార్టీ.. కానీ ట్విస్ట్ ఉంటుంది

మొదటి పేజి తరువాయి

'జన్ సురాజ్ ఓట్లను చీల్చే పార్టీ. కానీ మేము చాలా ఓట్లు చీల్చుకుంటాం..అంతిమంగా ఎన్నికల్లో గెలుస్తాం' అని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. తమ పార్టీ రాష్ట్ర రాజకీయ డైనమిక్స్‌లో గణనీయంగా మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. జన్ సురాజ్ ప్రభావంతో చిన్న పార్టీల వర్కర్లు, సపోర్ట్ బేస్ ఇప్పటికే తమ క్యాంపులోకి వచ్చేసిందని, చిన్న పార్టీలు ఉనికి కోల్పోయినందున వాటి గురించి ప్రజలు చర్చించుకోవడం మానేశారని అన్నారు. ప్రస్తుతం బీహార్‌లో రాజకీయ సంభాషణలన్నీ ఆర్జేడీ సారథ్యంలోని కూటమి, బీజేపీ-జేడీయూ కూటమి, జన్ సురాజ్ చుట్టూనే నడుస్తున్నాయని తెలిపారు.

జేడీయూకు దెబ్బ

రెండో దెబ్బ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జేడీయూపై పడుతుందని, జేడీయూ కార్యకర్తలు, మద్దతుదారులు, ఓటర్లు పెద్ద సంఖ్యలో జన్ సురాజ్ వైపు మళ్లుతున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. జన్ సురాజ్ ఊపు ఇదేవిధంగా కొనసాగితే మూడో దెబ్బ బీజేపీపై పడుతుందని అన్నారు. రెండు రకాల బీజేపీ మద్దతుదారులు జన్‌సురాజ్ వైపు మొగ్గుచూపుతున్నారని, నాయకత్వంపైన, లోకల్ స్థాయిలో పనితీరుపై భ్రమలు తొలగిపోయిన వారు, పైస్థాయిలో మోదీ బాగా పనిచేస్తున్నప్పటికీ రాష్ట్ర స్థాయిలో వైవిధ్యం కోరుకుంటున్న వారు ఈ జాబితాలోకి వస్తారని చెప్పారు. ముస్లిం ఓటు బ్యాంకు సంప్రదాయంగా లాలూ ఆర్జేడీకి విధేయంగా ఉంటుందని, 30 ఏళ్లుగా ఇదే జరుగుతోందని, అయితే వారంతా ఇప్పుడు తమ వైపు మళ్లే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రశాంత్ కిషోర్ తీసుకువచ్చిన 'జన్ సురాజ్' ఉద్యమం రాష్ట్ర ప్రజలను ఆకర్షించిందనే చెప్పాలి. అయితే, ఇదంతా ఓట్లుగా మార్చుకోగలదా ఆనే ప్రశ్న కూడా ఉంది. ప్రశాంత్ కిషోర్ నిజాయితీ, అట్టడుగు స్థాయి నుంచి చేపడుతున్న ప్రచారం బీహార్ రాజకీయాలపై ఏమేరకు ప్రభావం చూపనుందనే చర్చ కూడా జరుగుతోంది. ఆర్జేడీ సారథ్యంలోని మహాఘట్‌బంధన్, ఎన్డీయే కూటమి మధ్య పొత్తులు ఖరారై పోటీ రెండు కూటముల మధ్యే ఉంటుందని అనుకుంటున్న తరుణంలో జన్ సురాజ్ తెరపైకి వచ్చింది. దీంతో ప్రధాన పార్టీల సంప్రదాయ ఓట్ బ్యాంకును ఆ పార్టీ ఏమేరకు గండికొట్టనుందనేది ఆసక్తికరంగా మారుతోంది.

## కేటీఆర్ గురించి సీఎం రమేశ్ చెప్పింది నిజమే: బండి సంజయ్

హైదరాబాద్: బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని, సిరిసిల్ల టికెట్ రావడానికి సీఎం రమేశ్ కేటీఆర్‌కు ఆర్థికంగా సాయం చేశారని, దాని వల్లే కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారని బండి సంజయ్ అన్నారు. సీఎం రమేశ్ తో చర్చకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. కరీంనగర్‌లో చర్చకు వేదిక తానే ఏర్పాటు చేస్తానని, మధ్యవర్తిత్వం కూడా వహిస్తానని చెప్పారు. కేటీఆర్ వాడిన భాషను తీవ్రంగా తప్పుబట్టిన బండి సంజయ్, కేటీఆర్ భాషను మార్చుకోవాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీఆర్ఎస్‌ను "తండ్రి, కొడుకు, అల్లుడు" పార్టీగా అభివర్ణించిన బండి సంజయ్, బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని, బీజేపీలో విలీనం అయ్యే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూములు, ఓ రోడ్ కాంట్రాక్టు విషయంలో కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేయగా... సీఎం రమేశ్ అంతకు రెట్టింపు స్థాయిలో స్పందించడం తెలిసిందే. ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ ఇవ్వకపోతే, కేటీఆర్ తన వద్దకు వచ్చి వాపోయాడని సీఎం రమేశ్ వెల్లడించారు. దాంతో తాను జోక్యం చేసుకుని కేటీఆర్ కు టికెట్ ఇప్పించానని సీఎం రమేశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఇది నిజం కాదని కేటీఆర్ చెప్పగలరా? అని సవాల్ విసిరారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలుపై మంత్రుల సమీక్ష

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గతేడాది మాదిరిగా ముంపు పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక నివాస శిబిరాలను సిద్ధం చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్యశాఖ సన్నద్ధంగా ఉండాలని.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔషధాలు, అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని.. ఇసుక సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తికావాలన్నారు.

## రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి

హైదరాబాద్: నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలిక వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరగడంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. ఫుడ్ పాయిజన్ కు గురై చికిత్స పొందుతున్న బాలికలను హరీశ్ రావు నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలని స్పష్టం చేశారు. "గతంలోనూ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరిగితే, మరోసారి ఇలాంటివి చోటుచేసుకుంటే చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు... మరి ఉయ్యాలవాడ ఘటన ఎలా జరిగింది? సీఎం ఆదేశాలు అధికారులు పాటించడం లేదా? ఢిల్లీకి వెళ్లడానికి దొరికిన సమయం, విద్యార్థుల సమస్యలపై మాట్లాడేందుకు దొరకదా? ఫుడ్ పాయిజనింగ్ అంశాన్ని అసెంబ్లీలో చర్చకు పెట్టాలి... మానవ హక్కుల కమిషన్, హైకోర్టు వీటిని సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలి... రేవంత్ రెడ్డీ... మాపై కోపం ఉంటే మమ్మల్ని జైల్లో పెట్టండి... అంతేగానీ విద్యార్థుల భవిష్యత్ తో ఆడుకోకండి" అంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

# ఆగస్టు 23 నాటికి సలహాలు, సూచనలు పంపండి: ప్రధాని మోదీ



మొదటి పేజి తరువాయి

విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ.. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్ సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు. ముంబైలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగునుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు.

# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలం: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

భారత్ తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని వివరించారు. భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ ఏపీ ముఖ్యమంత్రికి తెలిపారు.

అమరావతి ప్రాజెక్టులో సింగపూర్..

గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సింగపూర్ వైదొలిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. 2019-24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమయ్యాయన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపోహల్ని తొలగించి రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

పెట్టుబడుల కోసం కొత్త పాలసీలు తెచ్చాం..

వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను చంద్రబాబు భారత హై కమిషనర్‌కు వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఎన్టీపీసీ, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సీఎం వివరించారు. ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు.



డిఫెన్స్ సంస్థలకు రాయలసీమ అనుకూలం..

రాయలసీమలో డిఫెన్సు, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగపూర్ నుంచి భారత్ కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్ వేగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమైన సహకారాన్ని అందించాలని హైకమిషనర్ ఆంబులేను సీఎం చంద్రబాబు కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. అలాగే విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనల్ని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ భారత హై కమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి తెలిపిన మంత్రి ఏపీకి త్వరలో తరలివచ్చే ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని లోకేశ్ స్పష్టం చేశారు.

ఏపీ టెక్ నిపుణులకు ప్రత్యేక డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో ప్రత్యేకించి సింగపూర్‌లో డిమాండ్ ఉందని భారత హై కమిషనర్ ఆంబులే సీఎం చంద్రబాబుకు వివరించారు. అమెరికా తరహాలోనే ఆగ్నేసియాలోని సింగపూర్ లాంటి దేశాల విద్యార్థులను, టెక్ నిపుణులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఈ అంశంపై సింగపూర్‌లోని భారత రాయబార కార్యాలయం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ముఖ్యమంత్రికి తెలియచేశారు. సింగపూర్ నుంచి ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి ఆయన వివరించారు.

వివిధ రంగాల్లో పెట్టుబడికి అపార అవకాశాలు

ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, షిప్ బిల్డింగ్, పోర్టు కార్యకలాపాల నిర్వహణ, డేటా సెంటర్ల ఏర్పాటు, ఫార్మా తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పీఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, పి.నారాయణ, టీజీ భరత్ తో పాటు ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో అంతకు వడ్డీతో కలిపి తీసుకువస్తాం

మొదటి పేజి తరువాయి

తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో, అంతకు అంత వడ్డీతో కలిపి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

తెలుగువారిని ప్రపంచపటంలో నిలిపిన చంద్రబాబు

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని, దానిని నిలబెట్టింది ఎన్టీ రామారావు గారని లోకేశ్ పేర్కొన్నారు. తెలుగువారిని ప్రపంచపటంలో నిలిపింది చంద్రబాబు అని, ఆయనే మన బ్రాండ్ అని అన్నారు. ఐటీ గురించి కొందరు విమర్శించినా, చంద్రబాబు ఇంజినీరింగ్ కళాశాలలను స్థాపించినప్పుడు విమర్శించినా, ఈ రోజు అదే కంప్యూటర్లతో తెలుగువారు ప్రపంచాన్ని శాసిస్తున్నారని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల మంది తెలుగు ప్రవాస భారతీయులు ఉండగా, ఫార్ ఈస్ట్‌లో మాత్రమే 3 లక్షల మంది ఉన్నారని, సింగపూర్ సమావేశానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, ఇతర ఫార్ ఈస్ట్ దేశాల నుండి పెద్ద ఎత్తున తెలుగువారు తరలిరావడం మన శక్తికి నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు.

సీబీఎన్ బ్రాండ్ తో పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాల సృష్టి

ప్రతి దేశానికి, వస్తువుకు ఒక బ్రాండ్ ఉన్నట్లే, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అంటే సీబీఎన్ బ్రాండ్ అని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ బ్రాండ్‌తో ప్రపంచంలో ఎక్కడికెళ్ళినా పెట్టుబడులు వస్తాయని, రాష్ట్రానికి పెట్టుబడులు సాధించే తమ ప్రయత్నాలకు ఎన్ఆర్ఐల సహకారం అవసరమని కోరారు. సింగపూర్‌ను ఆదర్శంగా తీసుకుని నూతన పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నామని, వేగంగా



వ్యాపారం చేసేందుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నామని తెలిపారు. దాదాపు 1000 కిలోమీటర్ల తీర ప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలు, హైవేలు, భూములు వంటి అపారమైన వనరులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని, ఇది పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారనుందని చెప్పారు. టీసీఎస్, కాగ్నిజెంట్, సత్య, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయని, ఎస్ఆర్ఎం, విట్, అమృత వంటి విద్యాసంస్థలు వచ్చాయని, బిట్స్ పిలానీ త్వరలో రానుందని వెల్లడించారు. "20 లక్షల ఉద్యోగాల కల్పన... ఇదే మన నినాదం... ఇదే మన విధానం" అని లోకేశ్ పునరుద్ఘాటించారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో జన్మభూమి కార్యక్రమానికి ఎన్నారైలు అండగా నిలిచారని, ఇప్పుడు జీరో పావర్టీ లక్ష్యంగా చంద్రబాబు తలపెట్టిన పీ4 కార్యక్రమంలో ప్రవాసులు భాగస్వాములు కావాలని కోరారు. పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవాలన్నదే చంద్రబాబు గారి కోరిక అని, ఆరోగ్యవంతమైన, సంపన్నవంతమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ కోసం అందరూ కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. పీ4 లో మార్గదర్శిగా చేరి పేద కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి, స్కిల్ డెవలప్‌మెంట్

ఆంధ్రప్రదేశ్‌లో 'డబుల్ ఇంజిన్ సర్కార్' నడుస్తోందని, కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఐదేళ్లలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వడ్డీతో సహా తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఇతర దేశాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) కంపెనీలను కూడా ప్రోత్సహిస్తామని, ప్రపంచవ్యాప్తంగా 80 శాతం ఉద్యోగాలు ఎంఎస్ఎంఈల ద్వారానే వస్తున్నాయని పేర్కొన్నారు. టీసీఎస్‌లో 35 శాతం తెలుగువారు పనిచేస్తున్నారని, అందుకే ఏపీకి వస్తున్నామని టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారని లోకేశ్ గుర్తు చేశారు. శాసనసభ్యుల్లో 50 శాతం మంది కొత్తవారు ఉన్నారని, మంత్రివర్గంలో 17 మంది కొత్తవారు ఉన్నారని, అందరూ సహకరిస్తే ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ 1గా తయారుచేస్తామని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తామని లోకేశ్ అన్నారు. సింగపూర్‌లో ఇంతమంది తెలుగువారు రావడం తన జీవితంలో మర్చిపోలేని రోజని, ఇక్కడున్న వారిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే తపన కనిపిస్తోందని ఆయన ప్రశంసించారు. ఏపీఎన్ఆర్‌టీ 2.0ని ప్రారంభించామని, ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలున్నా ఏపీఎన్ఆర్‌టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చివరగా, పహల్గాం దాడిలో వీరమరణం పొందిన మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్‌కు నివాళులర్పించాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# కర్రు కాల్చి వాత పెట్టాలి.. రేవంత్ ప్రభుత్వానికి కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నూరు రోజులు...ఆరు గ్యారంటీలు ఎక్కడ అని కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి ప్రశ్నించాలని అన్నారు. ఇవాళ(ఆదివారం జులై 27) పరకాలలో లలితా కన్వెషన్ హాల్‌లో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లని మాజీ మంత్రి కేటీఆర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలతో సీఎం రేవంత్‌రెడ్డి గారడీ చేశారని.. రూ.4 వేలు పెన్షన్ అన్నారని.. ఎక్కడ వచ్చాయి..? తులం బంగారం, రైతు బంధు రూ.15 వేలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఓట్ల సమయంలో రైతుబంధు వేస్తున్నారని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ అయ్యా జాగీరు కాదని, ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.ప్రభుత్వ అధికారులు ఆటలాడుతున్నారని విమర్శించారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు దోచుకోవడమే పని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి రిజర్వేషన్ డ్రామాలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

బీసీలకు కేసీఆర్ న్యాయం చేశారు...

'నిన్నైనా, రేపైనా బీసీలకు న్యాయం చేసేది కేసీఆర్ ఒక్కరే. కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌లో కాంగ్రెస్ విచ్చలవిడిగా దోపిడికి పాల్పడింది. కాంగ్రెస్ నేతల గుండాయిజంతో పరిశ్రమలు పారిపోయే ప్రమాదం ఉంది. గతంలో బీసీలకు న్యాయం చేశాం, రేపు కూడా బహుజనులకు సరైన ప్రాధాన్యత ఇచ్చేది కేసీఆర్ మాత్రమే. దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌లో 25 వేల మందికి ఉద్యోగాలు



ఇస్తామని ప్రకటించిన కీటెక్స్ సంస్థను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. మేము చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలని కాంగ్రెస్ గుండాయిజంతో పరిశ్రమలు పారిపోయే పరిస్థితి దాపురించింది. కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో కాలువ నిర్మాణానికి జనవరిలో రూపొందించిన రూ.137 కోట్ల అంచనాలని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో రూ.297 కోట్లకు పెరిగాయి. కాలువ నిర్మాణం పేరుతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు రూ.167 కోట్లు దోచుకోవాలనుకున్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు పరిశ్రమలను తెప్పించి తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దాన్ని నిలువు దోపిడీ చేసే కుట్రలు చేస్తున్నారు. ప్రశ్నించకపోతే కాంగ్రెస్ నేతలు చేస్తున్న దోపిడీ ఆగదు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమాలపై నిలదీస్తాం' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

ఆడబిడ్డలకు రూ. 50 వేలు బాకీ..

'తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డలకు రేవంత్ ప్రభుత్వం రూ. 50 వేలు బాకీ ఉంది. చారాణ కోడికి బారాణ మసాలా అన్నట్లుగా స్వయం సహాయక బృందాలకు రూ.3000 కోట్ల ఇవ్వాల్సిన రేవంత్ ప్రభుత్వం కేవలం రూ. 300 కోట్లు ఇచ్చి సంబరాలు చేసుకోమంటుంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జనవరిలోనే ఎరువులు కొని బఫర్ స్టాక్ చేశాం. అందుకే కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు యూరియా దుకాణాల ముందు లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు కనిపించలేదు. టైంకి యూరియా, ఎరువులు, విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదవిలో ఉండే అర్హత లేదు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్‌రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నాడు. పరకాల నియోజకవర్గంలో ఇళ్లు నిర్మించుకున్న 3 వేల మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సతాయిస్తోంది. లబ్ధిదారుల తరపున పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోర్టుకు పోతే, న్యాయస్థానం చెప్పినా కూడా రేవంత్ ప్రభుత్వం స్పందించడం లేదు. 3000 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం జరిగేదాకా పోరాడుదాం, అసెంబ్లీలో కొట్లాడుతాం' అని మాజీ మంత్రి కేటీఆర్ వెల్లడించారు.

ఆజం జాహీ మిల్లు మూతపడింది..

'తెలంగాణ షాన్‌గా ఉన్న ఆజం జాహీ మిల్లు సమైక్య పాలనలో మూతపడింది. నాటి సమైక్య పాలకులు ఆజం జాహి మిల్లు భూములను అడ్డుకి పావు సేరులాగా అమ్ముకున్నారు. ఆజం జాహి మిల్లు మూతపడటంతో వరంగల్ జిల్లాలోని పద్మశాలీలు బతుకుదెరువు కోసం భీమండి, సూరత్, షోలాపూర్, వలస పోయారు. అలా వలస పోయిన వాళ్లందరినీ స్వరాష్ట్రంలో తిరిగి వెనక్కి తెప్పించుకుంటామని ఉద్యమ కాలంలో కేసీఆర్ చెప్పారు. అందుకు అనుగుణంగానే తెలంగాణ వచ్చాక ఇదే వరంగల్ గడ్డపై 1500 ఎకరాల్లో భారతదేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, పట్టుదల, నిజాయితీ కారణంగా కేరళకు చెందిన కీటెక్స్ సంస్థ రూ.2400 కోట్లను పెట్టుబడిగా పెట్టింది. దాంతో పాటు యంగ్ వన్ అనే కొరియా సంస్థ, గణేష్ ఏకో అనే బొంబాయి సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడంతో 2022- 23 నాటికి టెక్స్‌టైల్ పార్క్‌లో ఒక యూనిట్‌ను ప్రారంభించాం. శిక్షణ పొందుతున్న ఆడబిడ్డలకు కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగాలు వచ్చే బాధ్యత మేము తీసుకుంటాం. శ్రామికులుగా సూరత్‌కు వలస పోయిన కార్మికులను తిరిగి పారిశ్రామికులుగా తెలంగాణకు రప్పించేందుకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మడికొండలో 100 ఎకరాల్లో ఏర్పాటుచేసిన షెడ్లు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నిరుపయోగంగా మారాయి' అని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## సిట్ దూకుడుతో మారుతున్న లెక్కలు..! జగన్ అనూహ్య నిర్ణయం..!



ఈ నేపథ్యంలో జగన్ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మద్యం స్కాంలో తనకు అత్యంత సన్నిహితుడైన ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు కావడం, తాజాగా భారతీ సిమెంట్స్ కార్యాలయాల్లో సిట్ దాడుల నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు జగన్ వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం బెంగళూరులో ఉన్న జగన్ తిరిగి వచ్చే వారం తాడేపల్లికి తిరిగి రానున్నారు. ఇప్పటికే బెంగళూరులో మద్యం స్కాంపై న్యాయనిపుణులతో జగన్ సంప్రదిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మద్యం స్కాంలో తన అరెస్టుపై సిట్ లీకులు ఇస్తున్న వేళ వచ్చే మంగళవారం వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ భేటీని జగన్ ఏర్పాటు చేశారు. ఇప్పటికే 33 మందితో పునర్ వ్యవస్థీకరించిన ఈ కీలక కమిటీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించబోతోంది. మద్యం స్కాంలో సిట్ దూకుడుతో పాటు వైసీపీ నేతల్ని లక్ష్యంగా చేసుకుని సాగుతున్న దర్యాప్తు, భవిష్యత్తులో జగన్ వరకూ వస్తే ఏం చేయాలన్న దానిపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పైకి ప్రజా సమస్యలు, పార్టీ కార్యాచరణపై చర్చ అని చెబుతున్నా అంతర్గతంగా మద్యం స్కాంపై సిట్ దూకుడుపైనే జగన్ ఫోకస్ పెట్టనున్నట్లు సమాచారం. వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి సమన్వయకర్తగా ఉన్న పొలిటికల్ అడ్వైజరీ కమిటీ భేటీలో పార్టీ నేతల్ని టార్గెట్ చేసుకుని సిట్ వ్యవహరిస్తున్న తీరు, దీనిపై అటు కోర్టుల్లో, ఇటు ప్రజల్లోకి వెళ్లి దీటుగా స్పందించాల్సిన విధానంపై చర్చిస్తారు. అలాగే జగన్ అరెస్టు అయితే ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించాలా వద్దా అనే దానిపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఎలా చూసినా ఈ భేటీకి చాలా ప్రాధాన్యం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఏనుగుల దాడిలో రైతు మృతి పట్ల పవన్ కళ్యాణ్ విచారం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జనావాసాల్లో ఏనుగుల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఏనుగులు సంచరించే మార్గాలపై పర్యవేక్షణ ఉంచాలని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో మరో రైతు మరణించిన ఘటన తర్వాత, ఆయన ఈ సమస్యను తీవ్రంగా పరిగణించారు. చిత్తూరు జిల్లాలోని కొత్తూరు గ్రామంలో రామకృష్ణ రాజు అనే రైతు పొలంలోకి వెళ్లినప్పుడు ఏనుగుల దాడిలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే అటవీశాఖ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. గత మూడు నెలలుగా సుమారు 15 ఏనుగుల గుంపు ఈ ప్రాంతంలో సంచరిస్తూ వ్యవసాయ భూములను ధ్వంసం చేస్తోందని అధికారులు వెల్లడించారు. అటవీశాఖ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఈ ఏనుగులు మానవ జీవితాలకు, పంటలకు ముప్పుగా మారాయని తెలిపారు. 2011 నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడుల్లో సుమారు 25 మంది మరణించినట్లు అటవీ అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏనుగుల గుంపులు సంచరించే మార్గాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, ఆయా ప్రాంతాల్లోని రైతులకు ముందస్తు సమాచారం అందించాలని ఆదేశించారు. మరణించిన రైతు కుటుంబానికి అటవీశాఖ, జిల్లా యంత్రాంగం తరపున సానుభూతిని తెలియజేసి, నష్టపరిహారం అందించాలని సూచించారు. గతంలో, పవన్ కల్యాణ్ ఏనుగుల దాడులను నివారించడానికి ఏఐ ఆధారిత ట్రాకింగ్ మరియు అధునాతన హెచ్చరిక వ్యవస్థలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటకలో విజయవంతమైన ఏఐ ఆధారిత ఏనుగుల ట్రాకింగ్ కార్యక్రమాలను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలని సూచించారు. ఇప్పటికే కర్ణాటక నుంచి 4 కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి. ఈ ఏనుగులకు శిక్షణనిచ్చి, సమస్యాత్మక ప్రాంతాల్లో మోహరింపజేయనున్నారు. అంతేకాకుండా, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఏనుగులు ఆకర్షించే అరటి, చెరకు వంటి పంటలకు బదులుగా తక్కువ ఆకర్షణీయమైన మినుములు, పప్పుధాన్యాలు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సలహా ఇవ్వాలని ఆయన అన్నారు.

## "మన్ కీ బాత్" ప్రత్యేక కార్యక్రమం నల్లగొండ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .( లోకల్ గైడ్ ) .ఆదివారం నల్లగొండ పట్టణంలోని వీటి కాలనీ 108వ బూత్ వద్ద ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు . ప్రతి ఆదివారం ఉదయం దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో, ఆదివారం నల్లగొండ బూత్ కార్యకర్తలు ప్రత్యేక ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ నల్గొండ




జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి , నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ లు హాజరై, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధాని ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు , మిరియాల సత్యనారాయణ , బీజేపీ ఐటీ %ఒ% సోషల్ మీడియా విభాగ ప్రతినిధి రఘు గౌడ్ ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.ప్రజల అభివృద్ధి, దేశ సంక్షేమం కోసం ప్రతి పౌరుడు చొరవ తీసుకుని బాధ్యతగా వ్యవహరించాలి అనే ప్రధాన మంత్రి సందేశం "మన్ కీ బాత్" ద్వారా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసింది.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గోడ పత్రికను ఆవిష్కరించిన సరిత



గద్వాల, లోకల్ గైడ్ :గట్టు మండలం ముచ్చోనిపల్లి గ్రామంలో ఈనెల 30న జరిగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గోడ పత్రికను ఆదివారం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత,గద్వాల పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ జిల్లా కేంద్రంలోని పంక్షన్ హాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, జయకృష్ణ, కమ్మరి రాము, వడ్డే కృష్ణ, జగదీష్, అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమీటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## 16 బైకులు దొంగిలించిన ముఠా అరెస్ట్
## మియాపూర్ పోలీసుల అప్రమత్తతతో గుట్టు రట్టు



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:ఇళ్ల ఎదుట పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను లక్ష్యంగా చేసుకుని వాహన దొంగతనాలు చేసిన ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 16 బైకులను స్వాధీనం చేసుకున్నారు. పలు కేసుల్లోకి కలిపి ఈ ముఠా సభ్యులు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో నేరాలకు పాల్పడినట్టు తేలింది.ముఠాలో ప్రధాన నిందితుడు షేక్ సొహైల్ కాగా, ఇతను ఇప్పటికే ఆరు వాహన చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఇతడు మిత్రులతో కలిసి ముఠా ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో మద్యం, గంజా మత్తులో వాహనాలు ఎత్తుకునేవాడు. మరో నిందితులు షేక్ అహ్మద్, సల్మాన్ ఖాన్, ఇద్దరు బాలురు కూడా అరెస్ట్ అయ్యారు. షేక్ సొహైల్‌తో కలిసి పనిచేసిన సొహైల్ అలీ, కిస్మత్ అలీ ప్రస్తుతం పరారీలో ఉన్నారు.ఈ ముఠా పటాన్‌చెరు, మియాపూర్, చందానగర్, కూకట్‌పల్లి, రామచంద్రపురం, గోల్కొండ, ఎల్బీనగర్ ప్రాంతాల్లో వాహనాలు దొంగిలించింది. దొంగతనానికి ముందు మత్తు పదార్థాలు సేవించి, అర్ధరాత్రి సమయంలో బైకులు ఎత్తుకెళ్లేవారు. వాటిని బాగు చేసిన తర్వాత తక్కువ ధరకు విక్రయించే ప్రయత్నాలు చేసినట్టు విచారణలో వెల్లడైంది.కేసును ఛేదించిన పోలీస్ బృందానికి డీసీపీ డా. వినిత్, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ కుమార్ అభినందనలు తెలిపారు. ముఠా అరెస్టులో ఎస్ఐ శివ ప్రసాద్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయుడు, ఎస్ఐ నర్సింహా రెడ్డి, హెడ్ కానిస్టేబుళు చంద్రశేఖర్, ప్రేమ్ కుమార్, కానిస్టేబుళ్లు సుభాష్ చంద్రబోస్, మల్లికార్జున్, పూర్ణచందర్, జగన్ కీలక పాత్ర పోషించారు.

## జిపిఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్ష కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిపిఓ (గ్రామ పాలన అధికారులు), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అదనపు కలెక్టర్ (రెవెన్యూ)తో కలిసి పట్టణంలోని చాణక్య హై స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష గదుల్లో జరుగుతున్న పర్యవేక్షణ, అభ్యర్థుల హాజరు, నిబంధనలు పాటింపు, ప్రశ్న పత్రాల పంపిణీ వంటి అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిపిఓ పరీక్షకు మొత్తం 55 మంది అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా, 37 మంది మాత్రమే హాజరయ్యారని 18 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అలాగే లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షకు 110 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 84 మంది హాజరైనట్టు కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆర్డీవో రత్నకళ్యాణి, నోడల్ అధికారి ఆర్. సుదర్శన్, పర్యవేక్షకులు మోతీరాం, సూర్యారావు, రాజేశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, పోలీసు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చకు సిద్ధమా?

**గద్వాల ప్రజలతో నాకు విశేషమైన అనుబంధం ఉంది.**

**– బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు.**



గద్వాల, లోకల్ గైడ్:గద్వాల ప్రజలతో నాకు విశేషమైన అనుబంధం ఉంది. గతంలోనే అనేకసార్లు గద్వాలను సందర్శించానని, ఇప్పుడు జిల్లాల వారీగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసు కుంటున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఈవెంట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మాట్లాడారు. నల్లగొండ, సూర్యపేట, మహబూబ్ నగర్, నారాయణపేట్, గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ తర్వాత ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో నా పర్యటనలు జరుగుతు న్నాయని తెలిపారు. గద్వాల కాటన్ సీడ్ ఉత్పత్తిలో కీలకంగా నిలుస్తోందని, ఇక్కడ రైతులకు సాగునీటి సదుపాయం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన మద్దతు అందడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై నిందలు మోపుతోందని ఆరోపించారు. యూపీఏ పాలనలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి క్యూలైన్లలో నిల్చోవాల్సి వచ్చేదని విమర్శించారు. అప్పట్లో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, క్యూలైన్లలో పోలీసులు లాఠీచార్జ్‌లు చేసేవారన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చాక, ఇంపోర్టెడ్ యూరియాను అందుబాటులోకి తెచ్చిందన్నారు. తెలంగాణకు అవసరమైన 9.5 లక్షల మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువగా, 12.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం సరఫరా చేసిందన్నారు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు సరఫరా అన్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని మంచిపద్ధతి కాదన్నారు. రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి జేపీ నడ్డా ని కలిసినప్పుడు తెలంగాణకు అవసరమైన యూరియాను కేంద్రం పూర్తిగా పంపిణీ చేస్తోందని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. అయితే కేంద్రం తెలంగాణకు అవసరమైన మేరకు యూరియా పంపుతున్నప్పటికీ మార్కెట్‌లో యూరియా కొరత ఎందుకు ఏర్పడింది? దీనిపై దర్యాప్తు చేయాలని రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలేలా ప్రోత్సహి స్తోందన్నారు. ఈ ప్రభుత్వం రైతులను తప్పుదారి పట్టిస్తూ కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని, అసలు కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎరువుల కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తోంది? ఈ అంశంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చకు సిద్ధమా? అని సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎరువుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, రైతుల జీవితాలతో చెలగాట మాడిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను రైతులు నిలదీయాలని, ఎరువులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ డికె .స్నిగ్ధా రెడ్డి,జిల్లా అధ్యక్షుడు రామాంజ నేయులు, నాగర్ కర్నూల్ ఎంపీకి పోటీ చేసిన అభ్యర్థి భరత్ ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అఫ్సర్ పాషా, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జయ లక్ష్మీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం ఎస్. రెడ్డి, అసెంబ్లీ పోటీ అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి,, రాజగోపాల్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటాం, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

### ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటాం అదనపు కలెక్టర్ పి అమరేందర్

### ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల బాలికల ఆరోగ్యం నిలకడగా ఉంది, వైద్యుల వెల్లడి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో 60 మంది బాలికలను పాఠశాల సిబ్బంది నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులందరి పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు వెల్లడించారు. 50 మంది డిశ్చార్జి అవగా, ఇంకా 10 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. పూర్తిగా తోడుకోని పెరుగు తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు.విద్యార్థుల పూర్తి స్థాయి వైద్య వివరాల అనంతరం డిస్చార్జ్ కానున్నట్లు ప్రిన్సిపల్ లలిత తెలిపారు.నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి ఆసుపత్రికి సందర్శించి విద్యార్థులకు ఉన్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు అదనపు కలెక్టర్ సూచించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా తీశారు.విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఎలాంటి ఇబ్బందీ లేదని వైద్యులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు మాట్లాడుతూ..విద్యార్థులకు అందించే భోజనం పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, మేము విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులుగా వ్యవహరిస్తామని, విద్యార్థుల పట్ల మెరుగైన వస్తువులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, విద్యార్థుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ఇబ్బందీ లేదని, రెండు మూడు గంటల్లో





విద్యార్థులు పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతంగా ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ అవుతారని,విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తల్లిదండ్రులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సందర్భంగా తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని, ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ....శనివారం రాత్రి గురుకుల పాఠశాలలో విద్యార్థుల అస్వస్థకు గురైన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు లేదని పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతంగానే ఉన్నారని వైద్యులు వెల్లడించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల అస్వస్థ గల కారణాలను తెలుసుకునేందుకు వివిధ రకాల ఆహార పదార్థాలను, త్రాగునీటిని పరీక్షలకు శాంపిల్ కు పంపించడం జరిగిందని, నివేదికలో అందిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై పూర్తి నివేదికలను పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. గురుకుల బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ సైదులు గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందించిన ఆహార పదార్థాల శాంపిళ్లను సేకరించారు.అదనపు బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరాములు తదితరులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## హెపటైటిస్ పెరుగుతున్న మరణాలు

### -అంతర్జాతీయ హెపటైటిస్ దినోత్సవం..డాక్టర్ ఎం దినేష్

-కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ కిమ్స్ సవీర



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది తమకు తెలియకుండానే హెపటైటిస్ తో బాధపడుతున్నందు వల్ల, ఈ వ్యాధి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది ప్రతి సంవత్సరం జూలై 28న ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సంవత్సరం "హెపటైటిస్ మనం విడమర్చి ఆలోచించుదాం" అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. అంటే హెపటైటిస్ గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఈ సంవత్సరం థీమ్ తెలియజేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా హెపటైటిస్ కారణంగా సంవత్సరానికి పది లక్షల కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఆ సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పుడు వర్షకాలం కాబట్టి పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో తేడా లేకుండా నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, హెపటైటిస్ అనేది ఒక కాలేయ వ్యాధి, సాధారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది, ఇది లివర్ కేన్సర్, లివర్ ఫెయిల్యూర్ సహా అనేక ఇతర కాలేయ సమస్యలకు దారి తీస్తుంది, హెపటైటిస్ ఏ ఎక్కువగా మలంతో కలుషితమైన నీరు తాగడం లేదా ఆహారం తినడం లేదా అది సోకిన వ్యక్తిని ప్రత్యక్షంగా తాకడం వల్ల వస్తుంది. దీని లక్షణాలు త్వరగానే నయం అవుతాయి. దాదాపు ప్రతి ఒక్కరూ దీని నుంచి కోలుకుంటారు. అయితే, ఒక్కోసారి ఇది కాలేయం దెబ్బతినేందుకు కారణమై, ప్రాణాంతకం కావచ్చు, కలుషితమైన ఆహారం లేదా నీరు ఉన్న ప్రాంతాలలో హెపటైటిస్ ఏ కారణంగా అంటువ్యాధులు ఎక్కువయ్యే అవకాశం ఉంది, హెపటైటిస్ బీ సర్వ సాధారణంగా ఇలా వ్యాపిస్తుంది. పుట్టుక, కాన్పు సమయంలో తల్లి నుంచి బిడ్డకు, పిల్లలకు పిల్లలు కాంటాక్ట్‌లో ఉండటం వల్ల, కలుషితమైన సూదులు, సిరంజీలు, పచ్చబొట్టు పొడిపించుకోవడం, గుచ్చడం లేదా ఇన్ఫెక్షన్ సోకిన రక్తం, శరీర ద్రవాలు తగలడం (ఉదాహరణకు, సెక్స్ సమయంలో), హెపటైటిస్ సీ, డీ ఇన్ఫెక్షన్ సోకిన రక్తాన్ని తగలడం ద్వారా కూడా వ్యాపిస్తాయి. ఉదాహరణకు సూదులు, సిరంజీలను తిరిగి ఉపయోగించడం ద్వారా లేదా కలుషితమైన రక్తాన్ని ఎక్కించడం ద్వారా ఇవి వ్యాపిస్తాయి. హెపటైటిస్ బీ ఉన్న వ్యక్తులు మాత్రమే హెపటైటిస్ డీ బారిన పడతారు. హెపటైటిస్ బీ కారణంగా దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌తో బాధ పడుతున్న దాదాపు 5 శాతం మంది విషయంలో ఇది జరుగుతుంది. ప్రత్యేకించి ఇది వాళ్లకు తీవ్రమైన ఇన్ఫెక్షన్‌ను కలుగజేస్తుంది. హెపటైటిస్– ఈ అనే వ్యాధి కలుషిత ఆహారం తినడం, కలుషిత నీరు త్రాగడం వల్ల సోకుతుంది. హెపటైటిస్‌లో ఈ కింది లక్షణాలు ఉండవచ్చుజ్వరం, అలసట, ఆకలి లేకపోవడం, అతిసారం, వికారం, పొట్ట చుట్టూ నొప్పిముదురు రంగు మూత్రం, లేత రంగు మలం, కామెర్లు (చర్మం పసుపు రంగులోకి మారడం, కళ్ళు తెల్లగా మారడం) కాకపోతే, హెపటైటిస్‌తో బాధపడుతున్న చాలా మందిలో వీటికి సంబంధించిన తేలికపాటి లక్షణాలు మాత్రమే కనిపిస్తాయి. కొన్నిసార్లు అసలు కనిపించవు కూడా, దీని వల్ల ప్రమాదం ఏమిటంటే, వాళ్లకు తెలియకుండానే వాళ్ల ఇన్ఫెక్షన్ మరొకరికి సోకవచ్చు, హెపటైటిస్ ఏ, బీ బారిన పడకుండా నిరోధించడానికి టీకాలు ఉన్నాయి. పుట్టినప్పుడు శిశువులకు ఇచ్చే హెపటైటిస్ బీ వ్యాక్సిన్ తల్లుల నుంచి పిల్లలకు వ్యాధిని సంక్రమించకుండా నిరోధిస్తుంది. ఇది హెపటైటిస్ డీ నుంచీ రక్షిస్తుంది.

## హై లైన్ బ్యాడ్మింటన్ అకాడమీని ప్రారంభించిన

## -యూత్ ఐకాన్..రుశ్వంత్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పిఎన్ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హై లైన్ బ్యాడ్మింటన్ అకాడమీని ప్రారంభించిన యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాతో పాటు యువత



క్రీడలపై ఆసక్తి పెంపొందించు కోవాలని కోరారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో క్రీడలకు సంబంధించిన అకాడమీలు ఏర్పాటు కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలారి రాములు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో ఘనంగా జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం

### -పాల్గొన్న తాడిబోయిన..కన్వీనర్ రామస్వామి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మియాపూర్ లో గల గ్రేస్ అనాధాశ్రమంలో మాత పితృ సమానులైన వృద్ధులకు అల్పాహారం అందజేసారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..జూలై 4వ ఆదివారాన్ని జాతీయ తల్లిదండ్రుల దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగానే నేటి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు. సృష్టిలో తల్లిదండ్రులకి మించిన దైవం లేదు అందుకే అనాదిగా ఈ సృష్టిలో ఈ సమాజంలో తల్లి, తండ్రి, గురువు, దైవం అని అంటారు. ఈ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని ఈ సృష్టికి ఈ సమాజానికి తెలియజేసేవాడు ప్రమద గణాధిపతి అయిన గణపతి స్వామి, తల్లి తన సంతానా న్ని నవమాసాలు మోసి, కనీ, పెంచి, వారిని ఒక పూట పస్తు ఉండైనా సరే నిస్వార్ధంగా, సపర్యలతో పెద్దవాళ్ళను చేస్తుంది. తండ్రి తన సంతాన సర్వతో ముఖాభివృద్ధికి తన చెమటను రుధిరంగా మార్చి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతాడు. తల్లిదండ్రు లు నిస్వార్ధపరులు. నేటి యువత స్వార్ధ చింతనతో జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సినది పోయి, స్వార్థ చింతనతో నిర్లక్ష్యానికి గురిచేసి, అనాధాశ్రమాల పాలు చేస్తున్నారు. ఇది సమాజానికి శుభపరిణామం కాదు. స్వార్ధ చింతనను విడనాడి, తల్లిదండ్రులను అక్కున చేర్చుకోవడమే కాదు, కడదాకా వారికి సపర్యలు చేసే బాధ్యత పుత్ర పౌత్రుల మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ, పాలం శ్రీను, మల్లేశ్వర రావు, బాలరాజు, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ న్యాయవాది షేక్ జాకీర్ హుస్సేన్ జన్మదిన వేడుకలు

### -శుభాకాంక్షలు తెలిపిన అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్ బృందం



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కూకట్ పల్లి సీనియర్ న్యాయవాది షేక్ జాకీర్ హుస్సేన్ 50 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కోర్ట్ నాయ్యవాదులు, షేక్ జాకీర్ హుస్సేన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు రమేష్ యాదవ్, రామకృష్ణ, యాదయ్య, భూమా రమేష్, శ్రీనివాస్, రిపోర్టర్, కోమలత, సుశిమిత, పాతిమా, శరత్, తేజ, ఇత్తగొను శ్రీనువాస్ గౌడ్, కలిసి సీనియర్ న్యాయవాది జాకీర్ హుస్సేన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురంలో మంచినీటి వాటర్ ప్లాంట్. పద్మశాలి కాలనీ లో మజీద్ ఆవరణలో రేకుల షెడ్డు కు ఆర్థిక సహాయం.

### ఆదివారం వాటర్ ప్లాంట్ ను .రేకుల షెడ్డు ను ప్రారంభించిన ప్రముఖ పారిశ్రామికవేత్త

### జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎగమాటి రామ్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి ధర్మపురం లో మంచి నీటి వాటర్ ప్లాంట్,మరియు పోతాయిగడ్డ పద్మశాలి కాలనీ కి సమీపాన ఉన్న మజీద్ ఆవరణంలో రేకుల షెడ్ లకు ఆర్థిక సహకారం అందించి అట్టి వాటర్ ప్లాంట్, రేకుల షెడ్లను ప్రముఖ పారిశ్రామికవేత్త



జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎగమాటి రాంరెడ్డి ఆదివారం ప్రారంభించారు.గతంలో ధర్మపురం లో మంచినీటి సమస్య ఉందని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి గారిని కలిసి సమస్యను తెలియజెయ్యగా వారు ఎగమాటి రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ఆయన వెంటనే స్పందించి మసీదు రేకుల షెడ్డు కొరకు 250,000/- వేల రూపాయలు మరియు వాటర్ ప్లాంట్ కొరకు 100,000/- రూపాయలు అందించారు అదేవిధంగా వాటర్ ప్లాంట్ రూమ్ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకుడు పల్లెర్ల వెంకన్న గుప్తా 75,000/- అందించడం జరిగింది....ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ నాయకుడు పైళ్ల నర్సిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి జినుకల కనకయ్య,టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్,మెంట నగేష్, ఏఎంసీ డైరెక్టర్ ఎండి. సమీర్,పురుగుల నర్సింహ,అంకర్ల రమేష్,వర్రే వెంకటయ్య,వర్రే మధు, నల్ల లింగయ్య,వర్రే లింగయ్య, ఎండి కలిల్, ఎండి మునిర్,తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి.

### రైతుసంఘం రాష్ట్ర కమిటీసభ్యులు ముదిరెడ్డిసుధాకర్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.: నల్లగొండ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలోని సిద్ధార్థ కాలేజీలో పట్టణ రైతు సంఘం మహాసభ నిర్వహించారు . ఊట్కూరు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మహాసభకు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులన్ని రిజర్వాయర్లను లింక్ కెనాల్ ద్వారా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. ప్రభుత్వము ఎన్నికలకు ముందు పెండింగ్ ప్రాజెక్టులు అన్నిటిని యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలని రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర చట్టం చేసి మద్దతు ధర చెల్లించాలని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది కాబట్టి రైతులందరికీ నాణ్యమైన యూరియాను పురుగుమందులను విత్తనాలను అందించాలని డిమాండ్ చేసినారు. ఈ మహా సభకు ముందుగా జెండా ఆవిష్కరణ లెక్కల రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నూతన కమిటీని 12 మందితోఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా నకిరేకంటి జానయ్య, కోశాధికారిగా బోధనపు వెంకటరెడ్డి, కమిటీ సభ్యులుగా బట్టు నిర్మల, సత్తయ్య, రామకృష్ణారెడ్డి, విష్ణుమూర్తి, పాక మల్లయ్య, రామచంద్రారెడ్డి, కే బుచ్చిరెడ్డి,చెరుపల్లి విజయ, ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ ఆసం, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ. కుంభం లక్ష్మమ్మ, ప్రసన్న, సరిత, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి నిధులు మంజూరీ చేస్తా ..

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అండ్లూరి లక్ష్మణ్ కుమార్.







నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. :దేవరకొండ నియోజకవర్గం లో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తనవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఆదివారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం , చందంపేట మండలం, పోలేపల్లి లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. దేవరకొండ నియోజకవర్గం లో శాసనసభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధి ,ఎస్ సి,ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది తమ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యం ఇస్తున్నామని, 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేసిన ఘనత తమదేనని అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కు సిఫారసు చేయడం జరిగిందని, ఎక్కడా లేని విధంగా కులగణన చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న కార్యక్రమాలు పేదలకే చేరాలని తెలిపారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి



పునరుద్ఘాటించారు.స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గం లో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డులలో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని చెప్పారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని ,గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చిందని, రుణమాఫీలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం లో 360 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యమిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర నియోజకవర్గాలతో సమానంగా దేవరకొండను అభివృద్ధి చేస్తానని తెలిపారు.దేవరకొండ నియోజకవర్గానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో ఎక్కువ నిధులు కేటాయించాలని, రహదారులు లేని తండాలకు రహదారులకు నిధులు మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిఐ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు శాసనమండలి సభ్యులు శంకరనాయక్ఉంది మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1800 కోట్ల రూపాయలతో డిండిఅన్నారు ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, అని దేవరకొండ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని, భూ భారతి, బిసి కులగనన, చేపట్టామని, దేవరకొండ లాంటి వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, అయితే చనిపోయిన వారి పేర్లను రేషన్ కార్డులో నుండి తొలగించే విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెప్పాలని కోరారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో చౌకధర దుకాణా డీలర్లు పారదర్శకంగా ఉండాలని ,ఈ విషయంలో ఎలాంటి ఆరోపణలున్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలతో కోరారు. అన్ని ప్రభుత్వ పథకాలు పొందేందుకు ,ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 62155 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, అంతేకాక 80201 మందిని రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, అటవీ భూముల సర్వే తదితరాల వల్ల భూ సమస్యలు తీరే అవకాశం ఉందని తెలిపారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణరెడ్డి మాట్లాడారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సాంఘిక సంక్షేమ శాఖ డి డి శైలజ ,మాజీ పిఏసిఎస్ చైర్మన్ లు మార్కెట్ కమిటీ చైర్మన్ లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు సమాచార శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వివిధ ప్రభుత్వ పథకాలపై ఇచ్చిన ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది.

## నల్లగొండ బస్టాండ్ లో తల్లి వదిలిపెట్టిన బాలుడి ప్రాణాలను కాపాడిన నల్గొండ టూ టౌన్ పోలీసులు

### సకాలంలో స్పందించి, సీసీటీవీ ఫుటేజ్ ల ద్వారా తల్లిని గుర్తించి న టూ టౌన్ ఎస్ఐ సైదులు.

### ఈ ఘటనపై జిల్లా పోలీసులు ప్రజలు శిశు సంక్షేమ సంస్థల ప్రశంసలు. జిల్లావ్యాప్తంగా అభినందనలు వెల్లు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.(లోకల్ గైడ్).తల్లిద్వారా నిర్లక్ష్యంగా వదిలివేయబడిన రెండు సంవత్సరాల బాలుడిని నల్గొండ టూ టౌన్ పోలీసులు సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు. బస్టాండ్లో ఏడుస్తూ ఒంటరిగా ఉన్న చిన్నారిని ప్రయాణికులు, ప్రజలు, ఆర్టీసీ సిబ్బంది గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు .ఈ సమాచారాన్ని స్వీకరించిన టూ టౌన్ ఎస్ఐ సైదులు ఘటనా స్థలానికి చేరుకుని తగిన ఆధారాలతో విచారణ ప్రారంభించారు. సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి బాలుడిని బస్టాండ్లో వదిలి తల్లి ఒక అన్య వ్యక్తితో బైక్ పై వెళ్లినట్లు గుర్తించారు. వెంటనే తల్లిదండ్రులను గుర్తించి పిలిపించగా, వారితో సుదీర్ఘ కౌన్సిలింగ్ నిర్వహించి, చట్టబద్ధంగా బాలుడిని తిరిగి అప్పగించారు.ఈ ఘటనపై నల్గొండ జిల్లా పోలీసులు, ప్రజలు, శిశు సంక్షేమ సంస్థలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నాయి. టూ టౌన్ పోలీసుల స్పందన వలన ఒక బాలుడి భవిష్యత్తు కాపాడబడ్డదని జిల్లా ప్రజలు అభిప్రాయపడుతున్నారుమున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురంలో మంచినీటి వాటర్ ప్లాంట్. పద్మశాలి కాలనీ లో మజీద్ ఆవరణలో రేకుల షెడ్డు కు ఆర్థిక సహాయం.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల, లోకల్ గైడ్ :గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నం సెక్షన్ ప్లాటింగ్ పరీక్ష నిర్వహణను ఆదివారం కలెక్టర్ బి.యం. సంతోష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 151 మంది అభ్యర్థులకు గాను, 129 మంది హాజరయ్యారని, 22 మంది గైర్హాజరు అయినట్లు, మధ్యాహ్నపు సెషన్ కు యధావిధిగా అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ప్లాటింగ్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తుతో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్షను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. రామచంద్రం, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రేణుకా దేవి, పర్యవేక్షకులు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## సహించేది లేదు సస్పెండ్ తప్పదు సమన్వయ వైద్యంతో ఆరోగ్యం క్షేమం

### పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నియోజకవర్గంలో పెద్దపీట వేయడం జరుగుతుందని ఇలాంటి పరిస్థితుల్లో బిసి వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ కావడం దురదృష్టకరమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు .ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి కళాశాల ను సందర్శించి అక్కడ పరిసరాలను సమస్యకు గల కారణాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సుమారు 68 మంది విద్యార్థులకు అస్వస్థత కావడం జరిగిందని ఇందుకు బాధ్యులైన వారిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఇక్కడ ఉన్నత అధికారులను ఆదేశించడం జరిగిందని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడంతో వైద్యులు మరియు జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి సూపర్డెంట్ సమన్వయంతో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడం వల్ల విద్యార్థులు త్వరగా కోలుకోవడం జరిగిందని వారి సేవలను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ప్రతినెల గురుకులాలను తనిఖీ చేస్తానని వంట ఏజెన్సీ లపై ప్రత్యేక నిఘాను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కార్గిల్ అమర జవాన్ల పోరాడా స్ఫూర్తిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంది పాపిరెడ్డి.దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన కార్గిల్ అమర జవాన్ల పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంది పాపిరెడ్డి పిలుపునిచ్చారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని రీజినల్ సైనిక్ వెల్ఫేర్ కార్యాలయమం లో అమర జవాన్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ సైనికుల, సైనిక వితంతువులను ఘనంగా సత్కరించారు. అనంతరం యోగ వ్యవస్థాపక అధ్యక్షులు శివ దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో మరణించిన వారి ఒక్కొక్క కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల చెక్కు అందజేశారు. ఈ




సందర్భంగా మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంది పాపిరెడ్డి మాట్లాడుతూ 1999 జూన్ 26న కార్గిల్ యుద్ధంలో భారత్ సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ గా నిర్వహిస్తారని అన్నారు. ఈ యుద్ధంలో ఎంతోమంది వీర జవాన్లు తమ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారని మంచు శిఖరాలపై మూడు నెలల పాటు వీర జవాన్లు పాకిస్తాన్ తో వీరోచితంగా పోరాడి వారి సైన్యాన్ని చిత్తుగా ఓడించి కార్గిల్ ను స్వాధీనం చేసుకున్నారని అన్నారు.వారి చేసే త్యాగాలను ప్రతి ఒక్క భారతీయుడు స్మరించుకోవలసిన అవసరం ఉందని అదేవిధంగా అమర జవాన్ల కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధానకార్యదర్శి కొళ్ళోజు వెంక టాచారి, జి.సత్యనారాయణ రెడ్డి, జె. ఇంద్రయ్య, కత్తి భాస్కర్ రెడ్డి, రాములు, యం. లింగయ్య, బి.శ్రీనివాస్ రెడ్డి, కేశవులు, రామచంద్రయ్య, బికుమాళ్ళ లక్ష్మి నారాయణ, బోర్డు మెంబర్ ఏచూరి భాస్కర్, కార్యాలయ సిబ్బంది రీజినల్ సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి వనజ, జూనియర్ అసిస్టెంట్ యం.డి. అంజాద్, ఎం.డి. ఆశిమ్, లింగయ్య యాడవ్, నర్సి

# వ్యాపారం కుటుంబ బాధ్యతలు చూస్తూనే సమాజ సేవ చేస్తున్న మనీగండ్ల కిష్టయ్య గుప్తా

- అటు పర్యావరణ పరిరక్షణ, ఇటు భక్తి కోసం ముక్కల పంపిణీ.
- సామాజిక మరియు సాంస్కృతిక సేవలు:
- బీదవారికి ఆసరాగా ఉంటున్న కుటుంబం
- డబ్బులు కాదు సేవే ముఖ్యమంటున్నాకుటుంబం



మేడ్చల్ ,మల్కాజ్గిరి, జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్:జూలై 27 ఆ రోజుల్లో అయినా ఈ రోజుల్లో అయినా ఏ కార్యక్రమం చేయాలన్నా డబ్బులతో కూడుకున్న పని అయినప్పటికీ తాము పది మందికి ఆదర్శంగా ఉండాలని ఉద్దేశంతో గత 20 సంవత్సరాల నుండే పలు సేవా, సంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ ఆ కుటుంబం పదిమందికి కాదు వేల మందికి ఆదర్శంగా నిలుస్తూ వస్తుంది. రంగారెడ్డి జిల్లా అమీర్పేట మండలం సమీపంలోని జెగ్గంగూడ గ్రామ వాస్తవ్యులైన మనీగండ్ల కిష్టయ్య గుప్తా తమ కుటుంబం 20 సంవత్సరాల నుండి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులకు తాము ఏడుగురు కుమారులు, ఏడుగురు కుమార్తెలు సంతానం అన్నారు. తాను మా కుటుంబంలో 14వ సంతానం అన్నారు. తనకు 17 సంవత్సరంలోనే జెగ్గంగూడ వాస్తవ్యులైన కొవ్వూరి విశ్వనాథం, కొవ్వూరి పెంటవ్వ మూడవ కూతురైన వీరమనితో వివాహం జరిగిందన్నారు. తనకు నలుగురు కుమారులు అని వారికి పెండ్లిలు చేయడం జరిగిందన్నారు వారి సంతానం తో కలిసి మొత్తం 18 మంది ప్రస్తుతం ఉమ్మడి కుటుంబం గానే ఉన్నామన్నారు. ప్రస్తుతం మాది ఉమ్మడి కుటుంబం గనే కొనసాగుతుందని అందరూ ఆత్మీయతలతో కూడి ఆదర్శ కుటుంబంగా నిలుస్తుందని ఇటీవల తమ గ్రామ పంచాయతీ నుండి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు కలిసి ఉత్తమ ఆదర్శ కుటుంబంగ పురస్కారాన్ని అందించారన్నారు. మేము రైస్ మిల్, కిరాణా షాప్, ఆటోమొబైల్స్ వివిధ వ్యాపారాలలో రాణిస్తున్నామని చిన్ననాటి నుండే మేము కష్టపడి పైకి వచ్చామని, మా పెద్దలు సేవా కార్యక్రమాలలో పాల్గొనగా 2005 వ సంవత్సరంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉచిత వివాహాల చారిటబుల్ ట్రస్టును అనే సంస్థను 2005 సంవత్సరంలో స్థాపించడం జరిగిందనరు. ఈ సంస్థ 15 మంది సభ్యులతో ప్రారంభమై, ఈ 15 మంది సభ్యులు ఒక్కొక్కరు 1100 రూపాయలు చొప్పున నిధులను సమకూర్చి అప్పుడు రత్నాలయం ప్రస్తుతం ( శామీర్పేట్ ) వేదికగా సిద్దిపేటకు చెందిన ఆరుగురు జంటలకు ఉచిత వివాహాలు జరిపించడం జరిగిందన్నారు. 2006 వరకు తమ సంస్థలో 15 మంది సభ్యులు నుండి 60 మంది సభ్యుల వరకు సభ్యత్వం పెరిగిందన్నారు. 60 మంది సభ్యులు ఒక్కొక్కరు 600 రూపాయలు చొప్పున నిధిని ఏర్పాటు చేసుకొని పెద్దల సలహా ప్రకారం 2006, 2007 సంవత్సరంలో కూడా



లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణం వేదికగా 20 ఉచిత వివాహాలు జరిపించడం జరిగిందన్నారు. మా సభ్యత్వాలు 60 మంది నుండి 140 మందికి పెరిగిందని తెలిపారు.2007 నుండి 2017 వరకు 350 ఉచిత వివాహాలు జరిపించామన్నారు. ఇప్పటివరకు 350 వివాహాలు జరిపించడం జరిగిందని, ఈ వివాహంలోని జంటలకు పుస్తె, మట్టెలు, వెండి జంధ్యాలు, చెంబు, తాంబూలం, పరదా, జంపకాన, పెళ్లి పీటలు, ఒక కురిచి, ఓడి బియ్యం సామాగ్రి తో పాటు తదితర వస్తువులను అందజేయడంతో పాటు 300 మందికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నామని సంస్థ చైర్మన్ మనీగండ్ల కిష్టయ్య గుప్త తెలిపారు. వీరి గురించి చుట్టుపక్కల కాకుండా పలు జిల్లాలో సైతం వీరి శ్రీ కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ గురించి పలువురు చర్చించుకోవడం గమనహర్వం.

### అరుగుదుగా లభించే ఏక బిల్వం మొక్కల పంపిణీ..

దేశంలోనే అరుదుగా లభించే ఏకై బిల్వం మొక్కలను పంపిణీ చేస్తూ ఉంటారు. మొక్కలను అందుకున్న వారిలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మత్రి ఈటెల రాజేందర్, చేర్యాలకు చెందిన ఎమ్మెల్సీ రాజలింగం గౌడ్, ఎమ్మెల్యే సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, వీరితోపాటు మరికొంతమంది పోలీస్ అధికారులు ఉన్నారు. వీరు గత నాలుగు సంవత్సరాల నుండి ఈ మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కాశీలో కూడా తిలబండేశ్వర్ దేవాలయంలో, నైమిశారణ్యం సాయిబాబా దేవాలయంలో, శ్రీశైలం దేవస్థానంలో, వనములో బాసర ఆర్యవైశ్య సంఘం ఆవరణంలో ఏకబిల్వం మొక్కలను నాటామని తెలిపారు. ఇంకా తనను ఎవరైనా కోరితే వారికి ఉచితంగా ఈ మొక్కలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తన అక్కగారైన శ్రీమతి చింతల జానమ్మ గారు, తాను కొన్ని ఏళ్ల క్రితం తుర్కపల్లి నుండి ఆరు కిలోమీటర్ల దూరంలో 42 ఎకరాల గుట్టలు కొన్నామని దానిలో మూడు ఎకరాల స్థలంలో కోటిలింగాల గుడి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నమని తెలిపారు. ఈ ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న శ్రీ మనీగండ్ల కిష్టయ్య గుప్తా గారు ధార్మిక లోకంలో ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని వాసవి కిరణాలు ఆశిస్తున్నట్లు వాసవి సభ్యులు తెలిపారు.సమాజానికి సేవ చేయాలనే ధ్యేయంతో, అనేకమంది జీవితాలలో వెలుగులు నింపిన మనీగండ్ల కిష్టయ్య గుప్తా ప్రయత్నాలను పాఠకులకు పరిచయం చేస్తున్నాం:

### సామాజిక మరియు సాంస్కృతిక సేవలు:

350 కి పైగా ఉచిత పెళ్లిళ్లు నిర్వహించారు, ఒక్కో వివాహానికి ఆయే మొత్తం కర్చు సమకూర్చారు, సామూహికంగా కాకుండా ఒక్కొక్క వివాహం ఒక ఒక్కరోజు జరిపించడం జరిగింది. పేద కుటుంబాలకు ఉచితంగా సహాయం చేయడం ద్వారా, వారి జీవితాల్లో మేలు కలిగింది.ఇవి అరుదుగా లభించే మొక్కలు, శివునికి అత్యంత ప్రీతికరమైనవి 10,000కి పైగా ఏకబిల్వం మొక్కలు ఉచితంగా అందించడం జరిగింది. వేద సంప్రదాయాలను కాపాడే ప్రయత్నంగా 100 కి పైగా ఉపనయన కార్యక్రమాలు నిర్వహించారు.

### ప్రభుత్వం 108 సేవలను ప్రారంభించక ముందే

ఉచిత అంబులెన్స్ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే విధంగా అంబులెన్స్ సేవలను అందించారు. దివ్యాంగుల కోసం అనేక వీల్ చైర్లను విరాళంగా వివిధ ప్రదేశాలలో దివ్యాంగులకు అందించారు.

### ఉచిత కంటి శస్త్రచికిత్సలు మరియు సేవలు:

సుమారు 100 పైగా కంటి సమస్యలతో బాధపడే వారికి ఉచిత శస్త్రచికిత్సలు మరియు వైద్య సహాయం అందించారు. ధ్వజస్థంబాల స్థాపనకు కృషి: పలు దేవాలయాలకు పవిత్ర ధ్వజస్తంబాలకు స్థాపనకు పూర్తిస్థాయిలో విరాళాలను అందించారు. కడు బీద స్థితిలో ఉన్న ప్రజలను గుర్తించి వారికి అవసరమైన ఇంట్లో అవసరాలకు కిరాణా సామగ్రి, చలికాలం వచ్చిందంటే దుప్పట్లు, స్కూలుకు వెళ్లే పిల్లల పుస్తకాలు కొనే పరిస్థితిలో లేని వారిని గుర్తించి వారికి పుస్తకాలు తదితర అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు.గొప్ప ఆధ్యాత్మిక అర్పణ, ఒక కోటి శివలింగాల తయారీ: మట్టితో చేతితో తయారు చేసిన సుమారు ఒక కోటి శివలింగాలను కాశికి అనేక సార్లు తరలించి వాటి ప్రతిష్ఠ కి సహకారం చేశారు. ఒకవైపు సమాజం కోసం ఇన్ని పనులు చేస్తూనే ఉమ్మడి కుటుంబం గా ఉన్న వీరిని వీరిని పదిమంది ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుంటూ గ్రామ పెద్దలు అందరు కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో “ఉత్తమ సమష్టి కుటుంబ అవార్డు” అందజేశారు. మన సంస్కృతిని, కుటుంబ విలువలను నిలబెట్టే ఘనతకు గుర్తింపుగా ఇప్పటికీ ఎప్పటికీ ఈ కుటుంబం నిలుస్తోంది.

## పాల్వాయి సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్.



లోకల్ గైడ్ తెలంగాణ (మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి): కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి ఇటీవల మరణించగా విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి మృతుని భార్య పాల్వాయి సుజాత, కుమారుడు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంజీవరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎర్రం శెట్టి అశోక్,మునికుంట్ల కన్నయ్య, ఎదరబోయిన సూరయ్య,కొండపల్లి రాకేష్ రెడ్డి,గుడ్ల శ్రీనివాస్,పుల్ల కరుణాకర్,శీలం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణేల సేకరణలో దిట్ట.. మానాల.. వృత్తి వ్యాపారం... ప్రవృత్తి నాణేల సేకరణ..

**ఆయన ఇల్లు నాణేల మ్యూజియం**

**చరిత్రను నాణేల రూపంలో పరిచయం చేస్తున్న మానాల వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం (లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):పాత చారిత్రక నాణేలను భద్రపరిచే అభిరుచిని స్ఫూర్తిగా మలుచుకున్న మానాల వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓ మారుమూల గిరిజన ప్రాంతం గుండాల మండలంకు చెందినవారు కిరాణ షాప్ నిర్వహిస్తూ గత 40 సంవత్సరాలుగా పురాతన నాణేల సేకరణకు తన జీవితం అంకితమిచ్చారు.స్వాతంత్ర్యం రాకముందటి కాలానికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ, బ్రిటిష్ పాలన, నిజాం పరిపాలన, రాజుల కాలం నాటి నాణేలు, అలాగే స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం విడుదల చేసిన రిపబ్లిక్ ఇండియా నాణేలు అలా ఆయన దగ్గర సురక్షితంగా భద్రపరచబడ్డాయి.తన షాప్‌కు వచ్చే కస్టమర్ల నుంచి పాత నాణేలను సేకరించడం ద్వారా ఈ అరుదైన






నాణేల సంగ్రహాన్ని విస్తరిస్తున్న వెంకన్న చరిత్రపై అవగాహన లేకుండా పెరుగుతున్న నేటి తరానికి ఒక సంపదగా ఈ సమాచారం అందించాలని భావిస్తున్నారు.డిజిటల్ లావాదేవీల ఆధిపత్యంలో నాణేల వాడకం తగ్గుతున్న నేపథ్యంలో, తాను సేకరించిన నాణేల ద్వారా విద్యార్థులకు చరిత్రపై అవగాహన కల్పించాలని సంకల్పించుకున్నారు. త్వరలో తన ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణేల పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.చరిత్రపై ప్రేమ, నాణేలపై మక్కువ కలిగినవారు తప్పక సందర్శించవలసిన ఓ ప్రత్యేకత ఆయన ఇల్లు,భవిష్యత్ తరాలకు మన చరిత్రను తెలియజేయాలన్న చిరు కోరికే నా నాణేల సేకరణ అభిరుచి వెనుక నన్ను నడిపిస్తున్న శక్తి అని మానాల వెంకటేశ్వర్లు తెలిపారు.

## తన జీవితం మొత్తాన్ని దేశసేవకు అంకితం చేసిన మహాత్ముడు అబ్దుల్ కలామ్ . మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్) .మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. విజ్ఞానానికి ప్రతీకగా, విద్యార్థులు, యువతకు మార్గదర్శకునిగా నిలిచిన కలాం తన జీవితం మొత్తాన్ని దేశసేవకు అంకితం చేసిన మహాత్ముడని ఆయన గుర్తుచేశారు. కలాం ఆశయాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరు వారి విలువలు, ఆలోచనలను అనుసరిస్తూ స్ఫూర్తితో ముందుకు సాగాలని మంత్రి ఆకాంక్షించారు.

## జీ.పీ.ఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్





నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడానికి నిర్వహిస్తున్న గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం కోసం నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 60 మంది అభ్యర్థులకు గాను, 46 మంది హాజరయ్యారని, 14 మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 305 మంది అభ్యర్థులకు గాను 271 మంది హాజరయ్యారని, 34 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. కాగా, లైసెన్స్డ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## గంట్లకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి దయాకర్ రావు



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా :పెద్దవంగర మండలం గంట్లకుంట్ల గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల లోని బండి సోమలక్ష్మి, ముక్కవుల సంతోష్ ,గుంటల అమృత, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చన రాష్ట్ర మాజీ మంత్రి దయాకర్ రావువారి వెంట , మండలం అధ్యక్షులు ఈదురు ఐలయ్య ఎక్స్ టెంపుల్ చైర్మన్ రామచంద్రయ్య శర్మ ఎక్స్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ పాలకుర్తి యాదగిరిరావు. శ్రీరామ్ సుధీర్ సంజీవ్ కనకంల వెంకన్న సోమయ్య కుమారస్వామి పూర్ణచందర్ మండల నాయకులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు,యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలె లక్ష్యంగా బీజేపీ గెలుపు కోసం కష్టపడాలి: ఉప్పునూతలరమేష్



మహబూబాబాద్ (లోకల్ గైడ్)రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా బీజేపీని గ్రామీణ ప్రాంతాల్లో బలోపేతం చేయాలనే లక్ష్యంతో నేడు ఉప్పరపల్లి, అర్పనపల్లి,ధన్నసరి,బెరువాడ గ్రామాలలో కేసముద్రం బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అద్వర్యంలో గ్రామా భూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసారు . ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో తిరుగుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయాలని , అందుకు ప్రతి కార్యకర్త బిజెపి కష్ట పడి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో బూత్ స్థాయిలో మరింత ఎక్కువగా కార్యకర్తలు బీజేపీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, పేద ప్రజలకు కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకపోవాలని , బూత్ స్థాయిలో మరింత ఎక్కువగా కార్యకర్తలు ప్రచారం చేయాలని మండల అద్యక్షుడు ఉప్పునూతల రమేష్ కార్యకర్తలకు సూచించారు. మండల ప్రధాన కార్యదర్శి బోగిజు నాగేశ్వర చారి మాట్లాడుతూ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు.ప్రతి కార్యకర్త గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పనిచేయాలని కార్యకర్తలను కోరారు . కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యుడు పరకాల మురళి, ఉప్పరపల్లి శక్తి ఇన్ ఛార్జ్ ఎలాబోయిన్ కరుణాకర్,భూత్ అధ్యక్షులు మండల ప్రభాకర్, నూకల మురళి,ఎలాబోయిన శ్రీనివాస్,నూకల కరుణాకర్,బెరువాడ జరిగిన కార్యక్రమంలో దలిత మోర్చా మండల నాయకులూ పూర్నకంటి భాస్కర్, ధన్నసరి లో మండల కార్యవర్గ సభ్యుడు వెం సంజీవ రెడ్డి, భూత్ అధ్యక్షడు వెం సంపత్ రెడ్డి ,అర్పనపల్లి లో మండల కార్యవర్గ సభ్యుడు చిర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెలలోనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాప్రతిష్టాపన:: కమిటీ నిర్ణయం



మహబూబాబాద్ (లోకల్ గైడ్)మహబూబాబాద్ వికాస్ కళాశాలలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు జెర్రిపోతుల వెంకన్నగౌడ్,అధ్యక్షతన జరిగిన సమావేశంలో ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నిర్మాణము పూర్తి అయినందున ఆవిష్కరణ ఆగస్టు పదవ తారీకు లోపు చేయాలని కమిటీ నిర్ణయించటం జరిగింది. ఈ ఆవిష్కరణకు స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ , ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో గౌడ జాతి బిడ్డ తెలంగాణ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిధి గా మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,గౌడ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్రంలో ఉన్న ప్రముఖ గౌడ సంఘాల నేతలను విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానించామని,మన జిల్లా గౌడ జాతి బిడ్డలు అందరూ రావాలని విగ్రహ, ఆవిష్కరణకు కనివిని ఎరుగని రీతిలో జిల్లాలో పెద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందని , అదేవిధంగా పూర్తిస్థాయి కమిటీ నిర్మాణం అనేది ఈరోజు విగ్రహ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో నిర్ణయించడం జరిగినది.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, కోశాధికారి బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, మరియు పెద్ది వెంకన్న గౌడ్ , నక్క నాగార్జున గౌడ్ , గౌని వెంకన్న గౌడ్ ,బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, గునుగంటి మోహన్ గౌడ్ ,చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్, , గునిగంటి కమలాకర్ గౌడ్, ఈ రగాని బిక్షం గౌడ్, గండి వీరేందర్ గౌడ్,ముంజాల రాజేందర్ గౌడ్ గాడిపెల్లి శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం

కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం: మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, లోకల్ గైడ్:కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆయన తోటపల్లి నుండి పుసవేర్ల పల్లె వరకు రూ 2.57 కోట్ల వ్యయంతో నిర్మించబోయే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రిహుస్నాబాద్ నియోజక వర్గంలోని తోటపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమం కోరే ప్రభుత్వం అన్నారు.ఇందిరమ్మ ఇల్లు,ఉచిత విద్యుత్,ఫ్రీ బస్ ,రైతుభరోసా, రేషన్ కార్డులు మంజూరు, ఉచితంగా సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు.సంపత్ అనే లబ్ధిదారుడు మాట్లాడుతూ తనకి బేస్మెంట్ లెవెల్ లో లక్ష,తరువాత దశల వారీగా 4 లక్షల వరకు అకౌంట్లో పడ్డట్టు వెల్లడించారు ఎక్కడ కరప్షన్ లేకుండా ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని సంపత్ సంతోషం వ్యక్తం చేశారు.తోటపల్లి గ్రామంలో 12 ఇళ్ల కు 4 లక్షల వరకు అకౌంట్ లో జమ అయ్యాయని మంత్రి తెలిపారు.ఎక్కడ ఆలస్యం లేకుండా తమ అకౌంట్లలో డబ్బులు జమ కావడంపై ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు

## ప్రైవేట్ స్కూల్ నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా త్రిమూర్తులు

-విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేస్తాం..త్రిమూర్తులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రైవేట్ విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేస్తామని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ త్రిమూర్తులు అన్నారు. శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆల్విన్ కాలనీలోని వి.ఆర్ అశోకా గ్రాండ్ లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా లయన్ త్రిమూర్తులు పొన్నాడ, కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డిలు ఎన్నుకోబడ్డారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధి కోసం సమిష్టిగా పని చేస్తామని, విద్యా ప్రమాణాల పెంపు, నిబంధనలలో మార్గనిర్దేశం, సంస్థల అభివృద్ధిపై దృష్టి పెట్టి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అనేకమంది స్కూల్ కరస్పాండెంట్లు, అతిధులు హాజరై, సంఘం అభివృద్ధిలో కీలకమైన కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారనీ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### -ఘనంగా బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

-ఇస్నాపూర్ బీరప్ప దేవాలయం నిర్మాణానికి పది లక్షల విరాళం

-అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పటాన్ చేరు నియోజకవర్గం మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవాటు చేసుకోవాలని. నియోజకవర్గం లో నూతన దేవాలయాల నిర్మాణాలకు నిరంతరం సంపూర్ణ సహకార అందిస్తున్నామని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.



ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ నిర్మాణానికి ఉడతా భక్తిగా పది లక్షల విరాళం అందించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 200లకు పైగా దేవాలయాలు నిర్మించడంతో పాటు ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. నూతన దేవాలయాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పరిశీలించిన,

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి ఆదివారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల వివరాలను తెలుసుకొని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు.విద్యార్థులకు ఇలాంటి సమస్యలు మళ్లీ రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌కు సూచించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థుల వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మికి ఆదేశించారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, బీసీ గురుకుల పాఠశాలల కార్యదర్శి సైదులు, డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం....

గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం నిధుల కేటాయింపు....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణా ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ఆ దిశగా స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పిస్తు,జీవనోపాధి అంశాలలో వారిని బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమాలను అమలు చేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక ఆర్ పి గార్డెన్ లో మహిళా శక్తి సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు.వచ్చే ఐదేళ్ళలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలను వడ్డీ లేకుండా అనుసంధానం చేసి అందజేస్తున్నామని తెలిపారు.జిల్లాలోని16మండలాలలో మొత్తం 468గ్రామ సంఘాలలోని10వేల444 స్వయం సహాయక సంఘాలలో 1లక్ష16వేల211సభ్యులు చేరినట్లు తెలిపారు.ఇందులో భాగంగా బెల్లంపల్లి నియోజక వర్గంలోని 7మండలాలలో 187గ్రామ సంఘాలలోని 3వేల925 స్వయం సహాయక సంఘాలలో 43వేల 647మంది సభ్యులు చేరారని ఆయన అన్నారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు సాధికారత మహిళా సంఘాలలో లేని వారిని100శాతం సంఘాలలో చేర్చడం,ప్రతీ గ్రామ సంఘంలో తప్పనిసరిగా ఒక దివ్యంగా సంఘం,కిషోర బాలికల సంఘం,ఒక



వయోవృద్ధ మహిళా సంఘం తయారు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,బ్యాంకు లింకేజి ద్వారా వడ్డీ లేని ఋణాలు,తద్వారా ఎంటర్ ప్రైసెస్ ల కల్పన,మహిళా శక్తి భవనాలు,మహిళా శక్తి క్యాంటీన్ లు,మహిళా శక్తి బజార్లు,స్కూల్ యునిఫాంలు కుట్టుట,అమ్మ ఆదర్శ పాఠశాలలు,ప్రమాద భీమా,లోన్ బీమా,సోలార్ పవర్ ప్లాంట్లు,ఆర్ టి సి తో అద్దె బస్సుల నిర్వాహణ,జిల్లా సమైఖ్యల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ,నైపుణ్య శిక్షణ కల్పన,ఎస్.ఎస్.జి ఉత్పత్తులకు బ్రాండింగ్ ఏర్పాటు,ఎస్.ఎచ్.జి. ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పన,వివిధ సంస్థలతో భాగస్వామ్య పనులు నిర్వహణ.సెర్ఫ్ కార్యాలయంలో ప్రత్యేకమైన మేనేజ్ మెంట్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం అన్నివిధాల సహాయ సహకారాలు అందజేస్తుందని మహిళలు ఈ అవకాశాలను వినియోగపరుచుకొని ఆర్థికంగా బలంగా నిలదొక్కుకునేందుకు కృషి చేయాలని కోరారు.అంతేకాకుండా సంఘాలలో లేని వారిని సంఘంలో చేర్పించడమే లక్ష్యంగా ఇప్పటివరకు బెల్లంపల్లి నియోజకవర్గంలో 43647 సభ్యులతో 3925 సంఘాలు ఏర్పాటు చేసామని,ప్రతి నెల మహిళలు సమావేశాలు వివిధ రకాల శిక్షణలు నిర్వహించుకొనుటకై జిల్లాకో మహిళా సమైక్య భవనం ఏర్పాటు 5కోట్ల నిధులు మంజూరి ప్రస్తుతం నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని,ప్రభుత్వ కార్యాలయలు,బస్ స్టాండ్ లు, హాస్పిటల్స్,కాలేజిల ఆవరణలో మహిళలచే క్యాంటీన్ల ఏర్పాటు జిల్లాలో 1క్యాంటీన్ ఏర్పాటు,బెల్లంపల్లి నియోజక వర్గంలో అన్నిరకాల ప్రభుత్వ స్కూల్స్,హాస్టల్ లకు సంబంధించిన యూనిఫాంలను మహిళా సభ్యులచే కుట్టించడం ద్వారా సభ్యులకు ఉపాధి కల్పించడం,2024-25 సంవత్సరంలో మొత్తం 20వేల928 యూనిఫాంలను సంఘ సభ్యులచే కుట్టించడం ద్వారా సభ్యులకు15 లక్షల69వేల600 రూపాయలను చెల్లించినట్లు ఆయన తెలిపారు.2025-26 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం 12వేల181యూనిఫాంలను మహిళా సభ్యులచే కుట్టించడం ద్వారా సభ్యులకు 9లక్షల13వేల875 రూపాయలను చెల్లించామని,బెల్లంపల్లి నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తు పాఠశాల ఆవరణలో టాయిలెట్స్ ప్రహరి గోడల నిర్మాణం,పరిశుభ్రత పాటించేలా తనిఖీలు చేపట్టడం,201పనుల కేటాయింపులు జరిగాయని,దీనికి గాను మొత్తం 7 కోట్ల12 లక్షల నిధులు కేటాయించగా,176 పనులకు 5కోట్ల11లక్షల పనులు పూర్తీ చేయగా ఇంకా 76పనులు నిర్మాణ దశలలో ఉన్నాయని తెలిపారు.స్వయం సహాయక బృందాలలో మహిళలకు ఆర్థిక భద్రత కల్పించడానికై ఒక సమగ్ర బీమా అమలు చేస్తున్నామని,ఇందులో లోన్ బీమా2లక్షలు,ప్రమాద బీమా10లక్షలు ఇన్సూరెన్స్ వర్తింపు,నియోజకవర్గంలో 38మందికి లోన్ బీమా 30లక్షల17వేల నిధులు మంజూరు,ప్రమాద బీమా కింద 4గురికి 40లక్షలనిదులు మంజూరు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా బ్యాంకు లింకేజి ద్వారా 2025-26ఆర్థిక సంవత్సరానికి గాను ఇప్పటి వరకు బెల్లంపల్లి నియోజకవర్గంలో 280 స్వయం సహాయక సంఘాలకు 25కోట్ల వడ్డీ లేని రుణాలు,2024-25 ఆర్థిక సంవత్సరంలో బెల్లంపల్లి నియోజక వర్గంలోని 3వేల356 స్వయం సహాయక సంఘాలకు 6.76కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కారుకూరి రాంచందర్,మత్తమారి సూరిబాబు,బండి ప్రభాకర్ యాదవ్,నాతరి స్వామి,హరీష్ గౌడ్,రత్నం ప్రదీప్,నర్సింగరావు,చిలుముల శంకర్,ముచ్చర్ల మల్లయ్య లు పాల్గొనగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వన్ టౌన్,రూరల్ సిఐ లు శ్రీనివాసరావు,హనోక్,పలువురు ఎస్ఐ లు,సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.




## అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం

-మియాపూర్‌కు, జాతీయ గౌరవం,

గర్వకారణంగా యలమంచి ఉదయ్ కిరణ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, విశ్వ ఆర్ట్స్, మన కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పూజా మహోత్సవం సందర్భంగా, మియాపూర్‌కు చెందిన ప్రముఖ సామాజిక సేవాకారుడు, యలమంచి ఉదయ్ కిరణ్, ఫౌండర్, చైర్మన్, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో, సమాజంపై కలుగజేసిన విశేష ప్రభావాన్ని గుర్తించి, అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం యలమంచి ఉదయ్ కిరణ్ అందజేసారు. ఇది వ్యక్తిగత కృషికే కాక, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలకు గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, కళాకారులు, విద్యావేత్తలు, సామాజిక నాయకులు పాల్గొని యలమంచి ఉదయ్ కిరణ్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..ఈ పురస్కారం నా వ్యక్తిగత గౌరవంగా కాదు.



మియాపూర్ ప్రజల ఆశీర్వాదంతో, నా వెంట నడిచిన ప్రతి సేవాదారుని, మద్దతుదారుని సమిష్టిగా అంకితం చేస్తున్నాను. ఇది మరింత సేవకు ప్రేరణగా మారుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా కళాకారులని యలమంచి ఉదయ్ కిరణ్ అభినందనలు తెలియజేశారు, అవార్డ్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రికెట్ క్యాంపుకు ఎంపిక......



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)హైదరాబాదులోని ఎం ఎస్ కె ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీలో ఇటీవల యూత్ స్టార్స్ క్రికెట్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ జోన్ క్రికెట్ ఎంపిక పోటీలలో అండర్14 విభాగంలో బెల్లంపల్లి పట్టణానికి చెందిన రెడ్డి రిత్విక్ ఎంపికయ్యాడు.ఈ ఎంపిక పోటీలలో తెలంగాణ,ఆంధ్ర,కర్ణాటక,కేరళ,తమిళనాడు రాష్ట్రాలకు చెందిన పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ ఎంపిక పోటీలలో రెడ్డి రిత్విక్ ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి తెలంగాణ క్రికెట్ క్యాంపుకు ఎంపిక అయ్యాడు.క్రికెట్ క్యాంపుకు ఎంపిక కావడంతో అతనికి 3సంవత్సరాల పాటు స్పాన్సర్స్ షిప్ లభిస్తుంది.ఈ క్రికెట్ క్యాంపుకు ఎంపిక కావడం పట్ల పలువురు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):శ్రీ కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి)కి ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేశారు . తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించరు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, శ్రీ పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సందుపట్ల రమ్య, చెరుకూరి శేఖర్ బాబు పర్యవేక్షించరు.

# నిండుకుండలా మంబాపూర్ చెరువు.

- అన్నదాత కళ్లల్లో ఆనందం.
- పశు పాదులకు సైతం మేలు.
- నీటి నిల్వల వల్ల పెరగనున్న భూగర్భ జలాలు.



లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ సమీపంలోని చెరువు,శివారులోని చెరువు గత వారం రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు, నీరు చెరువు అంచు వరకు చేరి, పూర్తిగా నిండి నిండు కుండల మారింది.గత సంవత్సరం మాదిరిగానే పూర్తిగా నిండి జలకల సంతరించుకుంది.చెరువు నిండడంతో గ్రామ ప్రజలు, రైతులు, మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గత సంవత్సరంతో పోలిస్తే,ఈసారి కూడా తగిన స్థాయిలో వర్షం నమోదవడంతో....చెరువు పూర్తిగా నిండడం ద్వారా స్థానికులలో ఆనందం నింపింది.అంతేకాకుండా, పంట సాగుకు అనుగుణంగా నీటి నిల్వలు, భూగర్భ జలాలను పునరుత్పత్తి చేసే ఆవకాశముందని స్థానికులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా, చెరువులు నిండడం వల్ల...చెరువు ఆయకట్టు కింద ఉన్న రైతులకు మేలు జరుగుతుంది.పశువులకు తాగటానికి నీరు,చెరువు చుట్టూ ఉన్న తడి భూముల్లో మేయడానికి గడ్డి పుష్కలంగా పెరుగుతుంది. తద్వారా,పశువులు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, మంచి పాలను అందిస్తాయి అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.అదేవిధంగా పక్షుల దాహార్తిని సైతం తీర్చేందుకు వీలుంటుంది.ఫలితంగా రైతులు ఎక్కువగా బోర్ల పైన ఆధారపడకుండా చెరువు నీటిని సంపూర్ణంగా వినియోగించుకోవడానికి వీలుంటుంది.ప్రధానంగా... మత్స్యకారుల చేపల పెంపకానికి చెరువు నీరు ఎంతో ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.చెరువుల్లో నీరు ఉండడం వలన రైతుల సాగు దిగుబడులు కూడా మెరుగుపడతాయి.ఈ విధంగా చెరువులు నిండడం ద్వారా ఇటు రైతులకు, పశువులకు, పక్షులకు, మత్స్యకారులకు అందరికీ మేలు జరుగుతుందని పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

# సాగుకు సన్నద్ధమవుతున్న కర్షకులు.

- వ్యవసాయ క్షేత్రంలో బిజీబిజీ.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్, ఘాజిపూర్,జనగాం, దుగ్గాపూర్, మంచెన్ పల్లి తదితర గ్రామాలలో రైతులు వరి నాట్లు నాటేందుకు సన్నద్ధమవుతున్నారు. గతంలోనే దుక్కి దున్నుకున్న రైతులు ఇటీవల కురిసిన వర్షాలతో నీటి లభ్యత పెరగడంతో పనులు మొదలు పెట్టారు.పంటలకు అవసరమైన నీరు అందుతుందన్న నమ్మకంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఎరువులు,విత్తనాలు సిద్ధం చేసుకుంటూ పొలం పనులు చేసుకుంటున్నారు.ఈసారి మక్క, మొక్కజొన్న, వరి, పత్తి వంటి ప్రధాన పంటల సాగుపై దృష్టి పెట్టినట్లు రైతులు తెలిపారు.అదేవిధంగా,చెరువులు బాగా నిండుతాయి అనే విశ్వాసంతో, అధికంగా వరి సాగు చేస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం నుంచి ఎరువులు, విత్తనాలు సకాలంలో వస్తే మంచి పంటలు పండిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఆగస్టు 2 సిపిఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభను విజయవంతం

-చేయండి..సిపిఐ రామకృష్ణ




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గ సిపిఐ కార్యాలయంలో కే చందు యాదవ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత దేశంలోనే. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ స్వాతంత్ర ఉద్యమంలో తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన ఏకైక పార్టీ అని అన్నారు. వేల ఎకరాలు భూములు పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి దక్కింది అని, హైదరాబాద్ మహానగరంలో పొట్ట జీవనం కోసం వలస కార్మికులను కూడగట్టి వారి బాగు కోసం ఇంటి స్థలాల పోరాటం చేసి శేరిలింగంపల్లి నియోజకవర్గం లో 20 బస్తీలను నెలకొల్పిన చరిత్ర ఎర్ర జెండా సిపిఐ పార్టీకే దక్కింది అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎన్నో ఆటో స్టాండ్లను నిర్మించిన ఘనత, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నాటికి నేటికి ప్రజా ఉద్యమాలు చేసి రేషన్ కార్డులు, వితంతు పింఛన్లు, డ్వాక్రా గ్రూపు మహిళలకు లోన్లు, ఒంటరి మహిళ పింఛను, సీనియర్ సిటిజన్. పింఛను, చదువుకొని ఉద్యోగం లేని నిరుద్యోగులకు ఉద్యోగ భృతికై, ఇలా అనేక పోరాటాలు చేసే ఏకైక పార్టీ సిపిఐ అని, రంగారెడ్డి జిల్లా మహాసభలు ఆగస్టు రెండున మొయినాబాద్ లో జరుగుతున్నాయి. ఈ మహాసభలలో భూ పోరాటాలు చేయుటకు తీర్మానాలు చేయబోతున్నరు.మహాసభల అనంతరం వెంటనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలను గూడు కోసం గట్టి భూ పోరాటాలకు శ్రీకారం చుడతామని రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. కే వెంకట స్వామి. తుపాకుల రాములు కే సుధాకర్, సురేష్ ముదిరాజ్, కే కాసిం, బి నారాయణ, చంద్రమ్మ, ఎస్ కొండలయ్య, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి కుంగిపోవటానికి గత పాలకుల నిర్లక్ష్యమే.

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.
- కాగ్న నది పై కుంగిపోయిన బ్రిడ్జి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.



లోకల్ గైడ్/ తాండూర్: కాగ్న నది పైన నిర్మించిన బ్రిడ్జి కుంగిపోవడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమంటూ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆరోపించారు.ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ధ్వంసమైన బ్రిడ్జిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ఏ బ్రిడ్జి అయినా, ఏ ప్రాజెక్ట్ అయినా వారి కళ్ళ ముందే కుంగిపోవడం వాళ్ళ పనితననికీ నిదర్శనమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వ్యాఖ్యానించారు.తాండూర్ నియోజకవర్గలో కాగ్న నదిపై నిర్మించిన ప్రధాన బ్రిడ్జి కేవలం మూడు సంవత్సరాలోపే కుంగిపోవడం అనేది గత పాలకులకు ప్రజలపై కాదు కమీషన్లపై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని దుయ్యబట్టారు.త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పై పూర్తి విచారణ చేసి ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లికి ఘనంగా బోనాలు

## పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు

పల్లకి మోసి, బోనమెత్తిన కొత్వాల

వివిధ దేవాలయాల నుండి అమ్మవారికి చీరె - సారె



పాల్వంచ(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):పాత పాల్వంచ గడియకట్ట లోని పేరొందిన మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ మాసము మొదటి ఆదివారం బోనాలు ఘనంగా జరిపారు. ఆదివారం ఉదయం నుండే ఆలయ పూజారి పురాణం పవన్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలా దేవి దంపతులు పూజలు చేశారు.పాత పాల్వంచ దేవాలయాల నుండి



అమ్మవారికి చీరె - సారెమైసమ్మ తల్లి బోనాలు సందర్భంగా పాతపాల్వంచలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, షిర్డీ సాయి బాబా దేవాలయాల నుండి పూజారులు కందాల ఆనంద కుమారాచార్యులు, దినకరశాస్త్రి, సతీష్ కుమార్ల ఆధ్వర్యంలో అమ్మ వారికి చీరె - సారె సమర్పించారు. పల్లకి మోసి బోనమెత్తిన కొత్వాల శ్రావణమాసపుబోనాల సందర్భంగా పాత పాల్వంచ మహిళలతో కలిసి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అమ్మవారి పల్లకి మోసారు. బోనమెత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ క్రాంతి మురారి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, గడదాసి వెంకటేష్, ముత్యాల కోటేశ్వరరావు, అగ్నిమండల భాస్కర్, బర్ల పాపారావు, గుగులోత్ మంగ్యానాయక్, పాశం నాసరయ్య, బొందిల శేషగిరి రావు, ఎనగందుల సాంబయ్య, కిలారి భవానీశంకర్, బట్టు లింగయ్య, నర్శిరెడ్డి, శంకర్ రెడ్డి, మణికంఠ, భాగం రాంబాయమ్మ, లక్ష్మణ్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, చిన్నపండు తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనల ఫలితాలు సగటు మానవుడి ప్రగతికే డాక్టర్ అశోక్ పరికిపండ్ల



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా రామేశ్వరం నుంచి రాచబాట లో రాష్ట్రపతి గా ఎదిగిన మహనీయుడు అబ్దుల్ కలాం అని, మనం చేసే పరిశోధనల ఫలితాలు సగటు మానవుడి ప్రగతికి ఉపయోగపడాలని ఆకాంక్షించిన గొప్ప మేధావి అని ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ , రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం రోజు కాజీపేట బాలవికాస ట్రైనింగ్ సెంటర్లో మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా, భారతరత్నఅబ్దుల్ కలాం 10వ వర్ధంతిని పురస్కరించుకొని లీడ్ ఫౌండేషన్ గ్లోబల్ ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్ర , లిబర్టీ ఫౌండేషన్ ల సహకారంతో "నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ". అనే అంశంపై డాక్టర్ అశోక్ అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో వివిధ రంగాల మేధావులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వక్తలు బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ అన్వేష్,వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ రావు, జన విజ్ఞాన వేదిక లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ విక లాంగుల కోసం రూపొందించిన కాలిపర్స్ ,తక్కువ ఖర్చుతో తయారుచేసిన గుండెకు వేసే స్టంట్లు వారి పరిశోధనలు సగటు మానవుని కి ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. ఈరోజు రాకెట్ ప్రయోగాల లో భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన ఘనత డాక్టర్ అబ్దుల్ కలాం దేనని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా లోని విభజిత ఆరు జిల్లాలలో వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సామాజిక సేవకులు 18 మందికి "వింగ్స్ ఆఫ్ ఫైర్‌బి 2025" అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీల ఉమ్మడి జిల్లాల కన్వీనర్లు వెనుగంటి శుభ డాక్టర్, ఆడెపు రాజేంద్రప్రసాద్, డాక్టర్ పిట్ట సత్యం, కుసుమ కృష్ణమోహన్, మమత, వారణాసి మోహన్, ముంజాల బిక్షపతి లతో పాటు వివిధ రంగాల ప్రతినిధులు విశ్రాంత అటవీ జిల్లా అధికారి కాజీపేట పురుషోత్తం, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ చిలుక మారి గోపీనాథ్, డాక్టర్ మాలోతు రవీంద్ర నాయక్ చౌకీదారు, డాక్టర్ తాళ్ల సమ్మయ్య, డాక్టర్ దర్శిని,అన్నం ఫౌండేషన్ శ్రీనివాస్, సైకాలజిస్ట్ నోములవెంకట్,ఎన్ ఎఫ్ హెచ్ సి ఫౌండేషన్ జాటోతు జయకృష్ణ, అవయవదాతల సంఘం శ్రవణ్ కుమార్, రోటరీ క్లబ్ శ్రీనివాసరావు, బీసీ స్టడీ సర్కిల్ విశ్రాంత ఆచార్యులు విజయకుమార్, లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాల విద్యార్థిని విద్యార్థులు, ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డా:అశోక్, సెల్ నెంబర్,9989310141......

# ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పేకాట స్థావరంపై దాడి చేసి 7గురిని అరెస్ట్ చేసి,38వేల150 నగదు,6 సెల్ ఫోన్లు,2ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో పట్టణంలోని శాంతినగర్ కాలనీలో శివ అనే వ్యక్తి ఇంట్లో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు తెలిపారు.ఈ దాడిలో కట్టా దుర్గారావు,దాసరి నర్సయ్య,పుడమ శివ,గరిక కుమార్,మేకల రాజశేఖర్,కట్టా రమణ,తన్నీరు రవి లను అరెస్టు చేసి,పేకాట ఆడేందుకు కమిషన్ తీసుకొని ఇంట్లో అనుమతులు ఇచ్చిన శివ పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.పేకాటరాయలను అరెస్టు చేసిన ఎఎస్ఐ మిలింద్ కుమార్,కానిస్టేబుళ్ళు శ్రీనివాస్,రాకేష్,విశ్వనాథ్,కృష్ణ, చైతన్య లను మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి అభినందించారు.

# ఘనంగా వర్షశ్రీ పెట్రోల్ బంక్ ప్రారంభం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హన్మకొండ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ నిపూర్ నగర్ తండాకు వెళ్లే మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన వర్షశ్రీ ఫిల్లింగ్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ బంక్ ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గౌరవ




వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు ని బంక్ యాజమాన్యం వారు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు...అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి బంక్ యాజమాన్యం భూక్య రాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బంక్ మేనేజర్ సారంగపాణి,యాజమాన్యం, బంధువులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా వారాహి టిఫిన్ సెంటర్ ప్రారంభం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):గ్రేటర్ వరంగల్ హనుమకొండ 5వ డివిజన్లో కేయుసి రోడ్ ఎస్.బి.ఐ బ్యాంక్ ఎదురుగా నూతనంగా నిర్వాహకులు అభిలాష్,శ్రీకాంత్ ఏర్పాటు చేసిన నూతన వారాహి టిఫిన్ సెంటర్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఆదివారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులలు నాణ్యమైన టిఫిన్స్ అందించి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం నిర్వాహకులు అభిలాష్,శ్రీకాంత్ లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ,ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి,అనిత,రాణి,సురేందర్,సురేష్,శ్రావణ్ కుమార్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా సాబీర్ పాషా 3వ సారి ఏకగ్రీవ ఎన్నిక




భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కే సాబీర్ షాషా ఎన్నికయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ (మియాజానీ నగర్) లో రెండవ రోజు ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్ష్యంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మహాసభలో సిపిఐ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకున్నారు. 79 మంది కౌన్సిల్ సభ్యులు, 27 మంది కార్యవర్గ సభ్యులు మరో ముగ్గురు ఆహ్వానితులుగా 30 మందితో కార్యవర్గం మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి విద్యార్థి,కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించిన పాషా మూడో సారి జిల్లా కార్యదర్శిగా ఎంపికకావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నారు.1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సం. పాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపీ రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 లో కొత్తగూడెం పెట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009-2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా పని చేశారు.2017లో కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పాల్వంచలో జరిగిన జిల్లా మహాసభల్లో తొలిసారి ఎంపికయ్యారు. రెండో సారి మణుగూరు మహాసభల్లో, అశ్వారావుపేటలో జరిగిన 3వ జిల్లా మహాసభలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఏ సోషయాలజీ చదువుకున్న పాషా మొదటి నుండి వామపక్ష భావాజాలంతో ఉండే వారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు శాసన సభ్యునిగా విజయం సాధించడానికి కీలకపాత్ర పోషించారు. జిల్లాలో మంచి పట్టున్న నాయుకుడు కావడంతో మూడో సారి కూడా ఆయనకే పట్టం కట్టారు. ఇందులో భాగంగా పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

# పారిశుద్ధ్యం కరువు , పందుల స్వైర విహారం...

## . డ్రైనేజీ క్లీనింగ్, ఇంటిపన్ను రసీదులకు మాత్రమే పరిమితమయినదని స్థానికులు వాపోతున్నారు.



లోకల్ గైడ్ తెలంగాణ (మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి) : కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీ (నరేందర్ రెడ్డి కాలనీ) లో డ్రైనేజీ వ్యవస్థ లేక పారిశుధ్య పనులు జరుపక దోమల బెడదతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున కాలనీవాసులు ఆందోళన పడుతున్నారు, కనీసం బ్లీచింగ్ పౌడర్, మస్కిటో ఫాగింగ్ స్ప్రే అయిన చేపట్టాలని కోరుకొంటున్నారు..నేటి ప్రభుత్వ సలహాదారుల చేతుల మీదుగా,నాడు ఇళ్ల పట్టాలు పంచిన కాలనీ దుస్థితి,వారి వరకు చేరి,వారి హయాంలోనైనా మారుతుందేమో వేచి చూడాలి..

## విద్య వ్యవస్థ పై ఎందుకు చిన్న చూపు ..? గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌కు కారణం ఎవరు..?

ప్రభుత్వ నిర్లక్ష్యంపై

ఏఐఎస్ఎఫ్ నేత ఆకాష్ నాయక్ ఆగ్రహం

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి.

పునర వృత్తం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )నాగర్‌కర్నూల్ జిల్లాలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశ్రమ పాఠశాలలో అర్ధరాత్రి అకస్మాత్తుగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మొదట 70 మందిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ఉదయం మరో 35 మందిని ఆసుపత్రికి చేర్చారు. మొత్తంగా 105 మందికిపైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో బాధపడుతున్నట్లు సమాచారం.ఈ ఘటనపై స్పందించిన అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.పేద విద్యార్థులపై చిన్నచూపు ఎందుకు? ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇవన్నీ జరుగుతున్నాయా? నాణ్యతలేని సరుకుల వల్లే ఫుడ్ పాయిజన్ వస్తోందా? అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గతంలోనూ పలు గురుకులాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేస్తూ..."ప్రభుత్వం ఒక్కసారి కూడా తగిన చర్యలు తీసుకోలేదు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ, బాధ్యులైన సిబ్బందిని కాపాడడమే పనిగా పెట్టుకుంది" అని తీవ్రస్థాయిలో విమర్శించారు.గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు అందరూ పేద, మధ్యతరగతి కుటుంబాలవారే. ఇంటి ఆర్థిక పరిస్థితుల వల్ల ప్రభుత్వ పాఠశాలలే వారికి ఒకే మార్గం. అలాంటి వారి ఆరోగ్యంతో, భవిష్యత్తుతో ప్రభుత్వమెలా ఆటలాడుతుంది? అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి...బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం కల్పించాలని,నాణ్యత ప్రమాణాలతో మౌలిక తదితర భోజన వసతులను కల్పించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి.అన్ని విద్యా సంస్థలలో పునరావలోకనం చేసి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా కోలుకునేంతవరకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని ఆకాష్ నాయక్ పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే తగిన గుణ పాఠం చెప్తామని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ హెచ్చరించారు.

## లక్ష్యంతో చదివితే విజయం సొంతం అవుతుంది.. ఐక్యంగా ఉంటే అన్ని రంగాలలో గెలుపు సాధిస్తారు..

ఎమ్మెల్యే విజయ రమణారావు



పెద్దపల్లి .జూలై,27- లోకల్ గైడ్: పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పురస్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 550 మార్కులు పొందిన 35 మంది విద్యార్థులను కమిటీ సభ్యులతో కలిసి సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు..ముందుగా జ్యోతి ప్రజ్వాలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించింది...తదుపరి పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ కుల బాంధవుల విద్యార్థులను ప్రోత్సహించాలని లక్ష్యంతో అండగా నిలిచి వారిని ఘనంగా సన్మానిస్తూ నగదు పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. జిల్లాలో ఉన్న పద్మశాలిలందరూ ఐక్యంగా ఉండేవిధంగా తోడ్పడుతానని రానున్న రోజుల్లో రెండు సంఘాలను ఏకం చేసి ఏకతాటిపైకి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేలా సహకరించాలని జిల్లా కమిటీ కోరగా కుల బలంతో పాటు ప్రజాసేవ చేసే తత్వం ఉండాలని ఇతర కులాలను కలుపుకు పోతూ ఐక్యంగా ఉంటే విజయం తథ్య మవుతుందని ప్రతి ఒక్క వ్యక్తి సేవ చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘానికి స్థలం కేటాయించాలని కమిటీ సభ్యులు కోరగా త్వరలో జిల్లా సంఘంకు స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు..

## రాష్టంలో ఎంతోమందికి ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు అందడం ఆనందకరంగా ఉంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల

ఆత్మ గౌరవాన్ని కాపాడే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్) సూర్యాపేట నియోజకవర్గంలో కలెక్టర్ ఆఫీసులో నిర్వహించిన రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ"ఈరోజు రాష్ట్రంలో ఎంతో మందికి ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు అందటం ఆనందకరమైన విషయం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు పేదల ఆత్మగౌరవాన్ని కాపాడే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఇది కేవలం కార్డు పంపిణీ కార్యక్రమం మాత్రమే కాకుండా,




ఒక పెద్ద సామాజిక మార్పు ప్రారంభం" అని తెలిపారు.రేషన్ కార్డులు కేవలం రేషన్ పొందటానికి మాత్రమే కాకుండా, అనేక ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందటానికి కీలకమైన ఆధారంగా పనిచేస్తాయన్నారు. గత ప్రభుత్వాల్లో రేషన్ కార్డు లో పేరు రాక, ఫార్మ్ ప్రాసెసింగ్, లోపాలు అనే ఎన్నో కారణాలతో ఎంతో మంది తగిన న్యాయం పొందలేకపోయారని గుర్తు చేశారు.ఇప్పుడు రెవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికిందన్నారు. ఒక్కొక్క మండలానికి వేలల్లో కొత్త కార్డులు మంజూరవడమంటే ఇది ప్రజల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధను ప్రతిబింబించేదన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి బరిలో ఉంటాం.

బీజేపీ తిప్పర్తి మండల ఎన్నికల ప్రభారి. రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ .





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు తిప్పర్తి మండల ఎన్నికల ప్రభారి రామరాజు యాదవ్ కోరారు. ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు వంగూరు రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు బీజేపీ రాష్ట్ర నాయకులు,తిప్పర్తి మండల ఎన్నికల ప్రభారి పిల్లి రామరాజు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా వెల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూమండలంలో రేపు జరగబోయే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుంచి ప్రతి ఒక్క ఎంపీటీసీకి జడ్పిటిసిగా పోటీ చేయడానికి భారతీయ జనతా పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని , వారికి అన్ని రకాలుగా అండదండగా ఉంటానని అన్నారు. ప్రతి ఒక్కరూ పోటీలో ఉండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కార్యకర్తలను సూచించడం జరిగింది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు.స్థానిక మంత్రి రోడ్ల మంత్రిగా ఉండికూడా తమ నియోజకవర్గంలోని గ్రామాల్లలో రోడ్లు వేయాలి పరిస్థితి అన్నారు,అదేవిధంగా నేడు భారతీయ జనతా పార్టీ ర్యాలీ కోసం పర్మిషన్ ఉండగా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో



పోలీస్ లు ర్యాలీకి ఇబ్బంది కలిగించారన్నారు.మేము పెట్టుకున్న సౌండ్ బాక్సుని దూరంగా తీసుకెళ్లి మమ్మల్ని ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు.ఇలాంటి ఇబ్బందులు ఎన్ని పెట్టిన భారతీయ జనతా పార్టీని ఏమీ చేయలేరని రేపు జరగబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాయమని, అప్పుడే అధికార పార్టీలో బెదురు పుట్టి ఈ విధంగా ఇబ్బంది పెట్టడం జరిగింది అన్నారు. ఇలాంటి అధికార పార్టీ నీచ రాజకీయాలకు బుద్ధి వచ్చేలా హైవేపై భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేయడం జరిగింది .పోలీసులు నల్గొండ డిఎస్పి బెదిరించిన , బెదరకుండా బీజేపీ కార్యకర్తలు యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి ఎదురు ఉండి సౌండ్ బాక్స్ వచ్చేదాకా ధర్నా చేసి మేము అనుకున్నది సాధించుకోవడం జరిగింది అన్నారు. ఈ యొక్క సభని కూడా విజయవంతం చేసుకోవడం జరిగింది అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ పల్లె ప్రకాష్ మండల ప్రధాన కార్యదర్శులు నకిరికంటి మహేష్ ధర్నా పోయిన గంగాధర్ సుంకరబోయిన యాదగిరి మాజీ మండల ప్రధాన కార్యదర్శి పగిడోజు బ్రహ్మచారి వడ్డే శ్రీనివాసరెడ్డి దాసరి నాగరాజ్ తంగెళ్ల సాయికిరణ్ రెడ్డి మండల కోశాధికారి గంటకంపు నాగరాజు వల్లెం మాధవరెడ్డి ఎల్లంల శ్రీనివాస్ రెడ్డి కుపాకుల దాసు బీజేవైఎం మండల అధ్యక్షులు దేశాలు శివశంకర్ మర్రి రామకృష్ణ గుండు శ్రీకాంత్ పాప కంటి సతీష్ బత్తిని మహేష్ మైనం మల్లయ్య పేరం జోగేందర్ మామిడి నాగరాజు మామిడి సందీప్ మేడపైన లింగస్వామి పాపసాని శివ చంద్రు శివ తదితరులు పాల్గొన్నారు..

## కడియాల కుంట తండాలో ఘనంగా బోనాల ఉత్సవాలు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల పరిధిలోని కడియాలకుంట తండాలో ఈరోజు బోనాల పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తాండకు చెందిన గిరిజన మహిళలు తమ యొక్క బంజారా డ్రస్సులతో బోనాలు ఎత్తుకొని బంజారా డాన్సతో పాటలు పాడుకుంటూ సేవాలాల్ ,మేరామా యాడి గుడి వరకు వెళ్లారు. అనంతరం సేవాలాల్ బాపుకి భోగ్ బండారు సమర్పించిన అనంతరం మేరామా యాడికి బోనాలు సమర్పించారు. తండ ప్రజలను సుఖసంతోషాలతో తోపాటు పాడిపంటల్లో తమకు తోడు నీడై ఉండాలని ఆ దేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ మాజీ డిప్యూటీ సర్పంచ్ రెడ్యానాయక్ మాజీ వార్డ్ నెంబర్ తవ్ సింగ్, పీర్య నాయక్, సేవ్యా నాయక్, రాంచందర్ నాయక్, శంకర్ నాయక్, మోహన్ నాయక్, రెడ్యా నాయక్, రాజు, రమేష్, శ్రీను గ్రామ పెద్దలు యువకులు మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చేయాలని డిప్యూటీ సీఎంకు సేవాలాల్ సేన వినతి పత్రం

రెండు లక్షల రూపాయలు పై

బడి అప్పు ఉన్న వారికి రుణమాఫీ చేయాల

భద్రాద్రి జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్



భద్రాద్రి కొత్తగూడెం (లోకల్ గైడ్ గైడ్ ప్రతినిధి): సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న రైతు సమస్యలపై అదేవిధంగా గిరిజన సమస్యలపై వినతి పత్రాన్ని అందించరు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు నేడు పుట్టేడు కష్టాలతో, ఆర్థిక భారంతో,నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు అని ప్రజా ప్రభుత్వం(కాంగ్రెస్ ప్రభుత్వం)ఎన్నికల ముందు రైతులకు అనేక రకరకాల హామీలతో వరాల వర్షం కురిపించింది.రైతు రుణమాఫీ,రైతు భరోసా పంటలకు గిట్టుబాటు ధర చేస్తామని భరోసా ఇచ్చారు.కానీ పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ జరగలేదు.అనేకమంది రైతులు కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ప్రభుత్వం వైపు ఎదురుచూస్తున్నారు. అప్పుల ఊబిలో రైతులు నానాటికి మునిగిపోతున్నారు.ప్రభుత్వం నుంచి అందే రుణమాఫీ గాని అందక రాష్ట్రంలో రైతులు బలవంతంగా ఆత్మహత్యలకు పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారు.కావున ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం బ్యాంకు యందు రైతు యొక్క అప్పుతో సంబంధం లేకుండా అందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని తమరికి విజ్ఞప్తి చేస్తూ ఈ క్రింది ప్రధాన డిమాండ్ లను కూడా పరిష్కరించాలని కోరుతూ షెడ్యూల్ ఏరియా గిరిజనుల హక్కులను ప్రజా ప్రభుత్వం పరిరక్షించాలి.గిరిజనులకు ఆక్సిజన్ లాంటి జీఓ నంబర్ 3కి బదులు కొత్త జీఓ ఇచ్చి చట్ట బద్ధత కల్పించాలి.జిల్లా జనాభా ప్రాతిపదికన గిరిజన రిజర్వేషన్లు అమలు చేయండి.సీతారామ ప్రాజెక్టు నీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి ఎకరానికి నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లాంటి జిల్లాలలో ప్రభుత్వ క్యాన్సర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ జిల్లాలలో ఎక్కడ లేనన్ని ఫాక్టరీలు ఉండడం వలన క్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, కిషన్ నాయక్, పవన్ కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరు లేరని రెండిళ్ళను గుర్తించి చోరికి పాల్పడ్డ దొంగలు...పది తులాల బంగారు ఆభరణాలు పది తులాల వెండి ఆభరణాలు ఇతర సామాగ్రితో పరారీ.. ఘటన స్థలాన్ని పరిశీలించిన బాల్కొండఎస్సైలేందర్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) ఇంట్లో ఎవరు లేకపోవడాన్ని గమనించిన దుండగులు రెండిళ్లలో దోపిడీకి పాల్పడ్డారు..ఏకంగా పది తులాల బంగారు ఆభరణాలు,పది తులాల వెండి ఆభరణాలు,



నగదుతో పాటు టీవీ సైతం తీసుకొని పరారయ్యారు...పూర్తి సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి..బాల్కొండ మండల కేంద్రంలో శనివారం రాత్రి రెండు ఇండ్లలో దుండగులు చోరీకి పాల్పడ్డారు.. బాధితులు, స్థానికుల కథనం ప్రకారం రాము అనే వ్యక్తి ఇంట్లో ఎవరు లేకపోవడంతో గుర్తు తెలియని దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లో దోపిడీకి పాల్పడ్డారు. సుమారు పది తులాల బంగారు ఆభరణాలు,పది తులాల వెండి ఆభరణాలతో పాటు టీవీ సైతం ఎత్తుకొని పరారయ్యారు...ఇదిలా వుండగా నర్సాగౌడ్ ఇంట్లో కూడా చొరబడి అందిన వస్తువులు ఎత్తుకుపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ శైలేందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని క్లూస్ సేకరించి దర్యాప్తు చేస్తున్నారు..

## పథకాల అమలుపై సమీక్ష పాల్వంచలో మంత్రుల సమావేశం




లోకల్ గైడ్ /ఖమ్మం: పాల్వంచ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై ఆదివారం పాల్వంచలోని ఐడిఓసి భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.సమావేశంలో జిల్లాలో కురుస్తున్న వర్షాల పరిస్థితి, ముంపు ప్రాంతాల్లో తలెత్తుతున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, రైతులకు ఎరువుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, అభివృద్ధి పనుల నాణ్యత, రేషన్ కార్డుల పంపిణీ, వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై సమగ్రంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... గతేడాది మాదిరిగా ముంపు పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక నివాస శిబిరాలను సిద్ధం చేయాలని సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య శాఖ ముందుగానే సన్నద్ధంగా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాలు, వైద్య సిబ్బంది, అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువుల్లో పూర్తి కావాలని, రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని మంత్రి అన్నారు. ప్రజల జీవితాల్లో సంక్షేమ పథకాల ప్రభావం స్పష్టంగా కనిపించేలా చూడాలని, అధికారులు ఫీల్డ్‌లో ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గమనించి తక్షణ స్పందన ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అభివృద్ధి అనేది కేవలం కాగితాల మీద కాకుండా కంటికి కనిపించేలా ఉండాలన్నారు. ప్రతి కుటుంబం భద్రతగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు.

## అబ్దుల్ కలాం స్ఫూర్తిదాయక నాయకుడు



లోకల్ గైడ్/ ఖమ్మం:మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఖమ్మం ముస్తఫా నగర్ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్,తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన ఉపన్యాసాలతో, ఆచరణతో, కలలతో యువతలో ఆశావాదాన్ని రేకెత్తించిన కలాం స్ఫూర్తిదాయక నాయకుడు అని కొనియాడారు. ప్రతి యువకుడూ కలాం కలలు నెరవేర్చే దిశగా అడుగులు వేయాలన్నారు. ఆయన సేవలను స్మరించుకున్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గౌస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫరీద్, సయ్యద్. మీరాజ్, షేక్.యాకుబ్,మహమ్మద్,వాసిం, ఎస్.కె.రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## త్రీ టౌన్ ప్రాంతం నుండి ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన రజకులు



లోకల్ గైడ్ /ఖమ్మం : ఆదివారం శ్రావణమాసం ముత్యాలమ్మ కి మొదటివారం రజకులు బోనాలు చెల్లించాలని ఆనవాయితీ మొదటి నుంచి పురాతన నుంచి వస్తుంది . దీనిలో భాగంగా ఖమ్మంలో రజకులు మాత్రమే ముందుగా పెట్టాలని ఉంది కాబట్టి ముత్యాలమ్మని రంగ రంగ వైభవంగా బోనాలు చెల్లించారు . ఈ కార్యక్రమంలో మూడవ పట్టణం నుండి బాతరాజుకనకయ్య , సరిత అశ్విని , గంగి సిరితరాములు , శోభన్ , అశ్విని , ధనలక్ష్మి , భవాని , ప్రసాద్ , ఉపేందర్ , వెంకటేష్ , కార్తికేయ , హారిక తదితరులు పాల్గొన్నారు .

## భారీ వర్షాల నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పోలీస్ కమిషనర్ వెల్లడి...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వర్షాలు పడుతున్న నేపద్యంలో నీటి నిల్వలు లోతట్టు ప్రాంతాలలో వరద ముప్పు ఏర్పడే అవకాశంఉంది. చెరువుల క్రింది భాగంలోమత్తడి వస్తుంది, కావున అటువైపు వెళ్లకుండా దూరంగా ఉండాలి.అందువలన ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలి. అత్యవసరమయితే తప్ప బయటకు వెళ్ళకుండా ఉండాలి. విద్యుత్ తీగలు తెగినచోట దూరంగా ఉండాలి. తమ పిల్లలను ఒంటరిగా మరియు స్నేహితులతో ఈతకు పంపవద్దని, పిల్లల గురించి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, కంటికి రెప్పలా చూసుకోవలసిన భాద్యత తల్లిదండ్రులపైనే ఉందని, ఏదైనా ప్రమాదం జరగకముందు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని తెలిపారు.. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి, పిల్లలకు నీటి లోతు తెలియక అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందని తెలిపారు, రోడ్డు పై చెట్లు విరిగి పడిపోవడం జరుగుతుంది. ప్రతీ ఒక్కరు వేళ్లే మార్గాంలో అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మేట్ దరించాలని, ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వారు తమ పరిధిలోని సంబందిత పోలీస్ వారికి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల కోసం నిర్విరామంగా కృషి చేయడానికి పోలీస్ సిబ్బంది ఎల్లవేళల సిద్దంగా ఉందని తెలిపారు.

## గంగమ్మ వాగు వద్ద అప్రోచ్ రోడ్



కామారెడ్డి,**(లోకల్ గైడ్):** రామారెడ్డి మండల కేంద్రంలోనిగంగమ్మ వాగు వద్ద వాహనాల రాకపోకలకై తాత్కాలికంగా అప్రోచ్ రోడ్ ను ఏర్పాటు చేశారు . శుక్ర ,శనివారాల్లో రెండు రోజులు కురిసిన భారీ వర్షానికి గంగమ్మ వాగులో శనివారం నీటి ప్రవాహం పెరిగిన విషయం విదితమే . నీటి ప్రవాహం ప్రమాదకరంగా పెరగడంతో ఆర్ %డ% బి శాఖ అధికారులు వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారిని రెండు రోజుల పాటు తాత్కాలికంగా మూసివేశారు. దీంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గంగమ్మ వాగు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. నూతనంగా నిర్మించిన వంతెనకు వెంటనే అప్రోచ్ రోడ్లు నిర్మించాలంటూ ఆర్ బి అధికారులను ఆదేశించారు.



దీంతో అధికార యంత్రాంగం శీఘ్రముగా స్పందించి వెంటనే అప్రోచ్ రోడ్ నిర్మాణం పనులు పూర్తిచేశారు .ఇక ఈ సమస్య పరిష్కారానికి సంబంధించి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి కూడా సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసారు. ప్రస్తుతం ఆ మార్గం గుండా వాహనాలు కొత్త వంతెన మీదుగా సురక్షితంగా రాకపోకలు కొనసాగుతున్నాయి.ప్రభుత్వ యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధుల చొరవతో ఆర్ బి అధికారులు తక్షణ స్పందన సాధ్యమవడంతో అప్రోచ్ రోడ్ ఏర్పాటు చేసినందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాధితులకు భరోసా.

### - ఘటన స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ సిబ్బంది.

### - లోకల్ గైడ్ వార్తకు స్పందన.





లోకల్ గైడ్ తెలంగాణ
www.localguidenews.com
Page 8 - 20 Jul 2025

భారీ వర్షానికి కుప్పకూలిన ఇల్లు.

- ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న బాధితులు.
- మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఘటన.

లోకల్ గైడ్/ తాండూర్: శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఓ ఇల్లు కుప్పకూలి ఘటన పెద్దేముల్ మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన కథనం ప్రకారం... పెద్దేముల్ గ్రామానికి చెందిన తలారి రామచంద్రి (ఇంటెంట) కుమారుడు వెంకటయ్య ఇల్లు, భారీ వర్షం కురవడంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో నేలకొరిగింది. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు భయంతో బయటికి పరుగులు తీసినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి ప్రాణనాష్టం జరగకపోవడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితుడు వెంకటయ్య మాట్లాడుతూ.... భారీ వర్షానికి ఇల్లు కూలడంతో ఇప్పుడు మాకు ఉండటానికి వేరే ఇల్లు లేదు. చిన్నపిల్లలు చదువుతున్నారు. ఇప్పటికే వర్షాకాలం మొదలైంది.మళ్ళీ వర్షం పడితే ఇల్లు పూర్తిగా కూలే ప్రమాదం పొంచి ఉంది.ప్రస్తుతం ఉన్న ఇల్లు కూలడంతో మాకు ఉండదానికి చాలా ఇబ్బంది ఉంది. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి, తమకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అధికారులను కోరారు.

లోకల్ గైడ్/తాండూర్:ఈనెల 20న భారీ వర్షాలకు కుప్పకూలిన ఇల్లు అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. ఈ క్రమంలో బాధిత కుటుంబాన్ని సందర్శించి, ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో బాధితులకు పునరావాసం కల్పించాలని పంచాయతీ కార్యదర్శి లాలప్పను ఆదేశించినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సైమన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి లాలప్ప మాట్లాడుతూ.. బాధితులకు ఎలాంటి ప్రమాదం లేకుండా, పంచాయతీ భవనంలో నివాసం కల్పిస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి రెండో విడతలో బాధితుడు వెంకటయ్యకు ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని భరోసానిచ్చారు.

## చెత్త చెదారం పేరుకపోయిన మోరి..

## డ్రైనేజీ సమస్య తీరేది ఎలాగో..?

### ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలు..



మల్కాజిగిరి, లోకల్ గైడ్: జూలై 27, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జెకె కాలనీలో నాలాపై పడవేసిన రామ్స్ చెత్త చెదారంతో నాలా నిండిపోవడంతో నీరు పోక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ కాలనీలో ఎటుచూసినా డ్రైనేజీ కాలువపైనే చెత్త చెదారం గుట్టలు గుట్టలుగా దర్శనమిస్తుంది. దీంతో నిత్యం ప్రజలు దుర్వా సనతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత కొంత కాలంగా ఈ డ్రైనేజీని శుభ్రపరచక పోవడంతో పాటుగా డ్రైనేజీ కాలువ పైనే చెత్త చెదారం పడేసి పోవ డంతో మురికి నీటి పారుదల కు అడ్డంగా మారింది. దీంతో మురుగు నీరు ప్రవహించ కుండా కాలువల నుండి దుర్గంధం వెదజల్లుతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, తమ సిబ్బంది చేత డ్రైనేజీవ్యవస్థను శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు

## గ్రామ పాలనా అధికారులు , లైసెన్సడ్ సర్వేయర్ల పరీక్షలు ప్రశాంతము.

### జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి, నల్లగొండ ఆర్డిఓ వై అశోక్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రామ పాలనాధికారులు, లైసెన్స్ సర్వేయర్ల పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి తెలిపారు.నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించిన ఈ రెండు పరీక్షల వివరాలను పర్యవేక్షించడం జరిగిందని, లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష కు 378



మంది హాజరు కావలసి ఉండగా, 300 మంది హాజరయ్యారని, 78 మంది గైరాజరైనట్లు తెలిపారు. గ్రామ పాలనా అధికారుల పరీక్షకు 129 మందికి గాను 110 మంది హాజరుకాగా, 19 మంది గైర్హాజరయ్యారని ,పరీక్షల సందర్భంగా ఏలాంటి సంఘటన చోటు చేసుకోలేదని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు.

## బిసి కళాకారులు తరలిరావాలి:

## తెలంగాణ ఉద్యమకారులు, గాయకులు దరువు అంజన్న




జనగామ జిల్లా,లోకల్ గైడ్ ప్రతినిధి):-ఈనెల 28న హైదరాబాద్ జరుగుతున్న బిసి కళాకారుల ఆత్మీయ కలయికకు జనగామ నుండి బిసి కళాకారులు తరలిరావాలని ఓయు జెఏసి చైర్మన్, తెలంగాణ ఉద్యమకారులు, గాయకులు దరువు అంజన్న అన్నారు.ఆదివారం జనగామలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజన్న మాట్లాడుతూ బిసి కళాకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రస్థాయి ఆత్మీయ కలయిక ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. సోమవారం హైద్రాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 11గంటలకు సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పలు విషయాలపై నిర్ణయాలు, భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని, అలాగే రాష్ట్ర కమిటి ఎన్నిక జరుగుతుందని అన్నారు. జనగామ జిల్లా నుండి బిసి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దరువు అంజన్న కోరారు. ఈ సమావేశంలో కళాకారులు మోహన్ బైరాగి, వి.వెంకటాచారి, జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి,పెట్లోజు సోమేశ్వరాచారి, చిలుమోజు సాయికిరణ్,లగిశెట్టి ప్రభాకర్, గడ్డం మనోజ్ కుమార్, డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అబ్దుల్ కలామ్ ఆజాద్ గారి ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, యట నరసింహ



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) భారత క్షిపణి,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ ఆజాద్ గారి వర్ధంతి సందర్భంగా కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం గారి దేశానికి చేసిన సెవలను గుర్తు చేసుకుంటూ వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమనగల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మాట్లాడుతూ, కడుపేద కుటుంబంలో పుట్టి అనేక బాధలను అనుభవించి దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తగా పని చేయడమే కాకుండా దేశంలోనే అత్యంత ముఖ్యమైన పదవి అయిన రాష్ట్రపతి పదవిని అలంకరించిన గొప్ప దార్శనికుడు కలామ్ గారు అని అన్నారు. దేశానికే ఖ్యాతి గడించిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలామ్ ఆజాద్ గారని కొనియాడారు.అబ్దుల్ కలాం ఆజాద్ గారి జీవితం , దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కలామ్ గారి నినాదం కలలు కనండి ఆ కలలను సాకారం చేసుకోండి అను నినాదం స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, టౌన్ వర్కింగ్ అధ్యక్షులురామచంద్రనాయక్, మండల ఉపాధ్యక్షులు మాలే మల్లేష్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, డైరెక్టర్ నరేష్ నాయకులు జహంగీర్ అలీ, జాంగిర్ బాబా, యాదగిరి రెడ్డి, శ్రీను, అజ్గర్ అలీ, లకుపతి నాయక్, కేశవులు, సుధాకర్ గౌడ్, ఇమ్రాన్, గంజి చంద్రశేఖర్, రాజేందర్ గౌడ్, ఉపేందర్, శ్రీశైలం, యాదయ్య, ప్రవీణ్, బాలరాజ్, శ్రీకాంత్, రమేష్, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పైసా ఖర్చు లేకుండా వైద్యం అందించండి...!

- వైరారోడ్డులో రెండు ద్విచక్రవాహనాలను ఢీకొన్న కారు
- నలుగురు యువకులకు తీవ్రగాయాలు
- కాన్వాయ్ లో క్యాంపు కార్యాలయానికి వస్తు ఘటనను చూసి ఆగిన మంత్రి పొంగులేటి
- అధైర్యపడొద్దు... నేనున్నానని భరోసా
- వెంటనే కిమ్స్ ఆసుపత్రికి తరలించాలని ట్రాఫిక్ సీఐ సాంబశివరావుకు ఆదేశాలు





లోకల్ గైడ్/ ఖమ్మం : ఆపదలోనూ నేనున్నా అని మరోమారు చాటుకున్నారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి .... వైరారోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలో ఆదివారం సాయంత్రం కారు ఢీకొన్న ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలపై ప్రయాణిస్తున్న నలుగురు యువకులకు తీవ్రగాయాలు అయ్యాయి. ఇదే సమయంలో కొత్తగూడెం నియోజవకర్గ పర్యటనను ముగించుకుని ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి వస్తున్న మంత్రి పొంగులేటి ఆ ఘటనను చూసి కాన్వాయ్ ను ఆపారు. అధైర్యపడొద్దని.... నేనున్నానని ప్రమాదంలో గాయపడిన యువకులకు భరోసా ఇచ్చారు. అక్కడే ఉన్న ట్రాఫిక్ సీఐ సాంబశివరావును దగ్గరకు పిలిచి క్షతగాత్రులను త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ ద్వారా వైద్యులను ఆదేశించారు.

# గ్రామ పాలన అధికారి , లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షా సెంటర్ ను తనిఖీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:ఆదివారం గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న పరీక్షా సెంటర్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం



10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 83 మంది అభ్యర్థులకు గాను, 66 మంది హాజరయ్యారని, 17మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన పరీక్షకు 139 మంది అభ్యర్థులకు గాను 121 మంది హాజరయ్యారని, 18 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు . లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు తో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు..కలెక్టర్ గారితో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ రాజేశ్వరి, తహసీల్దార్ లక్ష్మి నారాయణ,పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ నెమత్ హాలీ తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి డివిజన్ పరిధిలోని



-మల్కాజిగిరి, జూలై 27, లోకల్ గైడ్:భరత్ నగర్ లో గల నల్ల పోచమ్మ దేవాలయం గత నెల పునర్నిర్మాణం జరిగింది. ఆ దేవాలయానికి సుంకు శ్రీనివాస్ గారు ఐరన్ షెడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టపగలే మాయం అవుతున్న మట్టి..
# యథేచ్ఛగా అక్రమ తరలింపు

మామూళ్ల మత్తులో అధికారులు. రాత్రి వేళల్లో మట్టి అక్రమ రవాణా

అధికారుల అధికారిక అనుమతులతో పంట పొలాలకు మాత్రమే వినియోగించాల్సిన చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.అక్రమ సంపాదనకు అలవాటుపడిన కొందరు అక్రమ వ్యాపారులు ప్రభుత్వ భూమిలోని మట్టినీ వదలడం లేదు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రివేళల్లో లారీల కొద్ది మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలోని యల్లసిరి గ్రామం యల్లసిరి చెరువు నుంచి పెద్దఎత్తున మట్టి దందా జరుగుతోంది. యల్లసిరి చెరువు నుంచి మట్టి తవ్వకాలు అడ్డగోలుగా జరుగుతున్నాయి. ప్రభుత్వ మట్టిని అమ్ముకుని వ్యాపారులు రూ.లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. అర్ధరాత్రి దాటిందంటే లారీల కొద్దీ మట్టి తరలిపోతోంది. ఇంత జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. మట్టి దందాలో యజమానులు అధికారుల చేతులు తడిపారని, అందుకే పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు

# వాల్మీకి జయంతి వార్షికోత్సవ సభలు జయప్రదం చేయండి:..

బివిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి...

స్థానిక సాయిబాబా గుడిలో బోయ వాల్మీకి సమితి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షత బివిఎస్ కర్నూలు జిల్లా కన్వీనర్ రాముడు అధ్యక్షత వహించగా ఈ సమావేశాన్ని ఉద్దేశించి బివిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అక్టోబర్ 7వ తేదీ శ్రీ శ్రీ ఆదికవి వాల్మీకి జయంతిని ప్రభుత్వ ప్రైవేట్ ఆఫీసుల్లో మరియు ప్రభుత్వ ప్రైవేట్ స్కూలు, కళాశాలలో వాల్మీకి జయంతి వేడుకలు జరపాలి ఈ వేడుకలకు ప్రభుత్వము నిధులు కేటాయించాలి. ప్రభుత్వం ప్రతి సంవత్సరం మాదిరిగా తూతూ మంత్రంగా జిల్లా కేంద్రాల్లో జరిపి వదిలేయకుండా ఈ సంవత్సరం గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వాల్మీకి జయంతిని పెద్ద ఎత్తున జయప్రదం చేయడం కోసం పూర్తి బాధ్యత తీసుకొని వాల్మీకి జయంతి నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓబ్లేస్,హరికృష్ణ,కుపేంద్ర పత్తికొండ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర నాయుడు, చెన్నకేశవ నాయుడు పత్తికొండ మండల అధ్యక్ష కార్యదర్శులు రవి ,వీరన్న, పత్తికొండ టౌన్ అధ్యక్షుడు రాజు, క్రిష్ణగిరి మండల కార్యదర్శి మధు సుదన్ ,మద్దిలేటి,తుగ్గలి మండల అధ్యక్షుడు వివి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరి హర పిరమిడ్ ధ్యాన మందిరంలో "ఆదివారం ఆనందం" - ఆత్మజ్ఞాన ప్రవచనం!

మం ఘనంగా జరిగింది. ఈ వారపు కార్యక్రమానికి ధర్మవరం నుండి సీనియర్ పిరమిడ్ గ్రేట్ మాస్టర్స్ శ్రీమతి సుబ్బారత్నమ్మ, కృష్ణమూర్తి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుబ్బారత్నమ్మ కృష్ణమూర్తి దంపతులు ఆత్మజ్ఞానంపై అద్భుతమైన ప్రవచనాన్ని అందించారు. మన బాహ్య శరీరంలో స్థూల శరీరం, సూక్ష్మ శరీరం, కారణ శరీరం అనే మూడు భాగాలను గురించి వివరిస్తూ, వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆనందం అనే అంతర్గత స్థితిని ఎలా పొందాలనే దానిపై లోతైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ పిరమిడ్ గ్రేట్ మాస్టర్స్ కొండన్న, గోపాల్, యశోద కూడా హాజరై, విజయవంతం కావడానికి సహకరించారు. వివిధ గ్రామాల నుండి సుమారు 70 మంది ధ్యానులు ఆదివారం ధ్యాన కార్యక్రమంలో పాల్గొని, ఆత్మజ్ఞాన ప్రవచనాన్ని శ్రద్ధగా ఆలకించారు. ధ్యానులందరికీ భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ భోజన వితరణను రామాపురం కీర్తిశేషులు కప్పల కొండప్ప పేరు మీద వారి ధర్మపత్ని కప్పల లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని శ్రీ హరి హర పిరమిడ్ ధ్యాన మందిరం తరపున నాగేంద్ర పర్యవేక్షించారు .

# సత్య సాయి వాటర్ కార్మికుల సమస్యపై మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణ స్పందన.

సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండల కేంద్రంలో గత 15 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న సత్యసాయి వాటర్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బాధ్యతతో స్పందించారు. ఈ కార్మికులు గత 9 నెలలుగా జీతాలు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రాజెక్టులో పనులు నిలిపివేస్తూ నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ

# పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్









కామారెడ్డి,లోకల్ గైడ్ : జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారులు మరియు లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు గ్రామ పాలన అధికారుల రెండో విడత ఎంపిక పరీక్ష , లైసెన్స్ సర్వేయర్ల కోసం ఎంపిక చేసి రెండు నెలల శిక్షణ అనంతరం ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేయర్లుగా శిక్షణను పొందిన అభ్యర్థులకు నిర్వహించిన పరీక్షా సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆదివారం సందర్శించారు . పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష మరియు లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు . పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించామని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు. గ్రామ పాలన అధికారుల పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించగా 109 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 81 మంది అభ్యర్థులు హాజరైనట్టు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించామని ,122 మంది అభ్యర్థులకు గాను 19 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి . విక్టర్, కామారెడ్డి ఆర్డీవో వీణ, ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో,డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఉన్నారు.

# బాబు పాలనలో మోసం గ్యారెంటీ.. పేదలు నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత వైసీపీది.

మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్.

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా మోసం మాత్రం గ్యారెంటీ అని మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సైఫుల్లా బేగ్ విమర్శించారు.నగరంలోని సాయి నగర్ లో నిర్వహించిన 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో సైఫుల్లా బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్న నిజాన్ని ప్రజలు గుర్తించాలన్నారు..హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం పాలనను నిలదీయటానికి వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆలమూరు శ్రీనివాస రెడ్డి , గౌస్ బేగ్ , మారుతీ నాయుడు , జయరాం నాయక్ , రవితేజ , పెన్నుఓబుళేసు , స్థానిక నాయకులు హుస్సేన్ పీరా , షైక్ జావీద్ , రాజు , ఖాదర్ బాషా , నారాయణ రెడ్డి , అకీబ్ , మహబూబ్ బాషా , షాల్మియా , సాదిక్ , జాకిర్ , సయ్యద్ జావీద్ , మనోజ్ , పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు పనులు ప్రైవేట్ వర్క్ కాంటాక్ట్ కి అప్పగించే పని మానుకోవాలి

సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం డిమాండ్

: తిరుపతి జిల్లా, గూడూరు..మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పనులు ప్రైవేట్ వర్క్ కాంటాక్ట్ కి అప్ప గించే పని మానుకోవాలని సి. ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు మున్సిపల్ ఫెడరేషన్ గౌరవా ధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతి జిల్లా గూడూరు లోని సి.ఐ.టి.యు కార్యాలయంలో ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి. యు అనుబంధం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశ%శీ% జిల్లా కార్యదర్శి ధారా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో ముఖ్యఅతిథిగా సి.ఐ. టి.యు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం మాట్లాడు తూ 17 రోజులు సమ్మె సంద ర్భంగా ఒప్పుకున్న అంశాలకు జీ.వో.లు ఇప్పటివరకు జారీ చేయలేదని, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సొంత మున్సిపాలిటీ అయిన నెల్లూరులో మున్సిపల్ కార్మి కుల పనులు ప్రైవేట్ వర్క్ కాంటాక్ట్ కి పని ప్రవేశ పెట్టడం అత్యంత దారుణమని వెంటనే విరమింప జేయాలని, ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డీ పల్లి చెంగయ్య మాట్లాడుతూ గత 17 రోజులు సమ్మె సంద ర్భంగా ఇంజనీరింగ్ వర్కర్స్ కు జీతాలు పెంపుకు కమిటీ వేశా రని, కాలయాపనతో తప్ప పరిష్కారానికి నోచుకోలేదని, మున్సిపల్ శాఖ మంత్రి, రాష్ట్ర నాయకులు, జులై మూడో తేదీ న మున్సిపల్ ఇంజనీరింగ్ వ ర్కర్స్ జీతాలు విషయం కోరగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఏడాది పాటు జీతాలు పెంచడానికి వీలు పడదని తెలియజేశారని, సమ్మెకు పూనుకున్న తర్వాత ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచడం జరిగిందని, ప్రభుత్వ అనుకూల సంఘాలు, అవకా శవాద సంఘాలు, విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నారని, సి.ఐ.టి.యు కార్మికులు ఒంట రిగానే పోరాటం చేసి విజయా న్ని సాధించుకోవడం జరిగింద ని ఆయన తెలియజేశారు. అ నంతరం నూతన కమిటీని ఎ న్నుకోవడం జరిగింది. గూడూ రు మున్సిపల్ సంగం గౌరవా ధ్యక్షులుగా జోగి. శివకుమార్, అధ్యక్షులుగా భూలోకం.రమే ష్, ఉపాధ్యక్షులుగా డి.మణె మ్మ,ఎం. వెంకటరమణ,జి. మణి ఆర్. ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా భూలోక మురళి, సహాయ కార్యదర్శి జి.మేరీ.ఏ. శాంతి వర్ధన్,కే.నారాయణమ్మ, కోశాధికారి సి.హెచ్.రాజేష్, 10 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య, ఉపాధ్యక్షులు అడపాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిలిచేది ఎర్ర జెండా మాత్రమే

. దోపిడీ వ్యవస్థ ఉన్నంత కాలం

కమ్యూనిస్ట్ అవసరం ఉంటుంది

. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరి నాథ్ రెడ్డి.

):తిరుపతి జిల్లా, గూడూ రు..పేదల పక్షాన నిలిచేది ఎర్ర జెండా అని , దోపిడీ వ్యవస్థ ఉన్నంత కాలం కమ్యూనిస్ట్ అవసరమని సీపీఐ రా ష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరి నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లా యీస్ భవనంలో సీపీఐ గూడూరు నియోజకవర్గం 2వ మహాసభ జరి గింది. ఈ సభకి సి.వి ఆర్ కుమార్, గుండాల రమేష్ లుఅధ్యక్షత వహిం చారు. ఈమహాసభలో ముఖ్య అతి థులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి , సీపీఐ జి ల్లా కార్యదర్శి మురళి లు పాల్గొన్నా రు. ముందుగా గూడూరు సీపీఐ నియోజ కవర్గ సమితి ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయం నుండి టవర్ క్లాక్ మీదుగా రిటైర్డ్ ఎంప్లాయీస్ భవనం వరకు ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యునతే ధ్యేయం సీపీఐ లక్ష్యం అన్నారు.వంద ఏళ్లుగా సీపీఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసి కార్మికులు , కర్షకులు , పేదల పట్ల నిలి చిందన్నారు. ప్రజల పక్షాన పో రాడేది కమ్యూనిస్ట్ లే అని పేర్కొన్నా రు.కేంద్ర ప్రభుత్వం ధరలు నియంత్రిం చడంలో పూర్తిగా విఫలమైందన్నా రు. గవర్నర్ ల వ్యవస్థతో ప్రజా స్వా మాన్ని కూనీ చేస్తున్నారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల కు కొమ్ము కాస్తూ కార్మికుల హక్కులను కాల రస్తోందన్నారు.డబుల్ ఇంజన్ సర్కా ర్ పేరిట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్ర జలను దగ చేస్తున్నాయన్నారు.స్మార్ట్ మీటర్లు పేరుతో పేదల పై విద్యుత్ భారాన్ని మోపాయన్నారు . రాష్ట్ర0 లో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో భాగంగా సూప %%ర్ సిక్స్ పథకాలు ఎక్కడ అమలు కావడం లేదన్నారు. ఇటీవల ఇచ్చిన తల్లికి వందనం పథకం అనేక షరతు లు విధించి ప్రజలకు ఇచ్చారని ఎద్దే వా చేశారు. స్కీమ్ వర్కర్స్ ను సర్వీస్ పేరిట వారికి తగిన వేతనం ఇవ్వడంలేదన్నారు. అన్ని రంగాల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నా రు. ఇకనైనా అందరూ సంఘ టిత మై హక్కుల కోసం పోరా డాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ ఏ. ఐ.టి.యూ.సి జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు చంద్ర శేఖర్ రెడ్డి , రాధకృష్ణ , సీపీఐ నియోజవర్గ కార్యదర్శి శశి కుమార్ , సీపీఐ పట్టణ కార్యదర్శ్ కాలేషా, ఏ. ఐ.టి. యూ.సి నియోజకవర్గ కార్య దర్శి నారాయణ , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకు లు సి.వి ఆర్ కుమార్ , బి. కె.ఎం.యూ నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాసా మూర్తి, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, జిల్లా నాయకులు మహేంద్ర , ఉ దయ్, మున్సిపల్ వర్కర్స్ నాయకులు రాఘవయ్య , గోపి, ఆశా వర్కర్స్ ప్రసన్న , సునీల్ , వెంకటయ్య , తది తరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట పిఎసిఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

పాయకరావుపేట పిఎసిఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్ ముఖ్య అతిథిగులుగా హాజరై కమిటీ ఛైర్మన్ దేవవరపు రాజుబాబు, డైరెక్టర్లు కూలి నానాజీ, కట్టా నూకరత్నంలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ , పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ గెడ్డం బుజ్జి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపు ప్రదీప్ (పద్దు), టౌన్ ప్రెసిడెంట్ యాళ్ల వరహాలబాబు, అరట్లకోట టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను, పాయకరావుపేట పిఎసిఎస్ సిఇఓ పినపాత్రుని నాగ భూషణం, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే సింగిల్ విండో అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవం

మండల కేంద్రంలో మందలపల్లి సింగిల్ విండో అధ్యక్షుల, ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని, సోమవారం ఉదయం 10 గంటలకు, నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఎంపీ పార్థసారథి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, డిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి తదితర పార్టీ పెద్దల సమక్షంలో అధ్యక్షులుగా మదన కుంటప్ప, డైరెక్టర్లుగా ప్రకాష్ సన్న లింగప్ప, ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయ వృత్తికి మచ్చ తేవద్దు - గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

పిఈటిని సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ ఆదేశాలు తప్పుచేసినవారికి శిక్ష తప్పదు

తిరుపతి జిల్లా,కోట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్ సి బాలికల హాస్టల్ విద్యార్థినులను శనివారం యూనిఫారం వేసుకోరాలేదన్న నెపంతో పి ఈ టి షేక్ మాభాష విచక్షణ రహితంగా కొట్టి, గుంజుళ్ళు తీయించడంతో 60 మంది బాలికలు అస్వస్థకు గురిఅయ్యారు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రాత్రి వరకు చికిత్స పొందారు. ఈ సంఘటన జిల్లాలో సంచలనం కావడంతో కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, డీఈవో,విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించారు. శనివారం రాత్రి డీఎస్పీ గీతాకుమారి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలను పరామర్శించి, వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ క్రమంలో గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆదివారం ఎస్సీ బాలికల హాస్టల్ లో అస్వస్థకు గురి అయిన పిల్లల్ని పరామర్శించారు. జరిగిన సంఘటనపై విద్యార్థినులు,ఎంఈఓ,హాస్టల్ వార్డెన్, తల్లిదండ్రుల నుంచి సంఘటన పూర్వపరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు.యూనిఫాం వేసుకో రాకపోతే మందలించాలే గాని, విచక్షణారహితంగా దండించడం ఎక్కడి సంస్కారం, ఆ హక్కు మీకు ఎవరిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొట్టడం గుంజీలు తీయించడం హేయమైన చర్యన్నారు. పాఠశాలలో జరిగిన ఈ సంఘటనను ప్రధానోపాధ్యాయురాలు,గణిత ఉపాధ్యాయుడు ఉన్నతాధికారులకు ముందస్తుగా తెలియపరచకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారాన్ని ప్రధానోపాధ్యాయులు తొక్కి పెట్టవసిన అవసరం ఏమి వచ్చింది అని ప్రశ్నించారు. ఈ సంఘటనలో విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంలో విఫలమైన ప్రధానోపాధ్యాయురాలు,గణిత ఉపాధ్యాయునిపై చర్యలు తప్పమన్నారు వీరిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్,డీఈవో చర్చించామని బాలికల తల్లిదండ్రులు ప్రజా సంఘాల ఫిర్యాదు మేరకు వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు వారిపై తీసుకుంటామన్నారు.ఎమ్మెల్యే ట్యాగ్ లేకుంటే నా స్పందన మరోలా ఉండేదని, ఈ సంఘటన కళ్ళల్లో నీళ్లు తెప్పిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.టీచర్స్ అంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి గౌరవం అని, విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దాని కోసం శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం ఇటీవల మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కూడా నిర్వహించామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే పరామర్శిస్తూ సమయం లోని,పాశం సునీల్ చొరవతో విద్యా శాఖ నుంచి వ్యాయామ ఉపాధ్యాయుని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. గతంలో పీఈటి వార్డెన్ మధ్య యూనిఫార్మ్ విషయంలో విభేదాలు పొడచుపాయన్న గుసగుసలు వినిపించాయి. భారతీయ జనతా పార్టీ నాయకులు, జనసేన నాయకులు, వైసిపి నాయకులు, మాల మహానాడు తదితర దళిత సంఘాలు నాయకులు ఈ సంఘటనపై స్పందించారు. పిఈటిపై,హెచ్ఎం పై కేసులు నమోదు చేసేంతవరకు పోరాడుతామన్నారు. ఎమ్మెల్యే వెంట గిరిజన బాలికల హాస్టల్స్ డిడి, ఎంఈఓ మస్తానయ్య, సీఐ హుస్సేన్ భాష,ఎస్సై పవన్ కుమార్, వార్డెన్, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ జైలీల్ అహ్మద్, టిడిపి సీనియర్ నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి,టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కోట మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి, నెల్లూరు మోహన్ మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ కోట మండలం మాజీ అధ్యక్షులు సారంగ రమేష్ బాబు, బిజెపి,జనసేన, వైసిపి నాయకులు ప్రజా సంఘాలు తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన గిరిజన కుటుంబానికి చేయూత అందించిన ఎమ్మెల్యే పాశిం

తిరుపతి జిల్లా, గూడూరు మండలం, విందూరు గ్రామం గిరిజన కా లనీ నందు తల్లి తండ్రులను కోల్పోయి తన సొంత తమ్ము లను, చెల్లిని పోషిస్తున్న ఏకో లు శివ అనే గిరిజన యువ కుని జీవన విధానం న్యూస్ ఛానెల్ లోఇటీవల వచ్చిన దానిపై శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ స్పందించి తన పిఎ ను పంపించి కుటుంబ పరిస్థితులను పరిశీలించి టిబి తో బాధపడుతున్న చెల్లెలను రెహబిలిటేషన్ సెంటర్ కు పం పి మెరుగైన వైద్యం చేయిస్తామ ని తెలిపారు.వారి తమ్ములను చెన్నూరు నందున్న ఎస్టి గిరి జన స్కూల్ నందు చేర్పించే విధముగా వారితో మాట్లాడా రు. వారు ఉంటున్న పూరి గుడిసె కు మరమ్మత్తులు చేసే విధముగా చేసి, ఆ కుటుంబా నికి బియ్యం అందించారు.

## ఏఐ ను పరిపాలనలో ఉపయోగించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలి




**హైదరాబాద్, :** ఎంసీఆర్హెచ్ఆర్డీ (మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ)లో శనివారం గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ కీలక సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. సమావేశానికి ఎంసీఆర్హెచ్ఆర్డీ వైస్ చైర్‌పర్సన్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్అండ్ బీ ఈఎన్‌సి జయ భారతి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఎంసీఆర్హెచ్ఆర్డీని దేశంలోనే అత్యుత్తమ శిక్షణ సంస్థగా నిలపాలని ఆకాంక్షించారు. దీనికి ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సంస్థ స్వయం సమృద్ధి సాధించి, ఆర్థికంగా పురోగమించాలని సూచించారు. పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నొక్కిచెప్పారు. దేశంలోనే మొట్టమొదట పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించిన రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అందుకు తగిన విధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి నుంచి గ్రామస్థాయి అధికారి వరకు అందరికీ సమగ్ర శిక్షణ అందించాలని సూచించారు. అంతేకాకుండా, స్వయం సహాయక సంఘాల నాయకులకు జిల్లా, మండల స్థాయిల్లో రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చి, వారు ఆర్థికంగా ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేయాలని భట్టి విక్రమార్క అన్నారు. గత పదేళ్లుగా ఎంసీఆర్హెచ్ఆర్డీపై తగినంత దృష్టి సారించలేదని పేర్కొన్న ఆయన, ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి సబ్-కమిటీ సమావేశం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.

## ఎవరైనా సరే.! నాయకులుగా ఎదగాలనుకుంటే మీ వెంటే 'జాగృతి'..



**హైదరాబాద్, :** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జులై 26 కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యవస్థతోనైనా, ఎంతటి పెట్టుబడి వ్యవస్థతోనైనా జాగృతి నిలబడి పోరాడింది అని కవిత పేర్కొన్నారు. జాగృతి లాంటి సంస్థలు తరచూ పుట్టవు, పుట్టినవి చరిత్రలో నిలవడం చాలా అరుదు అని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాక, ఒక ఉద్యమంగా ప్రజలలో పెంపొందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. అలాగే, నాయకత్వం అంటే హోదా కాదు.. ప్రజా స్పృహ అని పేర్కొన్నారు. ఇంట్లో ఉండే ఇల్లాలు మొదటి లీడర్.. అని మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఇంట్లో ప్రతి ఒక్కరి అవసరాలను ముందుగా గుర్తించి, తగినంత జాగ్రత్త తీసుకునే మహిళలే నిజమైన నాయకులు అని చెప్పుకొచ్చారు. అదే విధంగా, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కార మార్గాలు అన్వేషించే వాడే నిజమైన నాయకుడని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక స్పృహే మంచి నాయకుడి ప్రథమ లక్షణమని కవిత అన్నారు. మన ఇంట్లో ఉన్న చెత్తను పక్కింట్లో వేయకుండా చూసుకోవడమే సామాజిక స్పృహ అంటూ ఉదాహరణతో వివరించారు. జాగృతి కార్యకర్తలు ఈ స్పృహతో సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. బయట కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, జాగృతి కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. వల్గర్ భాషను వాడకుండా, విషయపరమైన పదునైన సమాధానాలు ఇవ్వగలిగినవారే నిజమైన నేతలు అవుతారని వివరించారు. మహాత్మా గాంధీ చెప్పిన అహింసా సిద్ధాంతాన్ని పాటించాలనీ, ధైర్యానికి ఉదాహరణగా సుభాష్ చంద్రబోస్ ని మనసులో ఉంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏ ప్రయోజనాల కోసం కాదని, కేవలం సమాజానికి మంచి నాయకత్వం అందించాలనే దృష్టితోనే జరుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ఎవరైనా నాయకత్వం పొందాలనుకుంటే.. జాగృతి వాళ్ల వెంట నిలుస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల మహిళలు, యువత రాజకీయంగా ఎదగడానికి జాగృతి ఒక గొప్ప వేదికగా మారుతుందని ఆమె పేర్కొన్నారు.

## ఏపీకి భారీ వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్!



**అమరావతి,:** బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం నిన్న (జూలై 25న) ఉదయం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. ఇది ప్రస్తుతం ఝూర?ండ్ ప్రాంతంపై కేంద్రీకృతం అయింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఈ వాయుగుండం మరికొద్ది గంటల పాటు ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ చెప్పుకొచ్చింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలనను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న నౌకలు, పడవలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మరోసారి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల వచ్చే వారం కూడా వర్షాలు కొనసాగే ఛాన్స్ ఉంది. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి, తీరప్రాంతాల వారు అలర్టుగా ఉండాలని ఐఎండీ పేర్కొనింది.

## సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్, :** కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీపై ఘాటుగా విరుచుకుపడ్డారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండే పార్టీ అని పేర్కొన్నారు. దళితులు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. బలహీన వర్గాలకి ముఖ్యమంత్రి ఇస్తామని బీజేపీ ప్రకటించినా, శాసనసభ నాయకత్వం ఇవ్వలేకపోయిందని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బీసీ వర్గానికి చెందిన బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి అకారణంగా తొలగించడం బీజేపీ మతిమరుపును చూపుతోందని అన్నారు. కులగణనకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ ముగ్గురు మంత్రులు, శాసనమండలి స్థానాలను ఇచ్చి బలహీన వర్గాలకు మద్దతుగా నిలిచిందని ఆయన తెలిపారు. కానీ బీజేపీ మాత్రం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పోరాడిన రాంచంద్రరావును రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం బలహీన వర్గాలకు వ్యతిరేక ధోరణి అని పేర్కొన్నారు. "మమ్మల్ని ప్రశ్నించే బీజేపీ నాయకులు ముందు తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి. కిషన్ రెడ్డి తన మంత్రిపదవి నుంచి రాజీనామా చేసి, అరవింద్, లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఆర్. కృష్ణయ్య వంటి బీసీలకు మంత్రి పదవి ఇవ్వాలి" అని మంత్రి డిమాండ్ చేశారు. పాయల్ శంకర్ లాంటి వారికి బీజేపీ శాసనసభ పక్షనేత పదవి ఇవ్వలేకపోవడం దాని బలహీన వర్గాలపై నిర్లక్ష్యాన్ని చూపుతోందని విమర్శించారు. 42% బీసీ రిజర్వేషన్ ప్రతిపాదన రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని, దానికి బీజేపీ సహకరించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# అరకోటి మంది ఓటర్లెక్కడ?




బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా నవీకరణ సుప్రీంకోర్టులో విచారణ దశలోనే వున్నా, పార్లమెంటులో అలజడి రేగుతున్నాఆ ప్రక్రియ తన దోవన తాను ముందుకెళ్తున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ గురువారం ఆ వ్యవహారం గురించి వెల్లడించిన వివరాల ప్రకారం, లక్షమందికి పైగా ఓటర్ల ఆచూకీ లేదు. 21.6 లక్షల మంది మరణించారు. మరో 31.5 లక్షల మంది శాశ్వతంగా వేరే చోటుకు వలసపోయారు. పోలింగ్ కేంద్రం స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) అడుగుతున్నా, మరో ఏడు లక్షల మంది ఇంతవరకూ తమ పత్రాలు దాఖలు చేయలేదు. తాము ఫలానా చోట ఉంటు న్నామని రుజువులు చూపక పోయినా, బతికే ఉన్నామని చెప్పకపోయినా లేదా తగిన పత్రాలుఅందజేయక పోయినా ఈ 61 లక్షల మంది ఓటర్లు జాబితా నుంచి శాశ్వతంగా కనుమరుగవుతారు. రాష్ట్ర ఓటర్లలో వీరు 7.7 శాతం. శుక్రవారం సాయంత్రంతో వీరందరికీ గడువు ముగిసిపోయింది. సవరించిన ఓటర్ల జాబితా ఆగస్టు 1న విడుదలవుతుంది. అయితే సెప్టెంబర్ 1లోగా ఎవరైనా జాబితాలో తమ పేరు లేదని ఫిర్యాదు చేస్తే పరిశీలించి, తగిన పత్రాలున్న పక్షంలో వారిని చేర్చి తుది జాబితా విడుదల చేస్తారు. నకిలీ లేదా విదేశీయులుగా గుర్తించిన వారిని తొలగించటం కోసం ప్రారంభించిన ఈ ప్రక్రియ దేశ చరిత్రలోనే మొట్టమొదటిది. 'పరిశుద్ధమైన' ఓటర్ల జాబితా రూప కల్పనే తమ లక్ష్యమని జ్ఞానేశ్ చెబుతున్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ స్వచ్ఛతా కార్యక్రమాన్ని స్వాగతించాల్సిందే. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా నడవాలంటే మెజారిటీ ఆమోదం పొందిన ప్రభుత్వాలు ఏర్పడాలి. ప్రజల ఆదరణ ఉన్నవారే పాలకులు కావాలి. నకిలీ ఓటర్లు లేదా ఈ దేశ పౌరులు కానివారు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే స్థితి ఉంటే ఆ ఎన్నికలే ప్రహసన ప్రాయమవుతాయి. ఎన్నికలు సజావుగా పూర్తవుతున్నాయన్న భావన వల్లే ఫలితాలు వెలువడ్డాక అధికార మార్పిడి శాంతియుతంగా పూర్తవుతోంది. గత దశాబ్దాలతో పోలిస్తే ఎన్నికల హింస గణనీయంగా తగ్గింది. ఇలాంటి కారణాల వల్లే విదేశాల ఎన్నికలకు మన ఈసీ అధికారులు పరిశీలకులుగా వెళు తున్నారు. వారు సూచిస్తున్న మార్పులకు ఎంతో విలువ ఉంటున్నది. కానీ గత ఏడాది, రెండేళ్లుగా ఈసీ వ్యవహార శైలిపై విమర్శలూ, ఆరోపణలూ వెల్లువెత్తు తున్నాయి. వాటిపై అసలే స్పందించకపోవటం లేదా మరిన్ని సందేహాలు కలిగే రీతిలో జవాబీ యటం రాజకీయ పక్షాలకు ఆశ్చర్యం కలిగిస్తోంది. బిహార్ ఎన్నికల జాబితా సంగతే తీసుకుంటే సుప్రీంకోర్టు సూచించిన ఆధార్, రేషన్ కార్డు వగైరాలు పరిశీలనకు పనికి రావని అది ఎందుకు తిరస్కరించిందో అంతుపట్టదు. ఆధార్‌ను ప్రారంభించినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమని, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినాఉంటుందన్నారు. కానీ జరుగుతున్నది అందుకు విరుద్ధం. మరి విశ్వసనీయత లేని ఆధార్‌ను అన్నిటికీ అనుసంధానం చేయటం ఎందుకు? ఇప్పటికీ ఆ కార్డు సంపాదించటానికి సాధారణ పౌరులు తలకిందులవుతున్నారు. పుట్టిన చోటే నవజాత శిశువులకు ఆధార్ అందేలా తాజాగా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అటువంటి కార్డు ఓటరు గుర్తింపునకు పనికిరాదని ఈసీ ఎలా చెబుతుందో అర్థంకాని విషయం. పౌరుల్ని గుర్తించటమనే ప్రక్రియ అన్యులకు అసాధ్యమని, కేవలం తామే సమర్థులమని ఆ సంస్థ చెప్పదల్చుకుంటే దాన్నెవరూ అంగీకరించరు. ఎన్నికల విశ్వసనీయతపై సందేహాలు తలెత్తటంపై ఆంధ్రప్రదేశ్ మొదలుకొని మహారాష్ట్ర, హరియాణాల వరకూ ఎన్ని ఉదాహరణలైనా చూపొచ్చు. ఏపీ సంగతే తీసుకుంటే... అక్కడ ఓటింగ్‌కు గడువు ముగిసి కేవలం ప్రాంగణంలో ఉన్న వారితో పోలింగ్ పూర్తి చేయటానికి అర్ధరాత్రి వరకూ సమయం పట్టింది. అలా వేచివున్నవారి సంఖ్య ఏకంగా 51 లక్షలు! ఇది నమ్మేలా ఉందా? ఇక పోలింగ్ శాతంపై మొదటి, చివరి ఈసీ ప్రకటనల్లోని అంకెల మధ్య 12.5 శాతం తేడావచ్చింది. ఇది గతంలో ఎప్పుడూ ఒక శాతం మించిలేదు. ఇందువల్ల సగటున ఒక్కో అసెంబ్లీ స్థానంలో అదనంగా 28,000 ఓట్లు, లోక్‌సభ స్థానంలో 1.96 లక్షల ఓట్లు అమాంతం పెరిగిపోయాయి. తటస్థ సంస్థల లెక్కల ప్రకారం ఇది 87 అసెంబ్లీ స్థానాల గెలుపోటముల్ని తారుమారు చేసింది! వేరే రాష్ట్రాల్లోనూ ఇలాంటి ధోరణే కనబడిందని అక్కడి విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ సందేహాలకు సక్రమమైన జవాబు చెబితే బిహార్‌లో చేపట్టిన 'సర్'పై పెద్దగా అభ్యంతరాలు వచ్చేవి కాదేమో! కానీ ఆ సంస్థ తనకు తోచినప్పుడు మాట్లాడటం తప్ప జవాబుదారీతనాన్నీ, బాధ్యతాయుత వర్తననూ కనబరచటం లేదు. సందేహాలు పటాపంచలు చేద్దామన్న పట్టుదలను ప్రదర్శించటం లేదు. ఈసీ న్యాయబద్ధంగానే వ్యవహరిస్తున్నాననుకోవచ్చు. కానీ అలా అందరూ అనుకునేలా తన వ్యవహార శైలి వుండాలి. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థకైనా ఇది తప్పనిసరి. అందునా ప్రభుత్వాల తలరాతలను మార్చే కీలకమైన వ్యవస్థగా ఉన్న ఈసీకి ఇది మరింత ప్రాణప్రదం. దేశంలో ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి వలసలు ఎక్కువుంటాయి. అలాంటిచోటఇంత తక్కువ వ్యవధిలో ఎక్కడెక్కడినుంచో పనులు మానుకుని వచ్చి ఓటర్లుగా నమోదు చేసు కోవటానికి అవసరమైన పత్రాలు సేకరించి సమర్పించటం బడుగు జీవులకు సాధ్యమేనా? అందుకే సర్వోన్నత న్యాయస్థానం సూచించిన ఇతర ప్రత్యామ్నాయాల గురించి కూడా ఈసీ పరిశీలించాలి. ఈ మాదిరి సవరణకు దేశవ్యాప్త ఆదరణ లభించాలంటే ఇది తప్పనిసరి.

# లగ్జరీ ఈవీలవైపు.. సంపన్నుల చూపు

### లగ్జరీ సెగ్మెంట్లో 11 శాతానికి ఎలక్ట్రిక్ వాహనాల వాటా
### జనవరి-మే వ్యవధి గణాంకాలు
### 66 శాతం పెరిగిన మార్కెట్



న్యూఢిల్లీ: దేశీయంగా అత్యంత సంపన్నులు కాలుష్యకారక ఇంధనాలతో నడిచే వాహనాలతో పోలిస్తే క్రమంగా పర్యావరణహితమైన వాహనాల వైపు మళ్లుతున్నారు. దీనితో లగ్జరీ కార్ల విభాగంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాటా పెరుగుతోంది. వాహన్ పోర్టల్ గణాంకాల ప్రకారం 2024 జనవరి-మే మధ్య కాలంలో లగ్జరీ సెగ్మెంట్లో 7 శాతంగా ఉన్న ఈవీల వాటా ఈ ఏడాది అదే వ్యవధిలో 11 శాతానికి చేరింది. ఏకంగా 66 శాతం వృద్ధి చెందింది. ప్రీ-ఓన్డ్ కార్ల మార్కెట్లో కూడా ఇదే ధోరణి కనిపిస్తోంది. 2025లో జూన్ నెలాఖరు వరకు అమ్ముడైన ఖరీదైన కార్లలో 10 శాతం వాటా ఈవీలదే ఉంటోంది. గతేడాది ఇదే వ్యవధిలో వీటి వాటా 5 శాతం లోపే నమోదైంది.

### కొత్త మోడల్స్ దన్ను..

మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడిలాంటి దిగ్గజ సంస్థలు ఎప్పటికప్పుడు కొత్త మోడల్స్‌ను ప్రవేశపెడుతుండటం కూడా ప్రీమియం కస్టమర్లకు ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తి నెలకొనడానికి కారణమని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. బీఎండబ్ల్యూ ఐఎక్స్1 మోడల్ గేమ్‌చేంజర్‌గా నిల్చిందని పేర్కొన్నాయి. ఇక, తమిళనాడులోని రాణిపేటలో 2026 తొలి నాళ్లలో భారీ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఇటీవల ప్రకటించింది. ప్రాథమికంగా దీని వార్షికోత్పత్తి సామర్థ్యం 30,000 యూనిట్లుగా ఉంటుంది. ఇక అమెరికన్ దిగ్గజం టెస్లా కూడా భారత్‌లో విక్రయాలకు సిద్ధమవుతోంది. జూన్ 15న తొలి స్టోర్‌ను ముంబైలో ప్రారంభిస్తోంది. దీనితో ఎలక్ట్రిక్ వాహనాల విభాగం మరింత ఆసక్తికరంగా మారుతోంది. ప్రస్తుతం ఈవీలను ఎందుకు కొనాలి అనే సందేహం నుంచి బైటపడి ఏ ఈవీని కొనుక్కోవాలి అనే ఆలోచించే వైపు కొనుగోలుదార్లు మళ్లుతున్నట్లు మెర్సిడెస్ బెంజ్ ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. తాను రెండేళ్లుగా ఈవీని ఉపయోగిస్తున్నానని పేర్కొన్నారు. మాస్ మార్కెట్ ఈవీల రేట్లు కూడా దాదాపు సంప్రదాయ ఐసీఈ వాహనాల ధరలకు కాస్త అటూ ఇటూగా ఉండటం కూడా ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్‌కి దోహదపడుతోంది. ట్యాక్సేషన్‌పరమైన ప్రయోజనాల వల్ల లగ్జరీ సెగ్మెంట్లో ఐసీఈ వాహనాలతో పోలిస్తే ఈవీల రేట్లు కొన్ని సందర్భాల్లో 4-5 శాతం తక్కువకే లభిస్తున్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఇక , డ్రైవింగ్‌పరంగా సౌకర్యం, చార్జింగ్ పాయింట్లు పెరుగుతుండటం వంటి అంశాలు సైతం ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తికి దోహదపడుతున్నాయని వివరించాయి. రేంజ్‌పరమైన (మైలేజీ) ఆందోళన కూడా తగ్గుతోందని పేర్కొన్నాయి.

### టాప్ ఎండ్ లగ్జరీ కార్లకు డిమాండ్

దేశీయంగా టాప్ ఎండ్ లగ్జరీ, బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలకు గణనీయంగా డిమాండ్ నెలకొందని మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా తీర్చిదిద్దిన వాహనాలపై కస్టమర్లు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో అమ్మకాలపరంగా అత్యుత్తమ గణాంకాలను నమోదు చేసినట్లు చెప్పారు. 4,238 కార్లను విక్రయించినట్లు పేర్కొన్నారు. ఎస్-క్లాస్, మేబాక్, ఏఎంజీల్లాంటి టాప్ ఎండ్ వాహన విక్రయాలు 20 శాతం ఎగిశాయని వివరించారు. కొత్తగా జీఎల్ఎస్ ఏఎంజీ లైన్‌కి సంబంధించి రెండు వాహనాలను కంపెనీ ప్రవేశపెట్టింది. వీటి ధర రూ. 1.4 కోట్ల నుంచి ప్రారంభమవుతుంది.

# ప్రభుత్వ రంగంతోనే మహిళా సాధికారత




ఎల్ఐసి కేవలం ఒక కార్పొరేట్ దిగ్గజం మాత్రమే కాదు, దేశాన్ని బాగా అర్థం చేసుకున్న విశిష్ట ప్రభుత్వ రంగ సంస్థ. మహిళలకు ఉపాధి కల్పనలో దాని స్థానం ప్రత్యేకం. 1960లలో భారతదేశంలో తాను అందించే పాలసీలు కేవలం బీమా రక్షణకే పరిమితము కాకుండా, సేవింగ్స్ అంశంపై కూడా ఎల్ఐసీ దృష్టి పెట్టింది. పిల్లల చదువులకూ, యువతుల పెళ్లిళ్లకూ అందివచ్చేలా మధ్యంతర, తుది చెల్లింపులు, బీమారక్షణ ఉండే పాలసీలను రూపొందించింది. సంస్థ చొరవ కారణంగా చాలా మంది గృహిణులు ఎల్ఐసి ఏజెన్సీ తీసుకుని విశేషంగా రాణించారు.ప్రస్తుతం ఎల్ఐసి సంస్థలో మొత్తం ఏజెంట్ల సంఖ్య 14.80 లక్షలు పైబడి కాగా , అందులో మహిళా ఏజెంట్ల సంఖ్య ఐదు లక్షలు పైమాటే.మూడేండ్లపాటు పరిమితులతో కూడిన స్టైఫెండ్‌ను చెల్లించే బీమా సఖి అనబడే ఒక ఉపాధి పథకం మహిళల కోసం ప్రత్యే కంగా జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) అమలు పరుస్తున్నది. 2024 డిసెంబర్ 9 ప్రధానమంత్రి చే ప్రారంభించబడిన ఈ పథకం కేవలం నిరు ద్యోగ మహిళలకోసం రూపొందించబడింది. ఈ మధ్యకాలంలో ఈ పథకం కింద 2 లక్షల పైగా మహిళా ఏజెంట్లను (2,05,896)ఎల్ఐసి నియమించింది.సౌత్ సెంట్రల్ జోన్ పరిధిలో (తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్) ఇప్పటికే 45 వేల మంది బీమా సఖులుగా నియామకాలు పొందారు. ఐఆర్డిఎఐ నిబంధనలానుసారం ఈ పథకం కింద ఎల్ఐసిలో ఏజెన్సీ తీసుకుని నిర్దేశిత పరిమిత వ్యాపారం సేకరించిన ప్రతి ఒక్కరికీ మొదటియేడు రూ.7వేలు, రెండవయేడు రూ.6వేలు, మూడో యేడు రూ.5వేల స్టైఫెండ్ చెల్లించబడుతుంది. ఈ పథకం దేశంలోని నిరుద్యోగాన్ని రూపుమాపుతుందని చెప్పలేం గానీ అర్ధంతరంగా చదువును ఆపేసి ఉపాధి నిస్సహాయతలో ఉన్న ఔత్సాహికులకు ఇది మంచి అవకాశమని చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు మానేసిన చాలామంది సబలలకు తమను తాము మలచుకునేందుకు ఇది ఒక సదవకాశం. ఈ పథకాన్ని ప్రారంభించడానికీ, తదనంతర ప్రక్రియలకు ఎల్ఐసి వ్యయప్రయాసలకోర్చి ఉండవచ్చు. అయితే ఎల్ఐసి లక్ష్యాలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు బీమా వ్యాపారాన్ని విస్తరింపజేయాలంటే బీమా సఖి ఒక మంచి ప్రయత్నమే. ఇందులో అంచెలంచెలుగా ఎదిగే అవకాశమూ ఉన్నది. వీరు ఐదేళ్లు ఏజెంట్‌గా పనిచేస్తే, అప్రెంటిస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అవడానికి అర్హత పొందుతారు.నిర్ణీత సర్వీసు, వయసూ దాటిన తర్వాత గ్రాట్యుటీ, వారసత్వ కమీషనూ లభించే వెసులుబాటూ ఉన్నది.గత ఆర్థిక సంవత్సరంలో బీమా సఖి పథకం ద్వారా రూ 62.36 కోట్లు చెల్లించిన ఎల్ఐసి,ఈ ఏడాది రూ 520 కోట్లు చెల్లించాలని లక్ష్యం పెట్టుకుంది. కోవిడ్-19 మహమ్మారి బీమాను ప్రాథమిక ఆర్థిక అవసరంగా చూసేలా బీమా వైపు ప్రజల దృక్పథాన్ని మార్చింది. ఇండియా స్పెండ్ సర్వే ప్రకారం, భారతీయ కుటుంబాలు తమ ఆదాయంలో 39శాతం రుణ వాయిదాలపై, 32శాతం వారి అవసరాలకు, 29శాతం విచక్షణా వ్యయంపై ఖర్చు చేస్తాయి.అత్యల్ప నికర పొదుపు ఉన్నప్పటికీ, ఎల్ఐసి చక్కటి మార్కెటింగ్ వ్యూహంతో జీవిత బీమా రంగంలో ముందంజలో ఉంది.ప్రభుత్వరంగ బీమా సంస్థలు విస్తృత వర్గాల ప్రజలను చేరుకోవడానికి ప్రత్యేక మైన, తక్కువ ఖర్చుతో కూడిన, సులభంగా అర్థమయ్యే ఆరోగ్య ప్రణాళికలను రూపొందిస్తున్నాయి. సంఘటిత రంగ ఉపాధులలో మహిళా భాగస్వామ్యం దేశంలో నామమాత్రమే. అందుకే ఇలాంటి ప్రయత్నం ఆహ్వానించదగినదే. ప్రభుత్వ, ప్రయివేటు వ్యవస్థల్లోని సంఘటిత, అసంఘటిత రంగాలన్నీ ఇలాంటి ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. ఎందుకంటే నైపుణ్య లోపం యువతలో ఎక్కువవుతుండటం వల్ల ఉపాధి సాధన కష్టమౌతున్నదని అంతటా వినిపిస్తున్న రాగం. అందుచేత నైపుణ్య స్థాయిని బట్టి నూతనా విష్కరణల ద్వారా కొత్త ఉపాధిని కల్పిస్తే క్రమం తప్పని స్థిరత్వం ఏర్పడటం సులభం. కానీ అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టీకరణల ద్వారా జరుగుతున్న ఉపాధి కల్పనలో మధ్యవర్తుల ప్రమేయం పెరిగి యాజమాన్యమిచ్చే మొత్తం పారితోషికంలో కోతలు పెట్టి చెల్లిస్తున్నారు. అంతే కాకుండా ఉన్న ఉపాధిలోనే జీవిత కాలం కొనసాగవలసి వస్తుంది. కానీ ప్రభుత్వ రంగంలో ఉపాధి పొందినప్పుడు పారితోషికంలో కోతలేవీ లేకపోవడమే కాకుండా కాలక్రమేణా రావలసిన ఎదుగుదలలో ఎలాంటి నష్టమూ ఉండదు. 65శాతం మంది భారతీయులు 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు. ఈ యువ మార్కెట్‌ను ఉపయో గించుకోవడానికి ,ఈ యువతరం విభిన్న అవసరా లను తీర్చడానికి, గ్రామీణ ప్రాంతాల్లో ఏజెంట్ల నైపుణ్యాలను పెంపొందించడానికి ఒక క్రమబద్ధమైన ప్రచారాన్ని పెంచడానికి, తద్వారా బీమా విస్తృతిని పెంచడానికి బీమా సఖి పథకం ఉపయోగపడవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో బీమా సఖి యోజనను ప్రోత్సహించడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖతో ఎల్ఐసి ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గ్రామీణ కుటుంబాలకు వారి కుటుంబ ఆదాయాన్ని మెరుగుపరచడం దీని ప్రధాన ఉద్దేశ్యం. బీమా ఉత్పత్తుల వినూత్న రూపకల్పనను ఎల్ఐసి చేపడుతున్న ఈ సందర్భం లో, బీమా సఖి ద్వారా నియామకాలు పొందిన వారు తమ కుటుంబ ఆదాయాలు పెంచుకోవడమే గాక, గ్రామీణ ప్రాంతాల్లో బీమా వ్యాప్తికి దోహద పడతారని ఆశిద్దాం.

# చాలాకాలానికి ఢిల్లీలో క్లీన్ ఎయిర్ ..!



న్యూఢిల్లీ : వాయుకాలుష్యంతో నిత్యం సతమతమయ్యే ఢిల్లీ స్వచ్ఛంగా మారింది.. చాలాకాలం తరువాత గాలి నాణ్యత మెరుగుపడి జూలై 23వ తేదీన ఆ సిటీలో ఎక్యూఐ 67 గా రికార్డయ్యింది. ఇటీవల కురిసిన వర్షాలు.. గాలుల వల్ల.. ఢిల్లీలో ఆకాశం నిర్మలంగా, గాలి స్వచ్ఛంగా మారింది. వాయు నాణ్యత సంతృప్తికర కేటగిరీలో నమోదయ్యింది. ఢిల్లీలో ఈ కేటగిరీలో ఎయిర్ క్వాలిటీ చూపించడం చాలా అరుదైన విషయం..! కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం 67 ఎక్యూఐ నమోదవ్వడం విశేషం. సాధారణంగా ఢిల్లీలో వాయు కాలుష్యం ఎక్కువ. ఫ్యాక్టరీలు, వాహనాలు, పంటల కాలుష్యంతో ఢిల్లీ ఎప్పుడూ సతమతమవుతూనే ఉంటుంది. ప్రస్తుతం అక్కడ అనుకూల వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పాటు గాలి కదలికల్లోనూ మార్పు వచ్చింది. దీని వల్ల ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛమైన గాలులు వీస్తున్నాయి. అయితే జూలై 25వ తేదీన మళ్లీ ఎయిర్ క్వాలిటీ మాడరేట్ స్థాయిలో చూపించింది. కానీ రెండుమూడు రోజుల పాటు ఆకాశంలో కాలుష్యం తగ్గడం శుభపరిణామంగా భావిస్తున్నారు. క్లీన్ ఎయిర్‌ను పాజిటివ్ సంకేతంగా చూస్తున్నారు. పర్యావరణ, రెగ్యులేటరీ పరిణామాలు.. అర్బన్ ఎయిర్ క్వాలిటీని పెంచినట్లు అధికారులు చెబుతున్నారు. సీపీసీబీ డేటా ప్రకారం %% ఢిల్లీలో జూలై 23వ తేదీన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 67గా ఉంది. జూలైలో ఇదే క్లీనెస్ట్ డేగా రికార్డు అయ్యింది. 51 నుంచి 100 మధ్యలో ఎక్యూఐ లెవల్స్ ఉంటే దీన్ని సంతృప్తికరంగా పేర్కొంటున్నారు. దీని వల్ల వాయు సంబంధిత రుగ్మతలు ఉండవని, సాధారణ ప్రజల ఆరోగ్య పరిస్థితి బాగుంటుందని భావిస్తున్నారు. జూలై 22వ తేదీన ఢిల్లీలో వాయు నాణ్యత 103గా ఉంది. ఇది మోడరేట్ క్యాటగిరీలోకి వస్తుంది. జూలై 24వ తేదీన ఎక్యూఐ .. సంతృప్తికరంగా ఉంది. ఆ రోజు మొత్తం సాటిస్‌ఫాక్టరీ రేంజ్‌లో ఉంది. ఉదయం 9 నుంచి రాత్రి ఏడు వరకు ఏక్యూఐ 76 నుంచి 92 మధ్య ఉంది. ఇక జూలై 25వ తేదీన ఎక్యూఐ.. 128 నుంచి 136 మధ్య రికార్డు అయింది. దీన్ని మాడరేట్ కేటగిరీగా భావిస్తారు.

# ఎపి ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారింది : వైఎస్.జగన్



తాడేపల్లి (గుంటూరు) : 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా వైసిపి అధినేత వైఎస్.జగన్ పేర్కొన్నారు. శనివారం ఎక్స్ వేదికగా జగన్ పోస్టు పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, పన్నేతర ఆదాయాలు) అత్యంత మందగమనం చూపించాయని అన్నారు. జీఎస్టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే తక్కువగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర స్వంత ఆదాయ వృద్ధి కేవలం 3.47 శాతం మాత్రమే ఉండగా, మొత్తం ఆదాయ రసీదులు 6.14 శాతం వఅద్ధి చూపించాయి. అదే సమయంలో అప్పుల వృద్ధి మాత్రం 15.61 శాతంగా నమోదైంది. ఇది ఆర్థిక ఒత్తిడికి సంకేతం అని జగన్ అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఖర్చులు, సొంత ఆదాయాలపై కాకుండా అప్పులపై ఆధారపడుతున్నాయని, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా మారిందని జగన్ పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు



అమరావతి :ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే సూచన ఉంది. బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం నిన్నటి ఉదయం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. ఇది ప్రస్తుతం ఝూర?ండ్ ప్రాంతంపై కేంద్రీకృతమయ్యింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం. ఈ వాయుగుండం మరికొద్ది గంటలపాటు ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3 వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల రానున్న వారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి, తీరప్రాంతాల వారు అలర్టుగా ఉండాలని ఐఎండీ తెలిపింది.

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం



గోవా : గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి,భార్య సునీలాగజపతి,ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు.

# జీవో 49ని శాశ్వతంగా రద్దు చేయాలి



షెడ్యూల్ ప్రాంతంలోని ప్రాంతంలోని గ్రామసభలు పీసా అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టాలను పూర్తిగా నిర్వీ ర్యం చేసింది. ఈ జీవో అమలు నుండి గిరిజన గ్రామాలకు ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను ఫారెస్ట్ శాఖ అడ్డుపడుతోంది. రోడ్డు, అంగన్వాడీ భవనం, త్రీఫేస్ కరెంటు ఇందిరమ్మ ఇంటి పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణన్ని సైతం అడ్డుకుంటున్నది. గిరిజన సంక్షేమ శాఖ నుండి మంజూరైన గిరి వికాసం బోర్లను సైతం ఆపుతున్నది. ఈ జీవో కొమురం భీం జిల్లాలోని వ్యవసాయానికి ప్రధాన ఆధారంగా ఉన్న వట్టివాగుపై ఉన్న కుమురంభీం ఆడ గ్రామ ప్రాజెక్టు, ప్రాణహిత ప్రాజెక్టులను సైతం దీని పరిధిలోనికి తెచ్చింది. దీంతో ఈ జీవో పూర్తి స్థాయిలో జిల్లా అభివృద్ధికి ఆటంకంగా మారింది. ఈ జీవో ప్రకటించినప్పటినుంచి ఆదివాసీ గిరిజన సంఘం, వామపక్షాల ఆధర్యంలో ఆందోళనలు చేపట్టాయి. కుమురం భీం జిల్లా వ్యాప్తంగా జూన్ 30న మండల, జిల్లా ఐటిడిఏ కార్యాలయాలను ముట్టడించాయి, వినతి పత్రాలు అందజేశాయి. ప్రజా సంఘాలు, ఆదివాసీ, సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశాలు, ఎమ్మెల్యేలకు దరఖాస్తులిచ్చే కార్యక్రమాలు అమలు చేశాయి. రాష్ట్ర రాజధానిలోనూ ఉద్యమం ఊపందుకుంది. ఆదివాసీ సంఘాలు, వామపక్షాలు జులై 21న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్‌కి పిలుపునిచ్చాయి.ఈ బంద్ అన్ని వర్గాల ప్రజల భాగస్వా మ్యంతో విజయవంతమైంది. బంద్ సందర్భంగా వచ్చిన ప్రజా మద్దతును చూసి ప్రభుత్వం అదే రోజు సాయంత్రం జీవో 49ని తాత్కాలిక నిలుపుదల చేస్తూ మెమో నెంబర్ 3602 జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజా వ్యతిరేకత రాకుండా జనాగ్రహాన్ని చల్లార్చడానికి తాత్కాలిక నిలుపుదల చేసినట్టు కనిపిస్తున్నది. కానీ ఈ జీవోను పూర్తి స్థాయిలో రద్దు చేస్తేనే ఆదివాసీల పట్ల ఈ ప్రభుత్వం వైఖరేంటో తెలుస్తుంది. కేంద్రంలోని

కొమురంభీం జిల్లాలోని 339 గ్రామాలను మహారాష్ట్రలోని తడోబా అందరి కవ్వాల్ రిజర్వుతో అనుసంధానం చేస్తూ, కుమురం భీం కన్జర్వేషన్ రిజర్వ్ ప్రకటిస్తూ 30 మే 2025న రాష్ట్ర ప్రభుత్వం జీవో 49 తీసుకొచ్చింది ఈ జీవోలోని తొమ్మిదో పేరా చూస్తే అన్ని గ్రామాల్లో గ్రామసభలు జరిపినట్టు, ఫారెస్ట్ రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయం తీసుకున్నట్టు, అన్ని గ్రామాల ప్రజలు దీనికి ఆమోదం తెలిపినట్టు పేర్కొంది. ఇది ఫారెస్ట్ శాఖ ఆడుతున్న పచ్చి అబద్ధం. ఎక్కడ గ్రామసభలు జరపలేదు, ప్రజాభిప్రాయం అంతకన్నా తీసుకోలేదు. గ్రామ సర్పంచులకు తెలియకుండానే నాలుగు గ్రామాల సర్పంచ్లను కమిటీలో పెట్టి ఆమోదం తెలిపారు.ఈ జీవో విడుదల తర్వాత ఆందోళనలో పాల్గొని దాని కాపీలను దగ్ధం చేసినవారిలో ఆ సర్పంచులే ఉండటం దీనికి సాక్ష్యం. ఈ జీవో 49 పరిధిలోకి వచ్చే 339 గ్రామాలు, అందులోని రెండు లక్షల పైచిలుకు ఎకరాల భూమి పరిధి భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోనిది. భారత రాజ్యాంగాన్ని అనుసరించి ఇక్కడ ఏ ప్రాజెక్టు చేపట్టాలన్న స్థానిక ఆదివాసీలను స్థానిక ప్రజల అభిప్రాయాలను స్థానిక గిరిజన చట్టాలను లోబడి చేపట్టాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. కానీ ఫారెస్ట్ శాఖ ఈ చట్టాలను గిరిజన హక్కులను పూర్తిగా విస్మరించింది ఐదవ

బీజేపీ ప్రభుత్వం ఈ పదకొండేండ్ల కాలంగా అడవుల అభివృద్ధి, గిరిజనుల గురించి ఉపన్యాసాలు దంచికొడుతోంది. కానీ అడవులనుంచి వెళ్లగొట్టే కుట్ర చాపకింద నీరులా సాగిస్తోంది. ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేయడం, అడవుల్లో నివసించే ఆదివాసీలను నిరాశ్రయులను చేయడం వంటి విధానాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా దేశమంతటా ఉన్న అడవులను ప్రయివేట్ సంస్థలు, కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని చెబుతోంది. అస్సాం నుండి కేరళ వరకు ఇలాంటి టైగర్ కారిడర్, ఎలిపెంట్ కారిడర్ లాంటి పేర్లతో అడవుల నుండి ఆదివాసీలను తరిమేయడం, భూములను లాక్కోవడం, వారిని అడవి నరకివేత దారులుగా చూపడం వంటివి చేస్తోంది. అడవులను కాపాడే పేరుతో వాటిని ప్రయివేటీకరించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. అడవుల్లో ఖనిజవనరుల వెలికితీత, దాన్ని వ్యాపారం చేసుకునేందుకు డైరెక్ట్‌గా ప్రధాన మంత్రి కార్యాలయమే అనుమతులిస్తోంది. రాజ్యాంగంలోని ఐదవ,ఆరవ షెడ్యూల్ ప్రాంత హక్కులు కాల రాయడం, గిరిజన హక్కులను నిర్వీర్యం చేయడం ఈ పదేండ్లలో పెరిగింది. ఉదాహరణకు ఛత్తీస్‌గఢ్‌లోని హస్ దే అనే అటవీ ప్రాంతం లోని నాలుగు లక్షల ఎకరాల అడవిని కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పింది. జార?ండ్‌లో బాక్సైట్ తవ్వకాలను, ఆంధ్రాలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరిట ఆదాని సంస్థ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి అడవుల విధ్వంసం చేస్తున్నది. ఆదివాసుల జీవన మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోంది. మళ్లీ గిరిజన అభివృద్ధి అంటూ మొసలి కన్నీరు కారుస్తోంది. కేంద్రం విధానాలనే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు ఆచరణలో తేటతెల్లమవుతోంది. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగం చేత పట్టుకుని రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, హక్కుల గురించి చట్టసభలో మాట్లాడుతారు. కానీ తెలంగాణలో మాత్రం కేంద్రంలోని బీజేపీ అనుసరించే గిరిజన వ్యతిరేక విధానాలను ఆ పార్టీ నేతలు బలపరిచే విధంగా ముందుకు సాగడం బాధాకరం. అందుకే కేంద్రం చేపట్టిన అడవుల ప్రయివేటీకరణపై ముఖ్యమంత్రి తన వైఖరిని స్పష్టం చేయాలి. దేశ వ్యాప్తంగా నేషనల్ టైగర్ కంజర్వే షన్ రిజర్వ్ పేరుతో ఆదివాసీలను అడవులకు దూరం చేసే విధానాలకు వ్యతిరేకంగా నిలబడాలి. తెలంగాణలో జీవో 49 పూర్తిస్థాయిలో రద్దుచేసి ఫారెస్ట్ శాఖ అనుమతులు లేక ఆపేసిన ప్రభుత్వ పథకాలను పునరుద్ధరించాలి. ఇందిరమ్మ ఇండ్లు, త్రిపేజ్ కరెంట్, బోర్లు, రోడ్డు, వంటి వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. ఇలాంటి జీవోలను తాత్కాలికంగా నిలిపేయడం కాకుండా పూర్తి స్థాయిలో రద్దు చేసి గిరిజనుల పట్ల తమ పార్టీ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలి.

# ఇడి తీరుపై మళ్లీ 'సుప్రీం' అసహనం




పాలకవర్గాలు తమ ప్రత్యర్థులపై పగ సాధించడానికి దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నాయన్న ఆరోపణలు గత కొంతకాలంగా వస్తున్నాయన్న సంగతి తెలిసిందే. ఇడి లేదా సిబిఐ దాడుల వెనుక కేంద్ర ప్రభుత్వ హస్తం ఉంటుందన్న విమర్శలు కొట్టిపారేయడానికి వీలులేదు. ఇదే నేపథ్యంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్)ని వాడుకుంటున్నారని, ఇడి అధికారులూ అన్ని హద్దులు దాటేస్తున్నారని సుప్రీం కోర్టు సోమవారం (జులై 21న) తీవ్ర అసహనం వ్యక్తం చేయడం పాలకవర్గాల డొల్లతనాన్ని బయటపెట్టడమే. అంతేకాదు రాజకీయాల్లో పావుగా మారవద్దని ఇడికి కోర్టు హెచ్చరించింది. రెండు కేసుల విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. వీటిలో ఒకటి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య ముడా కేసుకు సంబంధించింది. రెండోది క్లయింట్‌లకు సలహాలు ఇచ్చినందుకు సీనియర్ న్యాయవాదులకు ఇడి సమన్లు జారీ చేసిన కేసు. కర్ణాటక కేసులో దిగువ కోర్టుతోపాటు హైకోర్టు కూడా సిద్ధరామయ్య భార్యకు ఉపశమనం కల్పిస్తూ చాలా స్పష్టంగా తీర్పులు ఇచ్చినప్పటికీ ఇడి అప్పీలు చేయడాన్ని సిజెఐ ప్రశ్నించారు. రాజకీయ యుద్ధాలు ఎన్నికల వరకే పరిమితం కావాలి కానీ ఇందులో మిమ్మల్ని ఎందుకు వాడుకుంటున్నారు? అని ఇడిని ప్రత్యక్షంగా ప్రశ్నించారు.

మహారాష్ట్రలోనూ ఇడి నుంచి ఇలాంటి వైఖరినే చూశామని సిజెఐ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా ఇడిపై మద్రాసు హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ చట్టం పరిధిలోకి రాని అంశాలపై ఇడి కేసులు నమోదు చేయడం, ఆస్తులు జప్తు చేయడాన్ని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. పాలకవర్గాల చేతిలో కీలుబొమ్మగా మారి విపక్షపార్టీల నేతలపైనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు జరుగుతున్నాయని, ఇడి డొల్లతనాన్ని సాక్షాత్తు సుప్రీం కోర్టే గణాంకాల సాక్షిగా ఎండగట్టడం గతంలోనూ జరిగింది. అయినా ఇడి తీరు మారడం లేదు. బిజెపి పాలనలో సిబిఐ, ఇడి దాడులు విచ్చలవిడిగా సాగుతున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. 2004లో ఇడి 112 దాడులు మాత్రమే చేయగా, 2022లో ఈ సంఖ్య 3010 కి చేరింది. అంటే 27 రెట్లు పెరిగిందని తెలుసుకోవాలి. మనీలాండరింగ్ కేసుల్లో నమోదవుతున్న వాటిలో ఎక్కువ శాతం శిక్షలే పడటం లేదని, ఈ విషయంలో ఇడి సాక్షాధారాలు సమర్పించడంలో విఫలమవుతోందని సుప్రీం కోర్టు గతంలో తీవ్రంగా మందలించింది. యుపిఎ హయాంలో ఇడి నమోదు చేసిన కేసులు, జప్తు చేసిన ఆస్తులు, ఎన్‌డిఎ ఏలుబడిలో గత కొన్నేళ్లుగా నమోదవుతున్న కేసులు, జప్తులను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడుతున్నాయి. యుపిఎ ప్రభుత్వ హయాంలో (200405 నుంచి 2013 14) ఇడి ఆధ్వర్యంలో కేవలం రూ. 5346 కోట్ల ఆస్తులే జప్తు కాగా, మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 నుంచి 2022 వరకు రూ. 99,356 కోట్ల విలువైన ఆస్తులు జప్తు అయ్యాయి. అలాగే ఇడి కేసుల్లో 95 శాతం ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లో నమోదైనవే. బిజెపి పాలిత రాష్ట్రాలన్నిటిలోనూ ఎలాంటి దాడులు జరగకపోవడం విస్మయం కలిగిస్తోంది. అంతేకాదు ఇడి విశ్వసనీయతకే ఇది సవాలు. నగదు అక్రమ చెలామణి జరిగిందని ఆరోపిస్తూ దాఖలు చేస్తున్న కేసుల్లో చాలావరకు శిక్షలు పడడం తక్కువేనని సుప్రీం కోర్టు గతంలో వ్యాఖ్యానించడం గమనార్హం. 2014 2024 మధ్యకాలంలో నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద 5297 కేసులు పెట్టగా, వాటిలో 40 కేసుల్లో మాత్రమే శిక్షలు పడ్డాయని అప్పటి కేంద్ర హోంశాఖ లోక్‌సభకు తెలియజేసింది. దీన్ని బట్టి ఇడి కేసుల దాఖలు ఎంతవరకు పక్కా సాక్షాలతో ఉంటున్నాయో చెప్పవచ్చు. అలాగే చాలా కేసుల దర్యాప్తులో ఇడి తనకున్న అసాధారణ అధికారాలతో దూకుడుగా వ్యవహరిస్తోందన్న విమర్శలు కూడా ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు రావడంతో గతంలో ఒకసారి సుప్రీం కోర్టు మందలించింది కూడా. దర్యాప్తుల సమయంలో భయోత్పాత వాతావరణం సృష్టించవద్దని, అవతలివారిని భయపెడితే మంచికన్నా చెడే ఎక్కువగా జరుగుతుందని హెచ్చరించింది. దర్యాప్తు కోసం చేసే ప్రయత్నాలను కూడా అనుమానించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని మందలించింది. కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న వారి పేర్లను ఇరికించడానికి అధికారులపై ఒత్తిడులు తీసుకు వచ్చే సంఘటనలు కూడా జరిగాయి. కర్ణాటకలో ఓ కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మాజీ మంత్రి బి. నాగేంద్ర పేర్లను చేర్చడానికి ఇడి అధికారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని ఇద్దరు ఇడి అధికారులపై ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. ఒక కేసు విషయంలో ఇడి అధికారులు తమను బలవంతంగా సంతకాలు చేయించడానికి వేధించారని చత్తీస్‌గఢ్ రాష్ట్ర ఎక్సైజ్ అధికారులు 52 మంది ఫిర్యాదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ డైరెక్టర్‌గా కేంద్ర ప్రభుత్వం తమ చెప్పుచేతల్లో ఉండే వ్యక్తులను నియమిస్తున్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. వారి పదవీ కాలం పూర్తయినా పొడిగిస్తున్నారని చెబుతున్నారు. 2023లో దీనికి తార్కాణంగా కొన్ని పరిణామాలు జరిగాయి.సంజయ్ కుమార్ మిశ్రా ఇడి డైరెక్టర్‌గా 2018 నవంబర్‌లో నియమితులయ్యారు. రెండేళ్లు పూర్తయిన తరువాత ఆయనను మరో ఏడాది కాలం పొడిగించారు. దానిపై సుప్రీం కోర్టును ఆశ్రయించగా పొడిగించడానికి వీలు లేదని కోర్టు 2021లో తీర్పు చెప్పింది. కానీ కేంద్రం పట్టించుకోలేదు. పైగా దీనికి సంబంధించిన చట్టాలనే సవరిస్తూ మిశ్రాకు మూడుసార్లు పదవీ కాలాన్ని పొడిగించింది. రాజుగారు తలచుకుంటే ఇక తిరుగేముంది? ఫలానావారిపై దాడులు చేయాలని కనుసైగలు చేస్తే చాలు వెంటనే జరిగిపోతాయి.

# అధఃపతనానికి అమెరికా ప్రతిష్ఠ



పత్రికలు ట్రంప్ వలస విధానాలను 'ఆర్థిక స్వయం విధ్వంసం'గా అభివర్ణించాయి. ఎందుకంటే భారతీయ టెక్ నిపుణులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు బిలియన్ల డాలర్ల విలువైన సహకారం అందిస్తున్నారు. అదే సమయంలో, భారతీయ మీడియా సంస్థలు, 'ది హిందూ', 'ఇండియా టుడే' వంటివి, ట్రంప్ వైఖరిని 'వివక్షపూరితం' అని ఖండించాయి. ఇది భారతీయ సమాజంలో తీవ్రమైన అసంతృప్తిని రేకెత్తించింది. ట్రంప్ విదేశీ విధానాలు కేవలం భారతదేశంతోనే కాకుండా ఇతర దేశాలతో సంబంధాలను కూడా దెబ్బతీస్తున్నాయి. ట్రంప్ ఇజ్రాయెల్, అలాగే ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సహాయం అందించడం, యుద్ధాలను ప్రోత్సహించడం వంటి చర్యలు అంతర్జాతీయ సమాజంలో అమెరికా నైతిక స్థానాన్ని దిగజార్చాయి. 'గార్డియన్' (యుకె), 'లే మాండే' (ఫ్రాన్స్) వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు ట్రంప్ నిర్ణయాలను 'ప్రపంచ శాంతికి ముప్పు' గా అభివర్ణించాయి. ఈ విధానాలు అమెరికాను ఒంటరిగా నిలబెట్టే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంతో సంబంధాలలో, ట్రంప్ వ్యక్తిగత విమర్శలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో స్నేహపూర్వక సంబంధాలను కూడా దెబ్బతీశాయి. ఒకప్పుడు 'మోడీ నా మంచి మిత్రుడు' అని ప్రకటించిన ట్రంప్, ఇప్పుడు భారతదేశంపై విమర్శలు గుప్పించడం, వాణిజ్య ఒప్పందాలలో అసమంజసమైన షరతులు విధించడం వంటి చర్యలతో ద్వైపాక్షిక సంబంధాలను కూడా దెబ్బతీస్తున్నాడు. భారతదేశం 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాలు అమెరికా సహకారంతో మరింత బలపడవచ్చునని భారతీయ విశ్లేషకులు భావించినప్పటికీ ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు ఈ అవకాశాలను అడ్డుకుంటున్నాయి. ట్రంప్ నిర్ణయాలకు వ్యతిరేకంగా అమెరికాలోనూ, అంతర్జాతీయంగా పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలు జరిగాయి. అమెరికాలో, న్యూయార్క్, కాలిఫోర్నియా వంటి నగరాల్లో భారతీయ వలసదారులు, స్థానిక అమెరికన్లు ట్రంప్ వలస విధానాలకు వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించారు. ప్లకార్డులతో నినాదాలతో హోరెత్తించారు. భారతదేశంలో న్యూఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో ట్రంప్ వైఖరిని ఖండిస్తూ నిరసన దీక్షలు జరిగాయి. ఈ నిరసనలు ట్రంప్ విధానాలు కేవలం ఆర్థిక సమస్యలను మాత్రమే కాకుండా మానవీయ విలువలను కూడా దెబ్బతీస్తున్నాయని స్పష్టం చేశాయి.అంతర్జాతీయంగా, యూరోపియన్ యూనియన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల పౌరులు కూడా ట్రంప్ విదేశీ విధానాలను వ్యతిరేకించారు. లండన్‌లో జరిగిన ఒక భారీ నిరసన ర్యాలీలో ట్రంప్ యుద్ధ ప్రోత్సాహక విధానాలను 'ప్రపంచ శాంతికి ముప్పు' గా అభివర్ణించారు. ఈ నిరసనలు ట్రంప్ అనాలోచిత నిర్ణయాలు అమెరికాను అంతర్జాతీయంగా ఒంటరిగా నిలబెట్టే ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, ముఖ్యంగా ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌లో యుద్ధాలకు సహకారం, ప్రపంచశాంతికి విరుద్ధంగా ఉన్నాయి. అటువంటి నాయకుడికి నోబెల్ శాంతి బహుమతి లభిస్తే అది ఆ బహుమతి గౌరవాన్ని దిగజార్చడమే అవుతుంది. ప్రపంచ ప్రజలు నవ్విపోతారు. అంతర్జాతీయ విశ్లేషకులు, 'ట్రంప్ చర్యలు శాంతిని ప్రోత్సహించడం కాదు, సంఘర్షణలను రెచ్చగొట్టడం' అని స్పష్టం చేశారు.ట్రంప్ ఇజ్రాయెల్- పాలస్తీనా విధానం మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో, నోబెల్ శాంతి బహుమతి నిర్వాహకులు ట్రంప్‌ను పరిగణనలోకి తీసుకుంటే, అది ప్రపంచవ్యాప్తంగా నిందలను ఆహ్వానించడమే అవుతుంది. 'నోబుల్ శాంతి బహుమతి' ప్రతిష్ఠ దిగజారుతుంది.ట్రంప్ అనాలోచిత నిర్ణయాలు అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీస్తాయి. అంతర్జాతీయ సంబంధాలలో 'ఏకాకి' అవుతుంది. ఆర్థిక సంక్షోభం, సామాజిక అసమానతలు అమెరికా పౌరులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తాయి. భారతదేశంతో సంబంధాల దెబ్బతినడం వల్ల, అమెరికా టెక్ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కొరతను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. అదే సమయంలో భారతదేశం వంటి దేశాలు చైనా, రష్యా వంటి ఇతర శక్తులతో సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చు. ఇది అమెరికా భౌగోళిక -రాజకీయ ప్రభావాన్ని బలహీనపరుస్తుంది. ట్రంప్ అనాగరిక భాష అతని మానసిక, బాహ్య ప్రవర్తన, హఠాత్తు నిర్ణయాలు, వివాదాస్పద విధానాలు అమెరికాను అంతర్జాతీయంగా ఒంటరిగా నిలబెట్టే ప్రమాదం ఉంది. భారతదేశంతోసంబంధాల దెబ్బతినడం,వలసదారులపై వివక్ష, యుద్ధ ప్రోత్సాహక విధానాలు అమెరికా నైతిక, ఆర్థిక స్థానాన్ని దిగజార్చాయి. ప్రపంచ దేశాల ప్రజలు, మీడియా, నిరసనకారులు ట్రంప్ వైఖరిని ఖండిస్తున్నారు. ఈ పరిస్థితిలో ట్రంప్ తన విధానాలను సమీ క్షించుకోవాలి లేకపోతే అమెరికా దీర్ఘకాలిక నష్టాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రపంచ శాంతి, సహకారం, బహుసాంస్కృతిక సమాజాన్ని ప్రోత్సహించే నాయకత్వం అవసరం. ట్రంప్ విభజనకర విధానాలు కాదు.

డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పటి నుండి అమెరికా- భారత్ సంబంధాలు గణనీయమైన క్షీణతను చవిచూస్తున్నాయి. అమెరికాను తిరిగి గొప్పదేశంగా మార్చాలనే ట్రంప్ లక్ష్యం దేశభక్తితో కూడిన ఆలోచనగా కనిపించినప్పటికీ, ఆయన అనుసరిస్తున్న విధానాలు, హఠాత్తు నిర్ణయాలు, అనాగరిక భాష, ప్రవర్తన అమెరికా ప్రతిష్ఠను, అంతర్జాతీయ సంబంధాలను దెబ్బతీస్తున్నాయి. భారతీయులే లక్ష్యంగా ట్రంప్ విధానాలు భారతీయ వలసదారులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలలో భారతీయుల నియామకాలను నిషేధించాలని ఆయన చేసిన పిలుపు, భారతదేశంతో సంబంధాలను దెబ్బతీసేలా ఉంది. ఈ వైఖరి కేవలం ఆర్థిక సంబంధాలను మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక సాంస్కృతిక, సామాజిక బంధాలను కూడా దెబ్బతీస్తోంది. భారతీయ వలసదారులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో గణనీయమైన కృషి చేశారు. సుందర్ పిచాయ్ (గూగుల్ సిఇఒ), సత్యనాదెళ్ల (మైక్రోసాఫ్ట్ సిఇఒ) వంటి భారతీయ కంప్యూటర్ సైన్స్, సాంకేతిక నిపుణులు అమెరికా టెక్ రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. ట్రంప్ ఈ హెచ్చరికలు వారి సహకారాన్ని అవమానించడమే కాకుండా, అమెరికా బహు సాంస్కృతిక స్ఫూర్తిని కూడా దెబ్బతీస్తున్నాయి. అమెరికా మీడియాలో కూడా ఈ నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తాయి. 'న్యూయార్క్ టైమ్స్' వంటి

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy st.Telangana tate and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499